# అది సూర్యోదయము

మనము మన తలలు వంచుకుందాము. ప్రభువా, ఈ చక్కని ఈస్టరు ఉదయమున మేమిక్కడ కూడుకొనియుండగా, పూల మొగ్గలు చొచ్చుకొని రావడాన్ని, తేనెటీగలు వాటి మీద వ్రాలి వాటి భాగాన్ని తీసుకోవడాన్ని, మరి ఒక ఈస్టరు అనేది ఉన్నది గనుక, ఆనందంతో పక్షులు వాటి గుండెలు పగిలిపోతాయన్నట్లుగా పాడటాన్ని మేము చూస్తున్నాము. అనేక సంవత్సరాల క్రితమే, ఈ రోజున, నీవు యేసును మృతులలో నుండి లేపావని మేము నమ్ముతున్నాము, మరియు ఈ జ్ఞాపకార్థ దినమును మేము జరుపుకుంటున్నాము.

2 మరియు ఈ రోజు, మా అందరి మధ్యకు ఒక ఈస్టరు వచ్చును గాక. అప్పుడు మేము ఆయనయొక్క సహవాసములో ఉన్నామని, ఆయనయొక్క సేవకులుగా, ఆయనయొక్క వాక్యమును గ్రహించుదుము గాక, మరియు ఇప్పుడు మేము ఆయనతోపాటు లేపబడి మరియు కలిసి పరలోకస్థలములలో కూర్చొనియున్నామని గ్రహించుదుము గాక.

3 ఇక్కడ ఈ మందిరములోను, మరియు ఈ టెలిఫోన్ ద్వారా, దేశవ్యాప్తంగా అది వెళ్ళిన ప్రతి స్థలములోను ఈ కూడికను ఆశీర్వదించుము.

4 వ్యాధి బాధలతో ఉన్నవారందరిని స్వస్థపరచుము. వారికి కూడా ఇది ఒక ఈస్టరుయైయుండును గాక, మరియు రోగము నుండి బలములోనికి ఒక నిర్గమముగా ఉండును గాక. మరియు పాపముచేతను అపరాధములచేతను మరణించియున్నవారు, ఈరోజు వారు క్రీస్తుద్వారా బ్రతుకుదురు గాక. మరియు మేము నిన్ను స్తుతిస్తాము, ఏలయనగా ఆయన నామములో మేము దీనిని అడుగుచున్నాము. ఆమేన్.

5 ఈ ఉదయం తిరిగి ఇండియానాలోని, జఫర్సన్విల్ లో ఉండుటను నేను నిశ్చయంగా ఒక అద్భుతమైన భాగ్యముగా ఎంచుతున్నాను, మరి ఈ గొప్ప జనసమూహముతో, సంఘము క్రిక్కిరిసిపోయియున్నది మరియు చుట్టూ మరియు బయట నిలబడియున్నారు, మరియు పార్కింగ్ స్థలములలో మరియు అంతటా ఉన్నారు. దేశవ్యాప్తంగా ఫోన్లలో వింటున్న మీకు చెప్తున్నాను, ఇక్కడ ఇది ఒక అద్భుతమైన ఉదయముగా ఉన్నది.

6 ఈ ఉదయం ఐదు గంటలకు, ఎర్రని వక్షస్థలముగల నా చిన్న నేస్తం కిటికీ దగ్గరకు ఎరుగుతూ వచ్చి నన్ను మేల్కొల్పినది. “ఆయన తిరిగి లేచాడు” అని చెప్తూ దాని చిన్ని గుండె పగిలిపోద్దేమో అన్నట్లుగా అగుపించినది. ఈ చిన్న పక్షిని నేను ఎల్లప్పుడూ నా స్నేహితునిగా ఎంచాను, ఎందుకనగా అదంటే నాకు ఇష్టం.

7 దాని గురించి ఒక ఇతిహాసము ఇలా చెప్పబడుతుంది, “పాపము ఆయనను ఎక్కడ ఉంచినదో, అటువంటి సిలువ మీద ఆయన వేదనను అనుభవించడాన్ని ఒక చిన్న గోధుమరంగు పక్షి చూసింది.” మరి వాస్తవంగా, ఆ చిన్న పక్షి ఏ పాపము చేయలేదు. ఆ చిన్న పక్షి కోసం ఆయన మరణించవలసిన అవసరము లేదు.

“అయితే అది సిలువ దగ్గరకు ఎగిరిపోయి మరియు దాని చిన్న ముక్కుతో, ఆ మేకులను లాగడానికి ప్రయత్నించినది, మరియు దాని రొమ్ము భాగమంతా ఎర్రగా అయిపోయినది.” మరియు ఆయన దేనికొరకైతే మరణించాడో అటువంటి ఈ మహిమకరమైన సంగతిని కాపాడటానికి ప్రయత్నిస్తూ, ఒక కేడెముగా, నా రొమ్ము కూడా అలాగే అవ్వాలని నేను కోరుతున్నాను.

8 ఇక్కడ మన సమయము, ప్రత్యేకించి ఈ టెలిఫోన్ ద్వారా వింటున్న స్నేహితులకు సమయము చాలా తక్కువగా ఉన్నదని గ్రహిస్తూ, ఈ మధ్యనే కెమెరా ద్వారా తీయబడిన ఒక—ఒక ఫోటో వైపు మీ దృష్టిని తిప్పాలని నేను ఆశపడుతున్నాను, అది, నేను ఇండియానాను విడిచి, అరిజోనాకు వెళ్ళడం గురించి ఆలయము వద్ద నాకు వచ్చిన దర్శనము గురించైయున్నది; అక్కడ నేను ఒక పిరమిడ్ ఆకారములో, ఏడుగురు దూతలను కలుసుకోవలసియుండినది. నేను అక్కడికి చేరుకున్నప్పుడు, తర్వాత ఏమి జరుగుతుందో ఎరుగకయున్నాను, ఆ ప్రేలుడుకు ఎవ్వరూ తట్టుకోలేరు గనుక, అది నా జీవితముయొక్క అంతమని నేను అనుకుంటూ ఉన్నాను; మరియు ఆ కథ మీ అందరికీ తెలిసిందేనని నేను నిశ్చయంగా చెప్పగలను. మరియు ఆ తర్వాత సబినో కెన్యాన్ లో, ఇటువంటి ఒక ఉదయమున, ప్రార్థనలో ఉండగా, ఒక ఖడ్గము నా చేతిలో పెట్టబడినది, మరియు, “ఇది వాక్యమైయున్నది, మరియు వాక్యపు ఖడ్గమైయున్నది” అని చెప్పబడినది.

9 తర్వాత, ప్రవచింపబడిన విధంగా దూతలు ప్రత్యక్షమయ్యారు. మరియు ఆ సమయములోనే, నేను నిలబడిన చోటునుండి ఒక పెద్ద కాంతి పుంజం కదిలి, ఆకాశంలో ముప్పై మైళ్ళ ఎత్తునకు వెళ్ళినది, మరియు వలయాకారముగా వెళ్తూ, దూతల రెక్కలవలె ఉండి, మరియు ప్రత్యక్షమైన అదే దూతల సమూహములో ఆకాశములో ఒక పిరమిడ్ ఆకారమును కలుగజేసినది.

10 ఉత్తర ఆరిజోనా నుండి అది కదిలివెళ్తుండగా, మెక్సికో నుండి, విజ్ఞానశాస్త్రం ఆ ఫోటోను తీసినది, మరి “టూసాన్ లో ఈశాన్యము వైపు నలభై మైళ్ళ దూరంలో ” నేను నిలబడియుంటానని పరిశుద్ధాత్మ చెప్పాడు. మరియు అది ఆకాశములోకి వెళ్ళినది, మరియు లైఫ్ మ్యాగజీన్ ఆ ఫోటోలను ప్రచురించి, “అంతరిక్ష మండలములలో మర్మయుక్తమైనది ఏదో ఉన్నది, అసలు తేమ అనేది ఉండలేని చోట, ఎటువంటి ఆవిరియైనా ఉండలేని చోట; ముప్పై మైళ్ళ ఎత్తులో, మరియు ఇరవై-ఏడు మైళ్ళ వెడల్పుతో ఉన్నది,” అని చెప్పినది మరి అది సరిగ్గా ఆ దూతలు ఉన్న చోటునుండి వచ్చినది.

11 ఇప్పుడు, తెలుసుకోవడానికి, వారు అడిగారు. విజ్ఞానశాస్త్రము, వారికి సంబంధించి టూసాన్ లో ఉన్న ఒకరు, ఏదైనా గుర్తింపదగినదానిని తెలుసుకోవాలనుకున్నారు, కానీ నేను వారికి చెప్పలేదు. మీ అందరికి అది తెలుసు, ముందుగానే చెప్పబడినది. అయితే అది వారి కొరకు కాదు; అది మీ కొరకైయున్నది.

12 మరియు కావున అక్కడ ఆయన నాతో మాట్లాడి, మరియు ఇట్లు చెప్పాడు, “ఏడు ముద్రలు తెరువబడతాయి. ఏడు మర్మములు, జగత్తుపునాది మొదలుకొని మూయబడియున్న, బైబిలులోని ఏడు విధముల మర్మములు, బయలుపరచబడతాయి.” మరియు మనము, లోకమంతటితో పోల్చుకుంటే, ఒక దయనీయమైన చిన్న గుంపుయైనప్పటికినీ, మనము ఈ ఆశీర్వాదములను

ఆనందించాము, ఈ మర్మములను విన్నాము. వివాహము, పరిత్యాగము, సర్ప సంతానము, ఈ వివిధమైన ప్రశ్నలన్నీ, మనకు పూర్తిగా బయలుపరచబడినవి, మనుష్యునిచేత కాదు గాని, స్వయంగా దేవునిచేతనే బయలుపరచబడినవి, ఆ ఏడు మర్మములను తెరచినది ఆయనే; అవి, సంఘము ఏమైయున్నది, ప్రారంభంలో అది ఏ విధంగా క్రీస్తులో ఉన్నది మరియు అది ఈ చివరి దినములో ఎలా బయలుపరచబడుతుంది అనేదాని గురించియైయున్నది.

13 మరియు ఇప్పుడు, ఇది పైకి వెళ్ళియుండగా, మరి మనము దాని ఫోటోను బయట బోర్డు మీద కలిగియున్నాము. కానీ, పిదప, నేను ఆ ఫోటోను ఇక్కడ కలిగియున్నాను, మీరు గమనించినట్లైతే, లైఫ్ మ్యాగజీన్ దానిని ఎలా ప్రచురించినదో అలాగే ఉన్నది. కానీ ప్రత్యక్షంగా ఇక్కడున్న, నా జనసమూహము, చూడండి, చూడండి, ఆ ఫోటోను, దానిని చూడవలసిన విధంగా నిజంగా ఎన్నడైనా చూశారా అని నేను ఆశ్చర్యపోతున్నాను.

14 మీకు గుర్తుందా, ఈ దర్శనము వచ్చినప్పుడు, నేను ప్రకటన గ్రంథమనే అంశముపై బోధిస్తున్నాను, దానిలో పాతకాలపు న్యాయాధిపతుల గురించి చూశాము, ప్రకటన 1లో మనము యేసును చూశాము. మనము ఏడు ముద్రలను తెరవడం...లేదా—లేదా, లేదా, సరిగ్గా ఏడు ముద్రలు తెరువబడటానికి ముందు సంఘకాలములను తెరవడం ప్రారంభించినప్పుడైయున్నది. క్రీస్తు "ఉన్నివంటి తెల్లని వెంట్రుకలతో, నిలబడియున్నాడు." మరియు నేను దానిని మీకు వివరించాను, అదేమిటంటే పూర్వకాలపు ఇంగ్లాండు న్యాయాధిపతులు, చాలా కాలం క్రితంనాటి న్యాయాధిపతులు, వారు ప్రమాణం చేయడానికి, న్యాయపీఠము యొద్దకు వెళ్ళినప్పుడు, వారియొక్క సర్వాధికారము వారికి ఇవ్వబడుతుంది. వారి సర్వాధికారమును చూపించడానికి, వారు, వారి తలలపై, ఒక తెల్లని విగ్గును ధరిస్తారు.

15 మంచిది, మీరు గనుక ఈ ఫోటోను *ఈ* విధంగా త్రిప్పి చూసినట్లైతే, జనసమూహము ఉన్న చోటునుండి మీరు దానిని చూడవచ్చును, అది క్రీస్తైయున్నాడు. ఆయన నేత్రములు ఇటువైపు చూడటాన్ని గమనించండి, అది ఎంతో పరిపూర్ణముగా ఉన్నది; సర్వాధికారము గల దైవత్వము మరియు భూమ్యాకాశములకు న్యాయాధిపతి యొక్క తెల్లని విగ్గును ధరించియున్నాడు. మీరు ఆయన కళ్ళను, ముక్కును, ఆయన నోరును చూడగలుగుతున్నారా? [సంఘము, "ఆమేన్" అని చెప్తున్నది.—సంపా.] కేవలం ఆ ఫోటోను *ఈ* వైపునుండి, వారు దానిని తీసిన వైపునుండి; అది అసలు ఏ విధంగా ఉండవలసియున్నదో, అట్టి *ఈ* వైపునకు త్రిప్పండి. మరియు మీరు...మీరు దానిని చూడగలుగుతున్నారా? ["ఆమేన్."] ఆయన సర్వాధికారముగల న్యాయాధిపతియైయున్నాడు. ఆయన తప్ప మరెవ్వరూ లేరు. మరియు ఈ వర్తమానము సత్యమైయున్నదనుటకు, అది మరలా ఒక పరిపూర్ణమైన గుర్తింపుయైయున్నది, ఒక నిర్ధారణయైయున్నది. ఇది సత్యమైయున్నది. ఇది సత్యము. మరియు ఆయనను ఒక మూడవ వ్యక్తిగా చేయడం కాదు గాని, ఒకేఒక్క వ్యక్తిగా చేస్తున్నది!

16 ఆ తెల్లనిదానితో పాటు, చూశారా, మీరు నలుపును కూడా చూస్తారు, ఆయన ముఖమును, ఆయన గడ్డమును, మరియు ఆయన కళ్ళను చూస్తారు. మరియు

గమనించండి, ఆయన చూస్తున్నాడు...ఆయన ఎటువైపైతే చూస్తున్నాడో, అటువంటి ఈ కుడి వైపున ప్రకాశిస్తున్న ఈ వెలుగు ఆయనయొద్ద నుండే వస్తున్నది. మరియు సిలువ మీద, ఆయన ఆ వైపునకే చూశాడు, కుడి ప్రక్కకు చూశాడు, ఆ వైపునే ఆయన ఒక పాపిని క్షమించాడు. ఆయనయొక్క పునరుత్థానపు వెలుగులో, మనమింకనూ ఆయన నామములో ముందుకు వెళ్తున్నాము.

17 ఈ ఉదయం, ప్రతీ సందేహపు ఛాయను మించి నిరూపించబడిన ఈ సంగతి గురించి, దిగువున ఆ నది వద్ద, 1933 లో, ఇక్కడ జఫర్సన్విల్ లో అదే వెలుగు దిగివచ్చి, "క్రీస్తుయొక్క మొదటి రాకడను పరిచయం చేయడానికి బాప్తిస్మమిచ్చు యోహాను ఏ విధంగా పంపబడినాడో, అదే విధంగా నీ వర్తమానము రెండవ రాకడను పరిచయం చేస్తుంది," అనే మాటలను పలికినది మొదలుకొని, గత ముప్పై సంవత్సరాలుగా, లేదా ముప్పై-ఐదు సంవత్సరాలుగా, సరిగ్గా ఈ సంఘములో ఋజువుచేయబడిన ఈ సంగతి గురించి మాట్లాడటానికి, ఎక్కువ సమయముంటే బాగుండునని, నేను కోరుతున్నాను. మనము అంత్యకాలములో ఉన్నాము, మరియు మనము దానిని చూస్తున్నాము. ఇది ఎందుకని భూమియందంతట వ్యాపించలేదని మనము కొన్నిసార్లు ఆశ్చర్యపోతుంటాము; ఒకవేళ దేవుని చిత్తమైతే, ఏదో ఒకసారి దానిని వివరించడానికి మనకు ఒక అవకాశం దొరుకుతుంది.

18 ఇప్పుడు వాక్యము, వాక్యపఠనము మొదటిగా రావలసియున్నదని మనము ఎప్పుడూ నమ్మినట్లుగా, మీరు మీ——మీ బైబిల్ గ్రంథములను తెరవాలని నేను కోరుతున్నాను. నేను ఎల్లప్పుడూ దానిని చదువుతాను, ఎందుకంటే...నా మాటలు ఒక మనిషియొక్క మాటలైయున్నవి, అవి విఫలమౌతాయి; కానీ దేవుని వాక్యము ఎన్నడూ విఫలమవ్వజాలదు.

19 ఇప్పుడు మనము పరిశుద్ధ లేఖనములలోనుండి, ఒక పాఠ్యాంశమును చదువబోతున్నాము. మరియు నేను ఎక్కడ నుండి చదవాలని ఎన్నుకున్నానో బైబిలులో అట్టి మూడు చోట్లను, మొదట, మీరు తెరవాలని మేము కోరుతున్నాము. వాటిలో ఒకటి ప్రకటనలో ఉన్నది, 1వ అధ్యాయము, 17 మరియు 18వ వచనములు; ఆయన "తన తలవెంట్రుకలను తెల్లని ఉన్నిని పోలినట్లుగా కలిగియుండి; మరియు తన పాదములను అపరంజిని పోలినట్లుగా కలిగియుండి ప్రత్యక్షమైనది" ఇక్కడేయైయున్నది. మరియు పిదప మీరు, మీ బైబిలు గ్రంథములలో, రోమా 8:11 ను కూడా తీయాలని నేను కోరుతున్నాను. పునరుత్థానము కొరకు ప్రభువు నా హృదయములో పెట్టినట్టి, ఈనాటి నా వర్తమానము కొరకు, ఈ ఉదయము చదవడానికి, పరిశుద్ధ లేఖనములలో నుండి, మూడు చోట్లను, నేను ఎన్నుకున్నాను. మరియు పిదప, మీరు మార్కు 16:1 మరియు 2ను కూడా తీయాలని, నేను కోరుతున్నాను. అక్కడ నేను నా పాఠ్యసందర్భాన్ని తీసుకుంటాను.

20 ఇప్పుడు ప్రకటన 1:18 లో, మనము ఈ మాటలను చదువుతాము, 17 మరియు 18.

*నేనాయనను చూడగానే, చచ్చినవానివలె ఆయన పాదముల యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నా మీద ఉంచి, నాతో ఇట్లనెను,*

*భయపడకుము; ఏలయనగా నేను మొదటివాడను కడపటివాడను:*

*జీవించువాడను, మృతుడనైతిని గాని; మరియు, ఇదిగో, యుగయుగములు సజీవుడనైయున్నాను, ఆమేన్; మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి.*

21 మరియు రోమా పత్రిక 8వ అధ్యాయము మరియు 11వ వచనములో, మనము దీనిని చదువుతాము.

*అయితే మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినట్లైతే, మృతులలో నుండి క్రీస్తును లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా పురిగొల్పజేయును.*

22 మరియు ఇప్పుడు మార్కు సువార్తలో 16వ అధ్యాయము, అది పునరుత్థానపు అధ్యాయమైయున్నది, 16వ అధ్యాయము, 1 మరియు 2 వచనాలు.

*మరియు విశ్రాంతిదినము గడచిపోగానే, మగ్దలేనే మరియ, ఆ తల్లి---యాకోబు తల్లియైన మరియయు, సలోమేయు వచ్చి, ఆయనకు పూయవలెనని, సుగంధద్రవ్యములు తెచ్చిరి.*

*మరియు వారు ఆదివారమున పెందలకడ లేచి బయలుదేరి, సూర్యోదయమైనప్పుడు సమాధి యొద్దకు వచ్చిరి.*

23 ఇప్పుడు, ఈ ఉదయము నా పాఠ్యాంశము, నేను ఒక పాఠ్యాంశముగా దీనిని తీసుకొనగోరుతున్నాను: *అది సూర్యోదయము.* మరియు ఒక అంశము కొరకు, నేను దీనిని ఉపయోగించగోరుతున్నాను, "పురిగొలిపే శక్తి."

24 ఇప్పుడు, మీకు తెలుసా, బహుశా మీరు రేడియో ప్రసారమును మరియు ఇతర సేవకులు మాట్లాడుటను వినుచుండవచ్చును. మరియు ఈ ఉదయం మన గౌరవనీయమైన నెవిల్ సహోదరుడు పునరుత్థానము మీద, తన ఈస్టరు సందేశమును మాట్లాడుతూ ఉన్నాడు. మరియు నేను బహుశా వేరే చిన్న మార్గమును తీసుకుంటానని నేను అనుకున్నాను, భిన్నముగా ఉండటానికి కాదు గాని, కేవలం ఇంకొంచెము కలపడానికైయున్నది, మీ కొరకు, వేరొక కోణము నుండి చూపించుటకైయున్నది. లేఖనములు, మీరు లేఖనముతో వెళ్ళే ప్రతి కోణములోను, అది ఎల్లప్పుడూ యేసుక్రీస్తునే ప్రకటిస్తుంది. ఏ విధంగా కూడా, మీరు దానినుండి తొలగిపోలేరు. అది ఎల్లప్పుడూ ఆయననే ప్రకటిస్తుంది.

25 ఇప్పుడు, ఈ రోజు ప్రపంచము ఒక—ఒక జ్ఞాపకార్థ కూడికలో ఉన్నది, లేదా, కనీసం, అమెరికాలో మరియు భూమియొక్క ఈ వైపున, ఈ ఉదయం, సంఘములలో మరియు అంతటను, మనుష్యుడు పొందుకున్నట్టి అత్యంత గొప్ప విజయముయొక్క జ్ఞాపకార్థమును జరుపుకుంటున్నారు.

26 నేను ఇట్లు అనుకుంటాను, ఒక రక్షకునిగా ఆయన మరణించినప్పుడు, లేదా ఒక చిన్న బిడ్డగా ఆయన జన్మించినప్పుడు, భూమి మీదికి వచ్చియుండకపోతే ఆయన ఇక్కడ ఉండేవాడు కాదు. మరియు ఆయన చనిపోయినప్పుడు, ఆయన నిశ్చయంగా మన పాపముల కొరకు ప్రాయశ్చిత్తము చేశాడు. మరి, అయినను,

మంచివారైన చిన్న బిడ్డలు ఎంతోమంది జన్మించారు, మరియు ఒక నిజమైన కారణము కొరకు బాధననుభవించి చనిపోయినవారు అనేకమంది ఉన్నారు, కానీ ఈ దినము వరకు కూడా తననుతాను తిరిగి పైకి లేపుకోగలవాడు ఒక్కడునూ లేడు.

27 ఇప్పుడు, అది చరిత్రలో అత్యంత గొప్ప వారమైయుండగా, అన్ని సమయాలలోకల్లా అత్యంత ఘనమైన ఉత్సవమైయుండగా, ఆయన తాను చెప్పినదానిని ఋజువు చేసినది ఈ ఈస్టరులోనేయై యున్నది. మనుష్యుడు విషయాలను చెప్పగలడు, కానీ అయినను, అవి సత్యమని ఋజువు చేయబడేవరకు, వాటిని ఖచ్చితంగా నమ్మలేము. మరియు, "సమస్తమును పరీక్షించి; మేలైనది చేపట్టుడి," అని చెప్పిన ఒక దేవునిగా, ఆయన స్వయంగా తాను చేయని ఏదో ఒక కార్యమును చేయమని మీకు చెప్పడు. కాబట్టి మన పాపము నిమిత్తము మరణించిన ఈయన ఎవరు అనేది ఆయన ఋజువుచేశాడు.

28 మరియు, ఇప్పుడు, ఇది కేవలం ఒక జ్ఞాపకార్థ దినము మాత్రమే కాదు, మనం అలవాటు చేసుకున్న, ఈ గొప్ప ఈస్టరు పువ్వులు, మరియు ఈస్టరు టోపీలు, గులాబీ రంగు కుందేళ్ళు, మరియు మొదలగువాటన్నిటితో కూడిన ఒక పరిశుద్ధ ఉత్సవం మాత్రమే కాదు; అవి పర్వాలేదు, కానీ ఆ విధానములోయైతే ఇది అసలైన విషయం కాదు.

29 ఈనాడు ప్రజలు "మనము సంవత్సరానికి ఒక్కసారి, గురువారము పాదపరిచర్య చేయాలి, మరియు శుక్రవారము మనం ప్రభురాత్రి భోజనమును తీసుకోవాలి," అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు, మరియు అనేక భిన్నమైన సిద్ధాంతములు ఉన్నాయి...అది ఈ రోజునా లేదా ఆ రోజునా, లేదా అది సబ్బాతు దినమా లేదా వారంలో మొదటి దినమా అని వారు వాదన చేస్తూ ఉంటారు; లేదా...ఈ సంగతులన్నీ కూడా కేవలం ఆచారములైయున్నవి. మీలో అసలు జీవమే లేనప్పుడు, మీరు నలభై రోజుల ఉపవాసము చేశారా చేయలేదా అనేది, అది మీకు ఏమి మేలు చేస్తుంది? అది కేవలం ఒక జ్ఞాపకార్థమైయున్నది. మరి, దానికి వ్యతిరేకముగా ఏమీ లేదు, కానీ వారు నిశ్చయంగా వారి ఆచారాలను పాటిస్తున్నారు గాని, ప్రాముఖ్యమైనదానిని విడిచిపెట్టేశారు.

30 నీవెంత భక్తితో ఉంటున్నావన్నది, లేదా నీ సిద్ధాంతము విషయములో నీవెంత సరియైయున్నావన్నది సాతానుడు లెక్కచేయడు. నీవు గనుక ఆ జీవమును తప్పిపోయినట్లైతే, ఎలాగైనను, నీవు పైకి రావు. నీవెంత భక్తికలిగియున్నా, ఎంత మంచివాడవైనా, నీవు ఎన్ని సంఘాలకు చెందియున్నా లేదా ఇంకా ఎన్ని సంఘాలలో చేరబోతున్నా, నీవు తిరిగి జన్మిస్తేనే తప్ప అవి అసలు లెక్కకు రావు.

31 కాబట్టి, దేవుడు యేసును మృతులలో నుండి లేపినట్లైతే, ఆయన ఆయనను ఒక జ్ఞాపకార్థము కొరకు లేపాడా? మరియు ఈ పునరుత్థానపు ఉదయము కేవలం సంవత్సరములో ఒక్క దినమైయున్నదా, లేదా మనము దీనిని జరుపుకునే ఒక ఫలానా దినముగా ఉన్నదా? లేదా, మనము ఆయన పునరుత్థానముయొక్క లబ్ధిదారులమా? దానితో నాకు ఏమి సంబంధం ఉంది? దానితో మీకు ఏమి సంబంధం ఉంది? ఇప్పుడు, ఆయన మృతులలో నుండి లేచాడని, విశ్వాసము ద్వారా మనము నమ్ముతున్నాము, కానీ దానికి నాతో ఏమి సంబంధం? అది రెండువేల సంవత్సరాల క్రితం జరిగిన విషయమైయున్నది.

ఇప్పుడు ఈ పాఠ్యాంశమును కనుగొనడానికి!

32 నేను అలసిపోయియున్నాను, నర్సు నాకు వేసిన సూదులవలన, నా చెయ్యి నొప్పిలేస్తుంది. ఎందుకంటే, మీకు తెలిసినట్లుగా, కొన్ని రోజులలో, విదేశాలకు వెళ్ళడానికైయున్నది, మరియు నేను, నేను మరియు నా కుమారుడు వాటిని వేపించుకోవలసియున్నది. మరియు కలరా, యెల్లో జ్వరము, మరియు అటువంటివాటికి ఇచ్చిన సూదులవలన, నేనెంతో నీరసమైపోయాను, అది నాకు కడుపులో తిప్పేస్తున్నట్లుగా చేస్తున్నది. మరి, మనం వేరే దేశమునకు వెళ్ళడానికిముందు ఈ సూదులను వేపించుకోవాలని కైసరు కోరుతున్నాడు. మరియు "కైసరువి కైసరునకు చెల్లించుడి, అయితే పిదప దేవునివి దేవునికి చెల్లించండి," అని ఆయన చెప్పాడు.

33 మరియు ఎదురుచూస్తున్న ఈ జనసమూహముతో ఈ ఉదయం నేను ఏమి మాట్లాడుతానా అని, అక్కడ కూర్చొని నేను ఆలోచిస్తున్నాను; మరి అటువంటివారి కొరకు నేనెంతో కృతజ్ఞుడనైయున్నాను, మరి వారు మనం చెప్పేదాని కొరకు తమ ప్రాణమును పణంగా పెట్టే స్త్రీ పురుషులైయున్నారు. "నేను దానిని ఎలా చేయాలి? ఒక పాఠ్యాంశము కొరకు నేను దేనిని తీసుకోవాలి?"

34 మరియు పిదప నేను అక్కడ కూర్చొని, దాదాపు నిద్రలో ఉండగా, బయట ఇంటి ముందు, నా తలుపు శబ్దమైనది. నాకు తెలిసినంతవరకు, అక్కడ నేను తప్ప ఎవ్వరూ లేరు. నేను ఆలకించాను. నాకు సరిగ్గా వినపడలేదు. కొద్దిసేపటి తర్వాత, అధ్యయనం చేయడానికి నేను ఎక్కడికి వెళ్తానో, అట్టి నా వేటగదియొక్క తలుపు దగ్గర, శబ్దం వచ్చినది, మరియు ఎవరో ఆ తలుపును ఊపుతూనే ఉన్నారు. మరియు నేను——నేను తలుపు దగ్గరికి వెళ్ళి మరియు తలుపును తెరిచాను, మరియు, నాకు ఆశ్చర్యం కలిగించే విధంగా, బంగారు వర్ణపు-తలవెంట్రుకలు, నీలం రంగు-కన్నులు గల, ఒక అందమైన, చిన్న పాప అక్కడ నిలబడియున్నది, చూడటానికి ఒక చిన్న ఈస్టరు పువ్వువలె ఉన్నది; ఆ పాప ఇప్పుడు ఇక్కడే కూర్చొని నావైపు చూస్తున్నది.

35 ఆమె నాకు ఒక కార్డును ఇచ్చినది. మరియు అది...అవును, నేను తిరిగి ఇంటికి వెళ్ళినప్పుడు ఈస్టరు కార్డులు, మరియు మొదలైనవి అక్కడ ఉంటాయని నేను అనుకుంటున్నాను; అయితే నేను ఇంటినుండి వస్తున్నప్పుడు మాత్రం, నాకు వచ్చిన, ఒకే ఒక్క కార్డు అదేయైయున్నది. మరియు ఆమె, "బ్రెన్హామ్ సహోదరుడా, దీనిని మా నాన్నగారు మరియు నేను ఇస్తున్నాము" అని చెప్పినది. ఆ "నేను" అనేది ఖచ్చితంగా అందులో ఉండాలని ఆమె అనుకున్నది. మరియు కీళ్ళజబ్బు గల తన తండ్రి, ఒక చక్రాల కుర్చీలో కూర్చొనియుండి, ఈ కార్డును పంపించాడు. నేను దానిని తీసుకొని ఆ చిన్న బిడ్డకు ధన్యవాదాలు చెప్పినప్పుడు, ఆమె వెనుకకు తిరిగి ద్వారముగుండా వెళ్తుండగా, నేను ఆ కార్డును తెరిచాను.

36 మరియు ఈ కార్డు రూపములో ఉన్నదానిని నేను నా పాఠ్యాంశముగా తీసుకున్నాను. ఏలయనగా, ఆ కార్డు మీద పరిశుద్ధ మార్కు 16:1 మరియు 2 ఉన్నది, ఉదయిస్తున్న సూర్యుడు, సూర్యుడు ఉదయిస్తున్నాడు. అప్పుడు నేను దాని గురించి ఆలోచించాను, మరియు పిదప "పురిగొల్పబడటం," అనే సందేశము, యేసుక్రీస్తు మృతులలో నుండి లేపబడే విషయము నుండి, నేను నా సందేశమును తీసుకున్నాను.

37 ఇప్పుడు, సూర్యుడు, సూర్యోదయ సమయము. సరే, ప్రపంచం కటికచీకటిలో ఉన్న సమయం ఒకటి ఉన్నది. అది నిరాకారముగాను, శూన్యముగాను ఉండినది. మరియు అదంతా జలములతో కప్పబడియున్నది, మరియు అక్కడ ఆ చీకటి, అంధకారపు, కాంతివిహీనమైన వాతావరణంలో ఉన్నది. మరియు దేవునియొక్క ఆత్మ ఆ జలములపై కదలాడి, "వెలుగు కలుగును గాక," అని పలికినది. దేవుడు దానిని చేయడానికి ఒక కారణమున్నది, ఎందుకనగా ఆ నీటి అడుగున ఆయన నాటిన విత్తనములు ఉన్నాయి, మరియు వాటిని జీవింపజేయడానికి వాటికి ఆ సూర్యుని వెలుగు అవసరమైయున్నది.

38 మరియు భూమి మీద ఇవ్వబడిన మొట్టమొదటి వెలుగు దేవునియొక్క పలుకబడిన మాటయైయున్నది. భూమిని తాకిన మొట్టమొదటి వెలుగు దేవునియొక్క పలుకబడిన మాటయైయున్నది. "వెలుగు కలుగును గాక," అని ఆయన పలికాడు, మరియు వెలుగు కలిగినది. ఆనందము మరియు జీవముతో కూడిన సృష్టిని భూమి మీదకు తీసుకొనివచ్చుటకు, అది అంధకారమును వెలుగుగా చేసినది. పిదప, దేవునియొక్క ఆత్మ, అది ప్రేమతోనూ కనికరముతోనూ కదిలినప్పుడు, ఆ ఘనమైన రోజున, భూమి మీద సృష్టి ప్రారంభమయ్యే ఆ మొట్టమొదటి దినమున; సూర్యుడు ఉదయించి, దాని కిరణములను అన్నివైపులా ప్రసరింపజేసి, భూమి మీదనుండి నీటిని ఆరిపోజేసి, మరియు పైన ఒక వాతావరణమును కలుగజేశాడు. మరియు, అది మొట్టమొదటిసారి, ఒక విత్తనము ద్వారా, భూమి మీదకు సంతోషమును మరియు జీవమును తీసుకురానైయున్నది. అది ఒక గొప్ప ఘడియగా ఉండియున్నది.

39 కానీ, ఓ, ఈ సూర్యోదయము, ఆ ఈస్టరు ఉదయమున ఉన్నటువంటి సూర్యోదయముతో అసలు ఏ మాత్రము సరితూగదు. ఈసారి, సూర్యుడు ఆకాశములలోకి దూసుకొనిపోతుండగా, అది ఎన్నడూ లేనటువంటి గంభీరమైన సూర్యోదయాన్ని కలుగజేసినది; ఎందుకనగా ఆదియందున్న సూర్యోదయముతో వచ్చిన వార్తకంటే మరిగొప్పదైన వార్త, ఈ సూర్యోదయముతో వచ్చినది. ఈ సూర్యోదయము ఒక వార్తను తీసుకొనివచ్చినది, అదేమిటంటే, "ఆయన లేచాడు! ఆయన వాగ్దానము చేసినట్లుగా, ఆయన మృతులలో నుండి పురిగొల్పబడినాడు. ఆయన మృతులలో నుండి లేచాడు."

40 ఆదికాండములో, మొదటిసారి సూర్యుడు ఉదయించినప్పుడు, అది, భూమి మీద జీవము ఉంటుంది, మర్త్యమైన జీవము ఉంటుంది అనే వర్తమానమును తీసుకువస్తున్నది.

41 కానీ ఈసారి, సూర్యుడు ఉదయించినప్పుడు, అక్కడ రెండు సూర్యోదయములు జరుగుతున్నవి; మరొక, కుమారుడు, ఉదయిస్తున్నాడు. అది...s-u-n ఉదయించడం మాత్రమే కాదు గాని, అది ఆయన ముందుజ్ఞానము ద్వారా ఏ విత్తనములనైతే భూమి మీద పడియుండటాన్ని చూశాడో, అట్టి దేవునియొక్క వాగ్దాన సంతానమంతటికీ నిత్యజీవమును ఇవ్వడానికి s-o-n లేచియున్నాడు అయ్యున్నది.

42 ఆ వెనుక ఆదియందు దానిని జీవమునకు తెచ్చుటకు s-u-n లేకుండా ఆ—ఆ వృక్షజీవము ఎలాగైతే జీవించలేదో; సరిగ్గా అలాగే, ఈనాడు కూడా, దేవుని కుమారులు భూమి మీద ఉన్నప్పుడు, వారిని నిత్యజీవములోనికి తెచ్చుటకు S-

౦-౧ వెలుగు అవసరమవుతుంది, వారు భూమికి పునాదులు వేయబడకముందే ఆయన ఎరిగియున్నట్టి ఆయనయొక్క ఎన్నుకోబడినవారైయున్నారు. జగత్తుపునాది వేయబడకముందే ఆయన స్వయంగా తనయందు వారిని ఎన్నుకున్నాడు.

43 మరియు ఈస్టరు ఉదయమున, అప్పుడు, ఆ సమయమున ఈ దుమ్ములో ఎక్కడో ఒకచోట మన శరీరములు ఉన్నాయి, ఏలయనగా మనము భూమిలోని మట్టియైయున్నాము. మరియు పరలోకములో దేవుని ఆలోచనల గ్రంథము ఒకటి ఉన్నది, మరియు ఆయనయొక్క గుణలక్షణములు ఆయనలో ఉన్నాయి, ఈ దేవుని కుమారుడు తిరిగిలేచాడు గనుక, ఈ గొప్ప సమయము కొరకు ముందుగా నిర్ణయించబడిన ప్రతి కుమారుడు కూడా జీవమునకు తిరిగి లేపబడతాడని ఎరిగియున్నాడు. అది జరుగుతుందని ఆయన ఎరిగియున్నాడు. మరియు ప్రారంభములో, మొట్టమొదట సూర్యోదయమైన దానికంటే, ఇది ఎంతో మహిమగల సూర్యోదయమైయున్నది!

ఇప్పుడు, ఈ గొప్ప ఈస్టరు ముద్ర బ్రద్దలుచేయబడుతున్న విషయం!

44 ఇప్పుడు, ఈ రోజు మనము టీబీకి సంబంధించిన, ఈస్టరు ముద్రను కలిగియున్నాము. ప్రజలు ఒకరికొకరు సందేశలేఖను పంపుతున్నప్పుడు, ఈ గొప్ప విరాళముకు లేదా విరాళము సేకరించే కార్యక్రమానికి సహకరించుటకు, మరది వ్యాధి తీవ్రతను తగ్గించడానికి లేదా టీబీతో పోరాడటానికి, వైద్యులు మరియు వైద్యశాస్త్రము ఏదో ఒకదానిపై పని జరిగించుటకైయున్నది. మనము ఈస్టరు ముద్ర అని పిలిచే స్టిక్కర్లు, మనము ఒకరికొకరము సందేశలేఖను పంపినప్పుడు, వాటిని ముద్రగా అంటిస్తారు. కానీ మనం ఆ సందేశలేఖను అందుకున్నప్పుడు, ఆ ముద్ర తెరువబడుతుంది, ఎందుకనగా ఆ ముద్రయే దానిలోపల ఒక సందేశమును దాచియుంచినది.

45 మరియు ఇప్పుడు, ఈ సూర్యోదయమున, నిజమైన ఈస్టరు ముద్ర, బ్రద్దలుచేయబడినది; మరియు మరణము తర్వాత జీవమునకు రహస్యము బయలుపరచబడినది. అంతకుముందు, మనకు తెలియదు. ప్రపంచము అంధకారములో గుమిగూడియున్నది, మనుష్యుని అనుమానాలతో, అంతటా తడుముతూ వెతుకుతూ ఉన్నది. మనుష్యుని హృదయములో వివరణలు ఉన్నాయి, ఆచారము తయారుచేయబడినది. మనుషులు విగ్రహాలను ఆరాధించారు. వారు సూర్యుడిని ఆరాధించారు. వారు అన్ని రకములైన దేవుళ్ళను ఆరాధించారు. మరియు ప్రగల్భాలు చెప్పుకున్న అన్నిరకాల ప్రజలు, వారందరూ సమాధిలోనికి వెళ్ళి, మరియు వారు సమాధిలోనే ఉండిపోయారు.

46 అయితే అసలైన ముద్ర బ్రద్దలుచేయబడినది, మరియు ఒకప్పుడు మనవలెనే జీవించిన ఒకాయన, మనము మరణించే విధంగానే మరణించి, మృతులలో నుండి తిరిగిలేచాడు. అది ఎటువంటి ఒక ఉదయము! ప్రపంచ చరిత్రయంతటిలో కూడా, అటువంటి ఉదయము ఎన్నడూ లేదు. పునరుత్థానమును జీవమును ఆయనేయైయున్నాడు అనే రహస్యము తెలియజేయబడినది.

47 మరియు ఆ ఉదయమున ఆయన వచ్చినప్పుడు, ఆయన ఇట్లన్నాడు, "నేను జీవించుచున్నాను గనుక, మీరును జీవించుతురు." పునరుత్థానముయొక్క

మేలును అనుభవించడంలో ఆయన మాత్రమే లబ్ధిదారుడు కాదు గానీ, దేవునియొక్క గొప్ప వాగ్దానములో విశ్రాంతి పొందుతున్న ఆ సంతానమంతయు జీవములోనికైన ఆ పునరుత్థానముయొక్క లబ్ధిదారులైయున్నారు. ఎందుకనగా, "నేను జీవించుచున్నాను గనుక మీరును జీవించుతురు," అని ఆయన చెప్పాడు. అదియే ఆ ముద్ర బ్రద్దలుచేయబడుటయై యున్నది. ఆయన పైకి లేపబడ్డాడు గనుక, అలాగే క్రీస్తునందున్న ప్రతియొక్కరు ఆయనతో కూడ పైకి లేపబడతారు.

48 ఈ మహిమకరమైన సూర్యోదయమున, దేవుడు తన వాక్యమును ఋజువు చేశాడు, లేదా నిర్ధారించాడు. ప్రజల మనస్సులలో కదులుచున్న విచారములు మరియు సందేహములన్నీ తొలగించబడినవి, ఎందుకనగా ఒకప్పుడు జీవించి, తినుచు, త్రాగుచు, మరియు మానవాళితో సహవాసము చేసి, "నా ప్రాణమును పెట్టుటకు నాకు అధికారము కలదు; దానిని తిరిగి లేపుటకు నాకు అధికారము కలదు," అని చెప్పిన ఒకాయన ఇక్కడున్నాడు. మరియు ఇప్పుడు ఆయన ఆ ప్రకటన చేయడం మాత్రమే కాదు గాని, అది సత్యమని ఆయన ఋజువు చేశాడు. ఓ, అది ఎంతటి మహిమకరమైన విషయమో!

49 ఈ ఉదయం దానిని నమ్మే మనము కూడా, అది ఎంత గొప్ప విషయమన్నది గ్రహించలేమని, నేను నిశ్చయంగా చెప్పగలను. ఆయన మృతులలోనుండి లేచాడు గనుక, మనము కూడా ఇదివరకే మృతులలోనుండి లేచియున్నాము, ఏలయనగా మనము ఆయనలో ఉన్నాము.

50 ఇప్పుడు గమనించండి. భూమిని అంధకారము కమ్మియుండగా, మరియు మొలకెత్తించడానికి s-u-n లేకుండ విత్తనాలు బ్రతుకలేని స్థితిలో ఉన్నాయి, మరియు భూమిని కటికచీకటి కమ్మియున్నది. మరియు ఇప్పుడు S-o-n లేచాడు, మరియు "ఆయన ఇక్కడ లేడు, ఆయన లేచియున్నాడు!" అనే వార్త దేశములకు, జనములకు ప్రాకియుండగా, ఈ వెలుగుచేత ఆ చీకటి అంతయు మటుమాయం చేయబడినది. ఎటువంటి ఒక——ఎటువంటి ఒక ప్రకటన! ఆయన తన వాక్యమును ఋజువు చేశాడు. అది సత్యమని, ఆయన ఋజువు చేశాడు, ఏలయనగా ఇప్పుడు ఆయన మరణమును, సమాధిని, మరియు పాతాళమును జయించాడు.

51 దయ్యముయొక్క త్రిత్వము: మరణము, పాతాళము, మరియు సమాధి; ఏలయనగా సాతానుడు మరణమునకు కర్తయైయున్నాడు, వాడు నరకమునకు మరియు సమాధికి అధికారము గలవాడైయున్నాడు. మరియు అది సాతానుడియొక్క త్రిత్వమైయున్నది, అది ఒక్క విషయమువలన కలిగినది, అది మరణమైయున్నది. మరణించినప్పుడు, మీరు సమాధిలోకి వెళ్తారు; మరియు మీరు ఒక పాపియైయుండుటను బట్టి, మీరు నరకమునకు వెళ్తారు. సాతానుడి త్రిత్వము, అదంతయు ఒక్కదానివలనైయున్నది, మరది మరణము వలనైయున్నది. ఇన్ని సంవత్సరాలుగా అదియే మానవుడిని బంధకములో పట్టియుంచినది.

52 కానీ ఇప్పుడు దేవునియొక్క అసలైన త్రిత్వము, అదేమిటనగా ఆయన ఒక్కడేయైయుండి, జీవమైయున్న క్రీస్తులో ప్రత్యక్షపరచబడి, మరియు ముద్రలు బ్రద్దలుచేసి శత్రువును జయించి, తిరిగి లేచిన, ఒక్క నిజమైన సజీవుడైన దేవుడైయున్నాడు. "నేను మృతుడనైతిని గాని, ఇదిగో నిరంతరము

సజీవుడనైయున్నాను, మరియు మరణముయొక్కయు పాతాళముయొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి.” దేవుడు, ఒక్కనిలో, మానవునిగా చేయబడి, మన మధ్య నివసించి, మరియు ప్రతీ శత్రువును జయించాడు. మరియు సాతానుడి త్రిత్వముపై జయము సాధించబడినదని, మరియు దేవునియొక్క త్రిత్వము తెలియజేయబడినదని ఋజువుచేశాడు, ఎందుకనగా జీవమును తిరిగి తీసుకొనివచ్చుటకు దేవుడు మాత్రమే శక్తిని కలిగియున్నాడు. ఆయనే ఆ ఇమ్మానుయేలుయైయున్నాడు. దేవుడు శరీరమందు ప్రత్యక్షపరచబడ్డాడు.

53 అక్కడ, మత్తయి 27వ అధ్యాయములో, “పరలోకమందును భూమిమీదను సర్వాధికారము నా చేతికి ఇవ్వబడినది. సర్వలోకమునకు నా సాక్షులుగా ఉండుటకు, నేను మిమ్మల్ని పంపుచున్నాను” అని ఆయన నొక్కి ఒక్కాణించడంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు. ఆయన మరణమును, సమాధిని, మరియు పాతాళమును జయించాడు. ఆయన దానిని చేయడం మాత్రమే కాదు గాని; మరియు పరలోకమందును భూమిమీదను సర్వాధికారముతో, విజయోత్సవముతో, బయటకు వచ్చాడు. తండ్రి ఏమయున్నాడో అదంతయు, పరిశుద్ధాత్మ ఏమైయున్నాడో అదంతయు, మరియు ఉన్న సమస్తమును, ఆయనలో ఉన్నవి. “పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇవ్వబడినది.” మిగతాదంతయు అధికారము లేనిదైయున్నది. ఆయన దానిని జయించాడు.

54 ఇప్పుడు! మరియు పిదప, అది మాత్రమే కాదు గాని, ఆయన తన శిష్యులకు, తనను నమ్మేవారికి మాటను పంపాడు. “భయపడకుడి, ఏలయనగా నేను మృతుడనైతిని గాని, నిరంతరము సజీవుడనైయున్నాను. మరియు నేను మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపుచెవులను కలిగియున్నాను; నేను ఇదివరకే వాటిని జయించాను. ఇక ఎంతమాత్రమూ భయపడకండి, ఏలయనగా ఆ మహిమగల సువార్త వెలుగు, భూమియందంతటా వ్యాపించినప్పుడు దేవునియొక్క ముందుగా నియమించబడి, ముందుగా నిర్ణయించబడిన ప్రతీ విత్తనము జీవములోనికి వస్తుంది. ప్రతీ కాలములోనూ, అది మొలకెత్తించడానికి దేవుడు నిర్ణయించిన పంటను అది తీసుకువస్తుంది.” ఆయన మృతులలోనుండి తిరిగి లేచాడు.

55 ఓ, అది ఎంత అద్భుతమైన విషయము కదా, “నేను సజీవుడనైయున్నాను, లేదా పురిగొల్పబడ్డాను.” ఆ పదమునకు, *పురిగొల్పబడుట* అనే ఆ పదమునకు, ఆ గ్రీకు పదమునకు ఏదైనా ఒకటి “చనిపోయిన తర్వాత జీవింపజేయబడుట” అని అర్థము.

56 ఎలాగంటే భూమిలోనికి వెళ్ళే ఒక——ఒక విత్తనమువలె ఉన్నది, అది, ఆ విత్తనములోని ప్రతీ అణువు తప్పక చనిపోవలసియున్నది. అది, ఆ విత్తనములోని ప్రతీ అణువు తప్పక కుళ్ళిపోవలసియున్నది. మరియు విత్తనములో ఉన్న, ప్రతీ జీవపు అణువు, తప్పక మరలా తిరిగి మొలకెత్తవలసియున్నది.

57 ఆయన “పురిగొల్పబడ్డాడు.” అది మాత్రమే కాదు. “నన్ను పురిగొల్పిన అదే జీవమును, నన్ను సమాధిలో నుండి బయటకు తీసిన అదే శక్తిని పంపుతాను, నేనుండు స్థలములో మీరును ఉండునట్లు, మిమ్మల్ని పురిగొల్పడానికి, నేను దానిని మీ మీదకు పంపుతాను.”

58 లూకా సువార్త, 24వ అధ్యాయం, 49వ వచనములో. ఆయన ఇట్లు చెప్పాడు, "ఇదిగో, తండ్రి వాగ్దానము చేసినది మీ మీదకి పంపుచున్నాను; అయితే మీరు పైనుండి శక్తి పొందువరకు యెరుషలేము పట్టణములో నిలిచియుండుడి, లేదా వేచియుండుడి." దానిలోనుండి వచ్చిన లాభములన్నిటినీ ఆయన తీసుకోవడం మాత్రమే కాదు గాని, ఆయన ఆ లాభములను పంచియున్నాడని చూపించుటకైయున్నది.

59 జగత్తుపునాది వేయబడకముందే దేవుడు ఎవరిని చూసి మరియు వారి పేర్లను జీవగ్రంథములో ఉంచాడో, అట్టి ముందుగా నిర్ణయించబడిన విత్తనమును విమోచించుటకు, లేదా జీవమునకు తీసుకొనివచ్చుటకు ఆయన వచ్చాడు. మరియు వారు ఇక్కడ భూమి మీద, ఒక్క నిరీక్షణయైనా లేకుండా ఉన్నారు; కేవలం ఒక ఆశీర్వాదముగా ఉండుటకు మాత్రమే కాదు గానీ, ముందుగా నిర్ణయించబడిన ప్రతీ విత్తనముతో ఆ ఆశీర్వాదమును పంచుకోవడానికి ఆయన వచ్చాడు. ఇప్పుడు, ఆ విత్తనము భూమి మీద లేనట్లైతే, అది జీవించలేదు. అది తప్పక భూమి మీద ఉండవలసియున్నది, మరియు అది మొలకెత్తడానికి కూడా సిద్ధంగా ఉండవలసియున్నది. అది ఎంతకాలము చీకటిలో పెట్టబడినా లెక్కలేదు, S-o-n దానిమీద ప్రకాశించినప్పుడు అది మొలకెత్తుతుంది. ఇప్పుడు గమనించండి, దానిని మనతో పంచుకోడానికి ఆయన వచ్చాడు.

60 సువార్త శుభవార్త అనుటలో ఎటువంటి ఆశ్చర్యము లేదు. స్వయంగా సువార్త అన్న పదముకే "శుభవార్త" అని అర్థము. శుభవార్త, ఏమిటి? ఒక వ్యక్తి మన కొరకు మరణించినట్లైతే, అది శుభవార్తయైయున్నది. క్రీస్తు జన్మించినట్లైతే, అది శుభవార్తయైయున్నది. అయితే ఇటువంటి ఒక వార్త ఎన్నడూ లేదు, "తాను నిరంతరము సజీవుడైయున్నాడు, మరియు తన చేతిలో, మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపుచెవులను కలిగియున్నాడు," అని వాగ్దానము చేసిన ఆయన, ఆ వాగ్దానమును ధృవీకరించాడు అని చెప్పే ఈ వార్త వంటి వార్త ముందెన్నడూ లేదు. అంధకారమంతా కుదిపివేయబడినది. ఇక ఎటువంటి అంధకారము కనబడుటలేదు, ఏలయనగా కుమారుడు సమాధిలోనుండి లేచాడు. "సరి, ఆయన వస్తాడు, లేదా బహుశా ఆయన రావచ్చును," అనేది ఏదీ లేదు. ఆయన ఇదివరకే వచ్చాడు, సువార్త, శుభవార్త అదేయైయున్నది!

61 గమనించండి, స్వయంగా, సువార్తయొక్క సందేశమే, ఆయన లేచాడని ప్రజలకు నిరూపించుటకైయున్నది. "నేను మృతులలోనుండి లేచియున్నానని, మరియు వారికి దీనిని ధృవీకరించడానికి, నేను వారిని కలసుకుంటానని వెళ్ళి నా శిష్యులకు తెలియజేయుడి." ఓ దేవా, ఈ అంత్యదినమున మరలా భూమియంతటా వెలుగు ఎలా ప్రకాశిస్తుందో కదా! "మరియు నేను నా శిష్యులకు ఋజువుచేస్తాను! వెళ్ళి, నేను మృతుడను కాదని మరియు నేను ఒక ఆచారము కాదని, అయితే నేను జీవించుచున్న క్రీస్తునైయున్నానని వారికి తెలియజేయుడి. నేను వారిని కలుసుకుంటాను. నేను మృతులలో నుండి లేచానన్న, ఈ వర్తమానమును నా శిష్యుల యొద్దకు తీసుకెళ్ళండి," సువార్త, శుభవార్త అదే.

"అది నిజమేనా?" అని మీరంటారు.

62 హెబ్రీ 13:8, "ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని" చెప్పినది. ఆయన ద్వారా లబ్ధిదారులమై, ఈ జీవితముయొక్క

లబ్ధిదారులమైన, మనము, ఇప్పుడు ఆయనయొక్క జీవము మనలో ఉన్నదని ఋజువుచేయవలసియున్నాము. అది ఎటువంటి జీవితమంటే, అటువంటి ఒక జీవితము ఎన్నడూ జీవించబడలేదు; ఆయన దేవుని కుమారుడైయున్నాడు. మరియు ఆయన మరణించాడు, మరియు అది దానిని మూసివేసినది; కానీ ఈస్టరు ఉదయాన్న, ఆయన మృతులలో నుండి తిరిగి లేచినప్పుడు, అప్పుడు మనము, ఆయన సేవకులుగా, సర్వలోకమునకు వెళ్ళి ఆయన జీవించుచున్నాడు అనే ఈ శుభవార్తను ప్రతీ వ్యక్తి యొద్దకు తీసుకెళ్ళాలని, ఆయన చేత ఆజ్ఞాపించబడ్డాము. మరియు మనము వట్టి వాక్యము ద్వారా మాత్రమే దానిని ఎలా చేయగలము? ఏలయనగా, "సువార్త వాక్యముచేత మాత్రము కాదు గాని, ఆయన సజీవుడైయున్నాడని ఋజువు చేయడానికి, శక్తితోనూ మరియు పరిశుద్ధాత్మ ప్రత్యక్షపరచబడుట ద్వారానూ వచ్చెనని," వ్రాయబడియున్నది.

63 ఇప్పుడు, "మరొక సువార్త తట్టుకు మీరు తిరిగిపోవుటవలన నాకు ఆశ్చర్యమగుచున్నది," అని పౌలు ఆ గుంపులలో ఒకదానితో మాట్లాడినట్లుగా, వేరొక సువార్త ఉన్నట్లైతే, మరి వేరొక సువార్త లేదు, అయితే అది ఆ శుభవార్త నుండి, ఒక సంఘశాఖ పరమైన భూటకము వైపుకు త్రిప్పుచున్న, ఒక కల్పితమైన సువార్తయైయున్నది.

64 "మరియు నేను జీవించున్నాను గనుక, మీరును జీవింతురు. మరియు నేను మీలో జీవిస్తాను, మరియు నేను చేయు క్రియలు," యోహాను 14:12, "నేను చేయు క్రియలే మీలో నన్ను గుర్తింపజేస్తాయి." ఎటువంటి ఒక సందేశము! మనము మతశాస్త్రముతో నిండిన చీకటి ప్రపంచమును కలిగియుండుటలో ఆశ్చర్యమేమీ లేదు, అయితే సాయంకాల సమయమున మరలా వెలుగు కలుగుతుంది. అస్తమయకాలమున ఒక పునరుత్థానము ఉంటుంది. సాయంకాల సమయమున వెలుగు కలుగుతుంది.

65 ఇప్పుడు, "ఆయన మృతులలో నుండి లేచాడు," అని పంపబడిన ఆ సందేశములోని అసలైన సారం ఏమిటంటే, ఆయన ద్వారా లబ్ధిదారులమైన మనము, ఆయనతో పునరుత్థానమును పంచుకున్న మనము, దీనినుండి ఉపకారములు పొందుచూ, ఆయన జీవించుచ్చున్నాడని లోకమునకు ఋజువు చేయుటయైయున్నది. వట్టి మాటవలన మనము దానిని చేయలేము. ఏదో ఒక మనుష్య ఆచారము ద్వారా దానిని చేయలేము. మనము సరిగ్గా దేనివైపు చూపిస్తున్నామో మనము దానిని మాత్రమే ప్రతిబింబిస్తాము.

66 ఈనాడు మనలో చాలామంది ప్రజలను క్రీస్తునొద్దకు తీసుకురావడంలేదని నేను భయపడుతున్నాను. మనం వారిని ఒక సంఘానికి తీసుకువస్తున్నాము, ఒక మతశాస్త్రమునొద్దకు తీసుకువస్తున్నాము. కానీ మనం వారిని క్రీస్తునొద్దకు తీసుకురావలసియున్నది. ఆయన ఒక్కడు మాత్రమే, ఆయన ఒక్కడు మాత్రమే జీవముగలవాడై యున్నాడు. "కుమారుడిని కలిగియున్నవాడు జీవము గలవాడు."

67 మరియు ఒక చనిపోయిన వ్యక్తియొక్క జీవము నీలోకి పంపబడినట్లైతే, అతడు జీవించిన జీవితాన్నే నీవు జీవిస్తావు.

68 ఒక మనుష్యునియొక్క రక్తము ఒక ఫలానా రకమైయ్యుండి, మరియు మీరు ఒక మనుష్యునియొక్క రక్తమును తీసుకొని మరియు ఆ ఒకని రక్తమును మరొక రకమైన రక్తముగా మార్చినట్లైతే, అతడు ఖచ్చితంగా ఆ రకమైన రక్తమునే కలిగియుంటాడు.

69 మరియు నీలో ఉన్న ఆత్మ చనిపోయినదిగా ఎంచబడి, మరియు క్రీస్తులోనున్న జీవముచేత నీవు అభిషేకించబడి, అది నీ మీద ఉన్నట్లైతే! రోమీయులు 8:11 ఇట్లు చెప్పున్నది, "క్రీస్తును మృతులలో నుండి లేపిన ఆత్మ, మీలో నివసించినట్లైతే, అది మర్త్యమైన మీ శరీరమును కూడా పురిగొల్పుతుంది," అదే జీవము, అవే శక్తులు, ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, దేవునియొద్ద నుండి పొందిన, అవే ఆశీర్వాదములు ఉంటాయి. ఎవరి పేర్లుయైతే జగత్తుపునాది వేయబడకముందే గొర్రెపిల్ల జీవగ్రంథములో పెట్టబడ్డాయో, అట్టి దేవునిచేత ముందుగా ఎరుగబడిన విత్తనమైయున్న మిమ్మల్ని, ఆయన విమోచించాడు.

70 మరియు పునరుత్థానముయొక్క ఆ సువార్త వెలుగే, వాక్యముయొక్క ధృవీకరణైయున్నది! ఆయనే క్రీస్తని మనకు ఎలా తెలిసినది? ఎందుకనగా ఆయన దేని గురించి మాట్లాడినాడో ఆయన దానిని ఋజువు చేశాడు. ఈ ఘడియయొక్క వర్తమానము ఏదో నాకెలా తెలుస్తుంది? దేవుడు తాను వాగ్దానము చేసినదానిని ఋజువు చేస్తాడు, మరియు ఆయన దాని గురించి మాట్లాడుతాడు. పునరుత్థానములో మనము ఆయనతోపాటు లబ్ధిదారులమనుటకు, అదియే గుర్తింపైయున్నది. ఆయన దేని గురించి మాట్లాడినాడో ఆయన దానిని ఋజువు చేస్తాడు.

71 క్రీస్తులో ఆయన ఏమి చేస్తానని వాగ్దానము చేశాడో, పునరుత్థానమందు ఆయన దానిని ఋజువు చేశాడు. మోషే దినములలో ఆయన ఏమి చేస్తానని వాగ్దానము చేశాడో, ఆయన దానిని ఋజువు చేశాడు. హనోకు దినములలో ఆయన ఏమి వాగ్దానము చేశాడో, ఆయన దానిని ఋజువు చేశాడు. అపొస్తలుల దినములన్నిటిలో, ఆయన దానిని ఋజువు చేశాడు.

72 ఇప్పుడు ఈ దినమున, ఆయన ఏమి చెప్పాడో ఆయన దానిని ఋజువు చేస్తాడు, ఎందుకంటే ఎవరినైతే తిరిగి దేవునియొద్దకు విమోచించడానికి ఆయన వచ్చాడో అట్టి జీవగ్రంథములో సూచించబడిన ఆ విత్తనములో వారు భాగమైయున్నారు. ఓ, ఎటువంటి ఒక వర్తమానము!

73 ఈస్టరు ఉదయాన్న, ఆయన తిరిగిలేవడం మాత్రమే కాదు గాని, ఆయన ద్వారా లబ్ధిదారులైనవారు కూడా ఆయనతోపాటు తిరిగిలేచారు. ఆయన---క్రీస్తు సిలువ వేయబడుతున్నప్పుడు వారు ఆయనలో ఉన్నారు. ఆయనయొక్క పునరుత్థానములో వారు ఆయనలో ఉన్నారు. మనము ఆయనయొక్క లబ్ధిదారులమైయున్నాము, అంధకారములో మృతులమైన తర్వాత పురిగొల్పబడ్డాము.

74 సంఘాలు మరియు సంఘశాఖలు, మరియు మొదలగునవి, మనల్ని లాగినట్టి, ఆ అవిశ్వాసపు చీకటి ప్రపంచములో ఉండియున్నాము. మరియు "ఓ, మాకు దేవుడు కావాలి! దేవుని కొరకు మేము ఆకలి దప్పులు కలిగియున్నాము" అని ఏదో మనలో కేకవేస్తూ ఉన్నది. మనము మెథడిస్టులో, బ్యాప్టిస్టులో,

పెంతెకొస్తులో, ప్రెస్బిటేరియన్లలో, మరియు ఇంకా-ఏంటి అనేకమైనవాటిలో చేరాము, అయినప్పటికీ ఏదో తప్పున్నది, కేవలం అదేమిటన్నది మనమింకా కనుగొనలేకయున్నాము. మరియు మనం చీకటిలో తడవులాడుతుండగా, ఉన్నట్టుండి, దేవుని వాగ్దాన వాక్యముయొక్క కార్యరూపణగా ఆ గొప్ప పునరుత్థానము మన దగ్గరికి వచ్చినది.

75 ఆయన ఏ విధంగా దేవుని వాగ్దాన వాక్యముయొక్క కార్యరూపణయైయున్నాడో, అలాగేయైయున్నది. "నేను అతని ఆత్మను పాతాళములో విడిచిపెట్టను, నేను నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనియ్యను." ఆయన దానిని నెరవేర్చాడు, ఆయన గురించి వాగ్దానము చేయబడిన దేవునియొక్క ప్రతి మాటను నెరవేర్చాడు. ఈస్టరు ఉదయాన్న ఆయన తిరిగి లేచినప్పుడు ఆయన దానిని ఋజువు చేశాడు.

76 ఇప్పుడు, ఎవరైతే ఒకప్పుడు చీకటిలో తడువులాడుతూ, మరియు తాము ఈ రోజున పాదపరిచర్య చేయాలా, లేక తాము ఒక ప్రత్యేక దినమును ఆచరించాలా, లేక కొన్ని నిర్దిష్టమైన నియమాలను పాటించాలా అని ఆలోచిస్తూ ఉన్నారో, వారికి అవన్నీ గతించిపోయినవి. ఏలయనగా, మనుష్యుడు తయారుచేసిన ప్రతి మానవ-కల్పితమైన విషయమును, ప్రతి మానవ-కల్పిత హేతువును ఎదుర్కొన్న ఒక మహికరమైన పునరుత్థానము సంభవించినది.

77 ఆ సమయము వరకు కూడా, తన ప్రాణమును పెట్టి మరియు దానిని తిరిగి తీసుకోగల ఒక మనుష్యుడు, ఎన్నడూ లేడు. తిరిగిలేచుట ద్వారా ఆయన, వారు కలిగియున్న ఆ విజ్ఞానశాస్త్రపరమైన ఋజువు తప్పని నిరూపించాడు.

78 బైబిలు గ్రంథము అది అదే విధంగా ఉంది! అని చెప్తుండగా, "యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా లేడు," అని, "ఆయనయొక్క శక్తి అదే విధంగా లేదు," అని, "ఆయనయొక్క సువార్త అదే విధంగా లేదు," అని, వారు అన్నప్పుడు, దేవుడు ప్రతి సంఘశాఖను, ప్రతి మతాచారమును ఎదుర్కొన్నాడు, మరియు ఆయన వాగ్దానము చేసినట్లుగా తన ఆత్మతో కదలాడినాడు, మరియు ఆయన సజీవుడైయున్నాడని, మనకు ఋజువు చేశాడు.

79 మనము ఆయన పునరుత్థానముయొక్క లబ్ధిదారులమైయున్నాము, లోకములో, పాపములో మరియు అపరాధములలో చచ్చినవారమైయుండగా పురిగొల్పబడ్డాము. "ఆయనతో కూడా ఆయన మనల్ని పురిగొల్పియున్నాడు, ఆయనతో కూడా లేపియున్నాడు, ఇప్పుడు క్రీస్తుయేసునందు పరలోకస్థలములలో కూర్చుండబెట్టాడు." ఆయన- - -

80 ఆయనయొక్క ఆత్మ భూమి మీద మరలా ఆయనయొక్క అదే జీవమును తీసుకొనివస్తుంది. "క్రీస్తును లేపిన, దేవునియొక్క ఆత్మ," ఆ శరీరమును, ఆ అభిషేకించబడిన శరీరమును; ఆ శరీరమును దేవునియొక్క ఆత్మ ఎంతగా అభిషేకించాడంటే, ఆ విత్తనము భూమిలో పడినప్పుడు, ఆయన ఆయనను కేవలం అక్కడే ఉండనివ్వలేదు. లేదు. ఆయన ఆయనను పురిగొల్పి మరియు ఆయనను పైకి లేపాడు. "అదే ఆత్మ," అవే క్రియల ద్వారా, అదే శక్తి ద్వారా, అవే సూచనల ద్వారా, "మీలో ఉన్నయెడల, అది మిమ్మల్ని కూడా పైకి లేపుతుంది."

81 ఇక్కడ నేను మీ కొరకు ఒక చిన్న లేఖనమును చదువగోరుతున్నాను. నేనిక్కడ వ్రాసుకొనియున్న మరొక లేఖనము మీరు తీయాలని నేను కోరుతున్నాను. అది మీకు కొద్దిగా సహాయపడవచ్చును. అది లేవీయకాండములో ఉంటుంది, 23వ అధ్యాయం, 9 నుండి 11 వచనములు. జాగ్రత్తగా వినండి. ధర్మశాస్త్రములో, లేవీయకాండములోని ధర్మశాస్త్రములో, దేవుడు మోషేతో మాట్లాడుతున్నాడు. వినండి. ఇప్పుడు ఇవన్నీ కూడా సాదృశ్యములైయున్నవి, మరియు ఈ సాదృశ్యములోనికి వెళ్ళడానికి మనమిక్కడ కొన్ని క్షణములు ఆగుతాము.

*మరియు* ***యెహోవా*** *మోషేకు, ఈలాగు సెలవిచ్చెను,*

*నీవు ఇశ్రాయేలీయులతో మాట్లాడి, మరియు ఇట్లు చెప్పుము, మీరు...నేను మీకిచ్చుచున్న దేశమునకు మీరు వచ్చినప్పుడు,...*

82 "నేను మీకిచ్చినట్టి స్థలమునకు, స్థానమునకు, వచ్చినప్పుడు. ఇప్పుడు నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లు చెప్పుము, అదేమిటనగా నేను మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్తానని మీకు వాగ్దానము చేశానో అట్టి ఈ నిర్దిష్ట స్థలమునకు మీరు వచ్చినప్పుడు, మీరు ఈ దేశములోనికి వచ్చినప్పుడు." ఇప్పుడు ఆత్మసంబంధమైన దానికి పోలికగా, ఇక్కడ ప్రకృతిసంబంధముగా చెప్పబడుచున్నది.

*...దాని పంటను కోయునప్పుడు (దాని గురించి నేను మీకు చెప్పినదానిని మీరు పొందుకొనియున్నారు), అప్పుడు మీరు మీ మొదటి పంటలో ఒక పనను యాజకుని యొద్దకు తేవలెను:*

***యెహోవా*** *మిమ్మును అంగీకరించునట్లు, అతడు ఆయన సన్నిధిని ఆ పనను అల్లాడింపవలెను: విశ్రాంతి దినమునకు మరుదినమున యాజకుడు దానిని అల్లాడింపవలెను.*

83 ఏ పరిశుద్ధ ఆచారమైనా ఉన్నదంటే, అది సబ్బాతు దినమున రావలసియున్నది, మరది వారములో ఏడవ రోజుయైయున్నది, అనగా శనివారమైయున్నది. కానీ ఈ జ్ఞాపకార్థములో, అది వారములోని మొదటి దినమున అల్లాడించబడాలన్నది, మీరు గమనించారా?

84 "ఆ పన, మరది మీరు నాటినదానిలో నుండి వచ్చిన మొదటి విత్తనమైయున్నది, అది పైకి ఎదిగి పరిపక్వమైనప్పుడు, మీరు ఈ పనను కోసి మరియు దానిని యాజకుని దగ్గరకు తీసుకెళ్ళవలెను. మరియు అతడు దానిని తీసుకొని మరియు మీరు అంగీకరించబడుటకు, మీరు అంగీకరించబడ్డారనుటకు, యెహోవా సన్నిధిని ఆ పనను అల్లాడించవలెను. మీరు మీ పనతో వస్తారు, మరియు అతడు యెహోవా సన్నిధిని దానిని అల్లాడించవలసియున్నాడు, ఆ..."

85 ఏడవ దినముయైన, సబ్బాతు దినమున కాదు; కానీ మొదటి దినమునైయున్నది, మనము దానిని ఆదివారము అని అంటాము, S-u-n-d-a-y.

86 అవును, అది ఒక—ఒక రోమన్ పదమైయున్నది, మరి వారు సూర్య దేవుని కొరకు దానికి సన్ డే అని పేరుపెట్టారు. కానీ అది ఏ విధంగా మార్చబడిందో కదా!

87 అది ఇక ఎంతమాత్రము s-u-n కాదు. అది S-o-n d-a-y అయ్యున్నది, కుమారుని దినమైయున్నది, ఆ గోధుమ గింజ (దేవునియొక్క మృతులలో నుండి లేచిన మొదటివాడు) మనము ఆయనయొక్క విత్తనమైయున్నామని, సంఘసమాజము యెదుట అల్లాడించబడవలసిన దినమైయున్నది; మరియు వారములోని మొదటి దినమున అల్లాండించబడినది, నిద్రించినవారిలో లేచిన మొదటి విత్తనమైయున్నది. ఆదివారమున, ఆయన తిరిగి లేచాడు. వీడ్కోలు-చెప్పి, మరియు ప్రజల యెదుట, ఆరోహణమయ్యాడు.

88 గమనించండి, మృతులలో నుండి మొట్టమొదట లేచిన దేవునియొక్క గోధుమ గింజ ఆయనే, దేవునియొక్క మొదటి గోధుమ గింజ. దేవునియొక్క పురిగొలిపే శక్తి ద్వారా, దేవుడు ఆయన ప్రాణమును పురిగొల్పినాడు, మృతులలో నుండి ఆయనను తిరిగిలేపాడు, మరియు ఆయన నిద్రించినవారిలో ప్రధమ ఫలమైయున్నాడు, ఆ ప్రధమఫలమైయున్నాడు. ఆయనే ఆ పనయైయున్నాడు.

89 అందువల్లనే వారు ఆ పనను అల్లాడించవలసియున్నది, ఏలయనగా మొట్టమొదట పరిపక్వము చెందినది అదేయైయున్నది. మరియు ఆ మిగతావి కూడా వస్తాయి అని నమ్ముతూ, అది దేవునికి కృతజ్ఞతార్పణకు జ్ఞాపకార్థముగా అల్లాడించబడినది. అది ఒక సాదృశ్యమైయున్నది.

90 మరియు, ఈనాడు, దేవునిలో ఉండుటకు, ఆయన పూర్తి పరిపక్వతలోనికి వచ్చిన మొట్టమొదటి దేవుని కుమారుడైయున్నాడు గనుక, ఆయన భూమినుండి పైకి తీయబడి మరియు ప్రజలమీద అల్లాడించబడినాడు. ఓ, ఎటువంటి ఒక మహిమకరమైన పాఠము! పురిగొల్పే శక్తి ద్వారా, మొదటివాడు! మరి, ఆయన——ఆయన సాదృశ్యముగా చూపబడినా కూడా; మరి మనం తర్వాత చూడబోతున్నట్లు, ఆయన అనేకసార్లు, సాదృశ్యంగా చూపబడినాడు. కానీ ఇదైతే నిజంగా ఆ నిద్రించినవారిలో ప్రధమ ఫలము గురించైయున్నది. జీవమునకు వాగ్దానం కలిగియున్న వాగ్దానపు విత్తనముపై ఆయన అల్లాడించబడ్డాడు.

91 పెంతెకొస్తు దినమున ఆయన అల్లాడించబడ్డాడు, “వేగముగా వీచు బలమైన గాలివంటి ఒక ధ్వని పరలోకము నుండి వచ్చినప్పుడు,” మరి ప్రజల మీద అల్లాడించబడ్డాడు, ఆ పెంతెకొస్తు వద్దనున్న ఆ పెంతెకొస్తు ప్రజలు, ఆశీర్వాదము రావడం కొరకు కనిపెడుతూ ఉన్నారు.

92 మరియు అంత్య దినమున, మరలా అల్లాడించబడనైయున్నాడని, మనము గ్రహిస్తున్నాము, లూకా 17:30 ప్రకారంగా, మరలా కుమారుని దినములో, “మనుష్య కు-మా-రు-డు ప్రత్యక్షపరచబడు దినమునైయున్నది,” లేదా మరలా ప్రజల మీద అల్లాడించబడునప్పుడై యున్నది.

93 ఇప్పుడు, మనుష్యకుమారుడు ఎవరు? “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై, మన మధ్య నివసించెను.” మరియు దేవుని వాక్యము ద్వారా, సూచకక్రియల ద్వారా, అద్భుతముల ద్వారా మనము కలిగియున్న ఉపదేశమంతటినీ, మరియు దేవుని వాక్యముయొక్క నిర్ధారణను మనము కలిగియుండగా, ఇక్కడ మనమిప్పుడే దేనినుండైతే చదివామో, అట్టి ఈ——ఈ లూకా సువార్తలో, లేదా లూకా 17వ అధ్యాయము 30వ

వచనములో; మరియు మలాకీ 4 లో, మరియు మనము ఎరిగియున్న వివిధములైన లేఖనములలో మనమిట్లు చూస్తున్నాము, అదేమిటంటే ఈనాడు వాక్యము మరలా ప్రజల పైన అల్లాడించబడినది, మనుష్యునియొక్క మృతమైన ఆచారములు చచ్చిపోయియున్నవి, మరియు దేవుని కుమారుడు పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో మరలా మన మధ్య సజీవుడిగా ఉన్నాడు, మరియు మనకు జీవమును ఇస్తున్నాడు.

94 ప్రవక్తలు, మరియు మొదలగువారందరిలో, తిరిగి లేచిన మొదటివాడు క్రీస్తేయున్నాడు; మరది అనేక స్థలములలో సాదృశ్యముగా చూపించబడినది, నిద్రించినవారిలో ఆయనే ప్రథమ ఫలమైయున్నాడు. అలాగే వధువులో, క్రీస్తుయొక్క రాకడలో, సంఘము నుండి బయటకు వచ్చుటలో, ఈ అంత్యదినములలో మరలా ఒక పన అల్లాడించబడవలసి యున్నది. ఓ, మై!

95 పన అల్లాడించబడుట! ఆ పన ఏమిటి? పరిపక్వము చెందిన మొదటిదైయున్నది, అది ఒక గోధుమ అని ఋజువు చేయబడిన మొదటిదైయున్నది, అది ఒక పన అని ఋజువు చేయబడినదైయున్నది.

96 హల్లెలూయా! నేను దేని గురించి మాట్లాడుతున్నానో మీరు చూస్తున్నారని నేను నిశ్చయంగా చెప్పగలను. అది ప్రజల మీద అల్లాడించబడినది. మరియు వధువు కాలము కొరకు, అంధకార సంఘశాఖపరమైన వాటినుండి ఒక పునరుత్థానము కొరకు, మొట్టమొదట పైకి వచ్చేది, ఒక వర్తమానమైయుంటుంది, అది వాక్యముయొక్క సంపూర్ణ పరిపక్వత దానియొక్క సంపూర్ణ శక్తిలో మరలా తిరిగివచ్చి, మరియు ఆయన ఆ వెనుక చేసిన అవే సూచకక్రియలు మరియు అద్భుతముల ద్వారా, ప్రజలపై అల్లాడించబడుచున్నది అనే వర్తమానమైయున్నది.

97 "నేను జీవించుచున్నాను గనుక, మీరును జీవింతురు," తన భార్యతో మాట్లాడుచున్నాడు. "నేను జీవించుచున్నాను గనుక, మీరును జీవింతురు." అది ఎటువంటి ఒక పునరుత్థానమైయున్నది కదా! మరియు దేవునియొక్క పురిగొల్పే శక్తి ద్వారా, మృతులలోనుండి పురిగొల్పబడి, "క్రీస్తుయేసునందు జీవింపజేయబడే" ఈ పునరుత్థానము, ఎటువంటిది కదా!

98 ఆయన వారికి అల్లాడించబడ్డాడు. వాక్యము, మరి అది ఆయనేయైయున్నాడు, ఆ పెంతెకొస్తు దినమున అక్కడ వారికి అల్లాడించబడ్డాడు, వాక్యము ప్రత్యక్షపరచబడినది. ఇప్పుడు, మరియు నేను చెప్తున్నట్లుగా, అది అంత్యదినములో మరలా అల్లాడించబడవలసి యున్నది. ఇప్పుడు, ఉదాహరణకు...

99 "సరి, ఇప్పుడు, సహోదరుడా బ్రెన్హామ్, ఒక్క నిమిషం ఆగుము. నాకు ఒక సంఘము తెలుసు మరది..." అని మీరంటారు, మంచిది, నాకు కూడా, తెలుసు. చూశారా?

100 అయితే ఇప్పుడు, ఉదాహరణకు, ఒకవేళ—ఒకవేళ ఈ మధ్యాహ్నము మనం తిరిగి టూసాన్ కు వెళ్ళబోతున్నట్లైతే ఏమిటి, ఇప్పుడు, మరియు మనలో ప్రతియొక్కరము...అత్యంత క్రొత్తదైన, ఒక—ఒక పెద్ద కాడిలాక్ కారులో వెళ్ళబోతున్నట్లైతే ఏమిటి? మరియు ఆ సీట్లన్నీ జింక చర్మముతో, అత్యంత

మెత్తని తోలుతో చేయబడినవి, కూర్చోడానికి సౌకర్యంగా మరియు మెత్తగా ఉన్నాయి; మరియు అడుగు భాగమున ఉన్నివంటి పదార్థము అమర్చబడినది; మరియు స్టీరింగ్ చక్రము నికిల్ లోహముతో పూతవేయబడినది మరియు దాని మీద మొత్తం వజ్రపు పోగుల అలంకరణ ఉన్నది; మరియు ఆ ఇంజను ఖచ్చితంగా సరియైన ఇంజనే అని యాంత్రికంగా పరీక్ష చేయబడి ఋజువు చేయబడినది; మరియు ఆ చక్రములన్నీ...బేరింగులతో అమర్చబడి మరియు వాటికి నునుపైన నూనె పూయబడినది; మరియు ఆ టైర్లు పంక్చరు-కానట్టివి మరియు పేలిపోనట్టివైయున్నవి; మరియు విజ్ఞానశాస్త్రపరంగా అంతా పరీక్షించబడినది.

101 తయారుచేయబడే వరుసనుండి అవి పూర్తిచేయబడి, ఆ రెండూ పంపబడినవి, మరియు ఆ రెండూ కూడా ఇంధనముతో నింపబడినవి. అదే నడిపించే శక్తియైయున్నది, ఆ ఇంధనము, ఎందుకనగా దానిలోనే ఆక్టేన్ ఉంటుంది. అయితే ఇప్పుడు మీరు వాటిని నడిపించడం మొదలుపెట్టబోతున్నప్పుడు, చూడటానికి ఆ రెండూ సరిగ్గా ఒకే విధంగా ఉన్నాగాని, వాటిలో ఒకటి ఎటువంటి నిప్పు రవ్వను, ఎటువంటి మండే శక్తిని కలిగిలేదు.

102 “మంచిది,” మీరు ఇట్లంటారు, “సహోదరుడా బ్రెన్హామ్ శక్తి అనేది ఇంధనములోనే ఉంటుంది.” అయితే ఆ ఇంధనములో ఎంత శక్తి ఉన్నా నేను లెక్కచేయను; ఆ శక్తిని ప్రత్యక్షపరచాడనికి అక్కడ నిప్పురవ్వ లేనట్లైతే, అది ఇంధనమేనని నిర్ధారించడానికి అక్కడ ఒక శక్తి లేనట్లైతే, అందులో నీరు పోసినా ఒకటే. అప్పటివరకు...

103 వేదపండితులు ఎంత గొప్పగా చెప్పుకున్నా గాని, మీరు మీ సంఘమును ఎంత బాగా ఏర్పాటు చేసుకున్నాగాని, మీరు ఎంత విద్యనభ్యసించినా గాని, ఎంతగా బైబిలువలె ఉన్నా గాని; ఆ అల్లాడించబడే పన, ఆ పరిశుద్ధాత్మ ఆ వాక్యమును పురిగొల్పడానికి ఆ వ్యక్తి మీదకు వచ్చేవరకు అంతే! ఆ ఇంధనము వాక్యమునకు గురుతుగా ఉన్నది. అది సత్యమైయున్నది; కానీ, ఆత్మ లేకుండా, అది కదలనే కదలదు.

104 మనము యాంత్రికపరమైనదాని మీద చాలా ఎక్కువ శ్రద్ధను పెట్టి మరియు క్రియాశీలకమైనదాని మీద అసలు ఎంతమాత్రమూ శ్రద్ధ చూపలేదు. కార్యరూపణదాల్చేటట్లు చేయడానికి మరియు ఇది ఇంధనమేనని ఋజువు చేయడానికి, దేవునియొక్క క్రియాశీలకమైన శక్తి అవసరమవుతుంది, సంఘము మీదకు యేసుక్రీస్తు యొక్క పునరుత్థానపు శక్తి రావడం అవసరమవుతుంది. అది ఒక ఇంధనపు డబ్బాలోనే ఉండవచ్చును; మరైనను అది నీళ్ళైయుండవచ్చును, చూశారా. అయితే దానికి ఉన్న ఒకే ఒక్క ఋజువు ఏమిటంటే, ఈ జీవమును దాని మీద పెట్టడమే, మరియు అది ఇంధనమా కాదా అన్నది అది ఋజువు చేస్తుంది.

105 మరియు మీరు పరిశుద్ధాత్మను ఒక సంఘశాఖలో పెట్టడానికి ప్రయత్నించినప్పుడు, మీరు ఎటువంటిదానిని ప్రయత్నిస్తున్నారంటే... అది ముందుకు కదలకుండా కొట్టుకుంటున్న శబ్దమును చేస్తుంది; అది మొత్తం మసితో నిండిపోవునట్లు చేయడంవలన, మీరు మీ ఇంజన్ ను పాడుచేసుకుంటారు.

106 కానీ, ఓ, పదివేల ఆక్టేన్ శక్తి ఉన్నందుకు నేను ఆనందిస్తున్నాను, దేవునియొక్క వాక్యము ఉండి మరియు దానిని వెలిగించుటకు పరిశుద్ధాత్మ ఉన్నందుకు ఆనందిస్తున్నాను, మరియు ఒక పురుషుని జీవితములోనికి, లేదా ఒక స్త్రీ జీవితములోనికి, లేదా ఒక సంఘములోనికి దేవునియొక్క శక్తిని పునరుద్ధరించడానికి అది ఉన్నందుకు నేను ఆనందిస్తున్నాను. తిరిగి వచ్చి, పెంతెకోస్తు దినమున ప్రజలపై అల్లాడించబడిన పరిశుద్ధాత్మయొక్క క్రియాశీలక శక్తి ద్వారా అది ఆ రోడ్డు మీద ఆ క్యాడలాక్ కారును ముందుకు నెట్టినది, తద్వారా ఆయనను నిన్నా, నేడు, మరియు నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నవాడిగా చేసినది.

107 ప్రవక్తలందరిలో నుండి ఆ మొదటి పన పైకి వచ్చినది, మరి ఆయన దేవుని కుమారుడైయున్నాడు, ప్రవక్తలందరికి రాజైయున్నాడు.

108 ఎన్నో సంఘాలు, సంఘాలు, వధువులు, వధువులు, సంఘాలు, వధువులు, వధువులు ఉండియున్నవి.

109 కానీ ఒక్కామె రావలసియున్నది! హల్లెలూయా! ఒక నిజమైన వధువు రావలసియున్నది! యాంత్రికమైనదానిని మాత్రమే కాదు గానీ, దానియొక్క క్రియాశీలకమైనదానిని కూడా కలిగియున్న ఒక్కామె రావలసియున్నది, అది ఆ సంఘమును జీవింపజేస్తుంది, ఆయనయొక్క పునరుత్థానపు శక్తిలో కదిలింపజేస్తుంది. మనము అటువంటి ఒక స్థానమునకు వచ్చేవరకు, ఆ స్థితిని కనుగొనేవరకు, చక్రముయొక్క హబ్బులకు పూతపూయడంవలన ఏమి మేలు కలుగుతుంది? దానిలో క్రియాశీలకమైనదే లేనప్పుడు, దానిని రూపు దిద్దడంవలన లేదా దానికి కోటింగ్ చేపించడంవలన ఏమి మేలు కలుగుతుంది? యాంత్రికపరమైనవి సరిగ్గా ఉన్నాయని ఎంతగా ఋజువు చేయబడినా గానీ, దానిని పనిచేసేటట్లు చేయడానికి క్రియాశీలకమైనది తప్పక ఉండవలసియున్నది.

110 దానినే ఆయన ఋజువు చేశాడు! హల్లెలూయా! ఈస్టరు దానినే ఋజువు చేసినది. ఆయన వాక్యము మాత్రమే కాదు గానీ, స్వయంగా ఆయనే దేవుడైయున్నాడు, వాక్యములో ఉన్న, ఆ క్రియాశీలకమైనదైయున్నాడు. అదియే (చల్లబడిపోయి, గట్టిబడిపోయి, మరియు మృతమైనదై, సమాధిలో ఉన్న) యేసుక్రీస్తు యొక్క శరీరమును జీవములోనికి కుదపబడి మరియు తిరిగిలేచి, ఆ బండను దొర్లించేలా చేసినది. "మృతుడనైతిని గాని," ఎంతగా అంటే ఆయన మరణించాడని సూర్యుడు చెప్పాడు, ఆయన మరణించాడని చంద్రుడు చెప్పాడు, ఆయన మరణించాడని నక్షత్రములు చెప్పినవి. సృష్టంతయు ఆయన మరణించాడని చెప్పినది. మరియు ఇప్పుడు ఆయన మరలా సజీవుడైయున్నాడని సర్వలోకము గుర్తించవలసియున్నది. ఆయన యాంత్రికపరమైనది, అనగా దేవునియొక్క వాక్యము మాత్రమే కాదు గానీ, దానిని ఋజువు చేయడానికి ఆయన క్రియాశీలకమైనదియై యున్నాడు.

111 మరియు ఆయన, పెండ్లికుమారుడై యుండుటనుబట్టి, వధువు కూడా అలాగే రావలసియున్నది, ఎందుకనగా ఆమె ఆయనలో భాగమైయున్నది. మరియు అది ఇతరులెవరైనా వధువు గురించి పలికినట్టి ప్రత్యక్షతలు నెరవేర్పయ్యే కార్యరూపణ మాత్రమే అవుతుంది; అది కార్యరూపణ మాత్రమే చేయగలుగుతుంది. అది గనుక పెండ్లి కుమారునికి భిన్నముగా ఏదైనా చేసినట్లైతే, అది వధువు కాదు. ఎందుకనగా, ఆమె ఆయన మాంసములో మాంసము, ఆయన

ఎముకలో ఎముక; ఆయన జీవములో జీవము, ఆయన శక్తిలో శక్తియైయున్నది! ఆమెయే ఆయనయైయున్నది! పురుషుడు మరియు స్త్రీ ఒక్కటైయున్నట్లే ఉన్నది, మరియు స్త్రీ అతని ప్రక్కలోనుండి తీయబడినది, ఆమె అతని నుండి, ఒక ఆత్మను, ఒక స్త్రీతత్వపు ఆత్మను పొందుకున్నది, అతని ప్రక్కనుండి మాంసము తీసుకోబడినది, యాంత్రికమైనదిగా మరియు క్రియాశీలకమైనదిగా తయారై, భార్యను కలుగజేసినది. అతని ఆత్మ మరియు అతని శరీరము, అవి కలుపబడి, యాంత్రికమైనదిగా మరియు క్రియాశీలకమైనదిగా ఉన్నాయి. సంఘము లేదా ప్రజలు ఆ స్థితికి వచ్చేవరకు...

112 ఈ ఈస్టరు కుందేళ్ళు, మరియు సంబరాలు, మరియు పెద్ద సంఘభవనాలు, మరియు అలంకరణలు, నశించిపోతాయి మరియు గతించిపోతాయి.

113 ఆ సంఘము క్రియాశీలకమైనదిగా మరియు యాంత్రికమైనదానిగా మారేంతవరకు అంతే; మరియు ఆయన చేసినట్టి క్రియలను చేయడానికి, ఆయనను కదిలించిన, దేవునియొక్క ఆత్మను కలిగియుండేంతవరకు అంతే! ఆయన పదహారు సిలిండర్లను మండిస్తే, వధువు కూడా అలాగే చేస్తుంది. ఆమేన్! ఏలయనగా, యోహాను 14:12 లో, ఆయన ఇట్లు చెప్పాడు, "నేను చేయు క్రియలు, నాయందు విశ్వాసముంచువాడును చేయును. నేను అతనికి, అతనియొక్క యాంత్రికమైనదానిలోకి నాయొక్క క్రియాశీలకమైన శక్తిని పంపుతాను, అది లోకము దానిని ఎదుర్కొని తట్టుకోలేనట్లుగా ఉంటుంది; మరియు అంత్యదినమున నేను అతడిని మరలా లేపుతాను." మరదే ఈస్టరు సందేశమైయున్నది, యాంత్రికమైనది మరియు క్రియాశీలకమైనది, కలవడమేయైయున్నది! క్రియాశీలకమైనది లేకుండా యాంత్రికమైనది, ఏ మేలు చేయదు; యాంత్రికమైనది లేకుండా, క్రియాశీలకమైనది కూడా అంతే.

114 మీరు కేకలువేసి మరియు అరిచి, మరియు పైకి-క్రిందకి ఎగిరి, మీకు కావలసినదంతా చేయవచ్చును, కానీ పిదప ఈ వాక్యమును నిరాకరిస్తే, అది ఏ మేలు చేయదు. మీరు కేవలం ఆ పిస్టన్ల చుట్టూ ఏదో చేస్తున్నారంతే...దానిని మండించడానికి నిప్పురవ్వను కలిగియున్నారు గానీ, దానిని మండించడానికి అవసరమైన ఇంధనమును కలిగిలేనట్లుగా ఉంటుంది.

115 అవి రెండూ కలసినప్పుడు మాత్రమే అది పని చేస్తుంది. ఆమేన్! కాబట్టి, ఒకటి కదులకుండా అలాగే ఉంటుంది, మరియు మరొకటి ముందుకు వెళ్తుంది. దానిలోని విషయము అది మాత్రమేయైయున్నది. మరైనను, చూడటానికి అవి రెండూ ఒకే విధంగా ఉండవచ్చును, అవి రెండూ సంఘములని చెప్పుకోవచ్చును, రెండూ వధువని చెప్పుకోవచ్చును. కానీ ఒకటి యాంత్రికమైనదానిని మరియు క్రియాశీలకమైనదానిని కలిగియుంటుంది, అది ఆయన ఏది సత్యమని చెప్పాడో, దానిని నెరవేర్చుతుంది.

116 యాంత్రికమైనది ఎంత మంచిగా ఉన్నను, క్రియాశీలకమైనది వచ్చేవరకు, అది అస్సలు కదలదు. ఆ క్రియాశీలకమైనది వచ్చినప్పుడు, అది ఆ మంటను ఇంధనములో ఉన్న ఆ ఆక్టేన్ తో అనుసంధానం అయ్యేటట్లు చేస్తుంది. మరియు అది ప్రేలినప్పుడు, అది ఇంధనమును మండిస్తుంది, మరియు ఆ ఇంధనము మండటం అనేదే ప్రతీ చలనమును కలుగజేస్తుంది, ప్రతీ కదలికను కలుగజేస్తుంది, ఏలయనగా ఆయన నిన్నా, నేడు, మరియు

నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. అదే పునరుత్థానమైయున్నది. అదే దేవునియొక్క నిజమైన శక్తియైయున్నది, యాంత్రికమైనది క్రియాశీలకమైనదానిని కలిగియుండుట. గమనించండి, "పురిగొల్పేది ఆత్మయైయున్నది." మండించేది ఆ నిప్పురవ్వయైయున్నది. మండించేది ఇంధనము కాదు; ఇంధనమును మండించేది ఆ నిప్పురవ్వయైయున్నది. చూశారా?

117 "నన్ను కలిగిలేకుండా మీరు ఏమియు చేయలేరు; కానీ నన్ను కలిగియుండి మీరు సమస్తమును చేయగలరు." ఆయన వాక్యమైయ్యుండగా, అది తండ్రియే జీవించడమైయున్నది. "తండ్రి నన్ను పంపిన లాగున, నేను మిమ్మల్ని పంపుచున్నాను. తండ్రి నన్ను మండించి మరియు ప్రతిదానిగుండా నన్ను పంపియుండగా, దేవునికి ఇష్టమైనదానిని మాత్రమే నేను చేస్తాను. ఇప్పుడు, ఆయన నన్ను పంపినలాగున, అదే యాంత్రికమైనవాటితో నేను మిమ్మల్ని పంపుచున్నాను, మరియు దానిని పనిచేయునట్లు చేయడానికి అదే క్రియాశీలకమైనది అవసరమవుతుంది. మరియు యాంత్రికమైనవి కలిగియున్నామని చెప్తున్నవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి. క్రియాశీలకమైనది దాని స్థానమును అది తీసుకుంటుంది."

118 పౌలు ఇట్లు చెప్పాడు, "సువార్త మనయొద్దకు వాక్యముచేత మాత్రము కాదు గాని," అనగా ఇంధనముచేత మాత్రము కాదు గాని, దానిని కదిలించడానికి, "నిప్పురవ్వతో కూడా వచ్చినది." విషయం అదేయైయున్నది. అది ఆ విధంగానే మనయొద్దకు వచ్చినది.

119 నిజమైన విశ్వాసిని నిత్యజీవమునకు పురిగొల్పినది, అది ఆయనను లేపిన, అదే ఆత్మయైయున్నది. ఇప్పుడు గుర్తుంచుకోండి, సమర్థవంతంగా---ఇప్పుడు గమనించండి, మనం మన సమయమును దాటిపోతున్నాము. గమనించండి, "అదే ఆత్మ," ఇప్పుడు, రోమా 8:1. ఇప్పుడు మనం ఒకసారి మరలా దానిని చదువుదాము, రోమా 8:1 లో యైయున్నది, మరియు అది ఏమి చెప్తుందో మనం చూద్దాము. మంచిది. మరియు రోమాలో అది కాదు---నా ఉద్దేశ్యమేమిటనగా, అది 8:11 అయ్యున్నది, నన్ను మన్నించండి.

120 రోమాలో 8:11, "అయితే *నివసించినట్లైతే*---" సమస్య అక్కడే ఉన్నది. ఆయన చెప్పినదానిలో అసలు విషయం అక్కడే ఉంది.

> *అయితే మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ* (అనగా దేవుడు, పరిశుద్ధాత్మ) *మీలో నివసించినట్లైతే,*---

121 ఇప్పుడు, విషయం అదేయైయున్నది, "పెండ్లికుమారుని ఆత్మ పెండ్లికుమార్తెలో నివసించినట్లైతే!"

122 దేవుడు ఆయనయొక్క మొదటి పెండ్లికుమారుడిని కలుగజేసినప్పుడు, ఆయన మొదట పెండ్లికుమారుడిని కలుగజేసాడు, మరియు అతడు ఆత్మయందు, పురుషునిగాను మరియు స్త్రీగాను ఉన్నాడు; అతడిని పదార్థముగా చేయడానికి, అతడిని నేలమట్టితో నిర్మించాడు. మరియు గమనించండి, ఆయన ఆదాము నుండి హవ్వను తయారుచేసినప్పుడు, ఆయన మరొక మట్టి ముద్దను తీసుకోలేదు, ఆయన అదే మట్టిముద్ద నుండి తీసుకున్నాడు; అదే వాక్యమైయున్నది, ఏలయనగా ఆదాము ఒక పలుకబడిన మాటయైయున్నాడు.

చూశారా? ఆయన అతనిలోనుండి తీశాడు, మరియు పిదప తీశాడు... అతడు పురుషత్వపు ఆత్మను మరియు స్త్రీతత్వపు ఆత్మను కలిగియున్నాడు. మరియు ఆయన ఆదాములోనుండి స్త్రీతత్వపు ఆత్మను తీసి, మరియు దానిని హవ్వలో పెట్టాడు; కావున అది ఇంకను ఆదాము ఆత్మలో భాగమైయున్నది, అది ఆదాముయొక్క శరీరమైయున్నది. పిదప, క్రియాశీలకమైనదియైన, ఆదాముయొక్క ఆత్మ, అతని శరీరముయొక్క యాంత్రికమైనదానిని పురిగొల్పినది.

123 కాబట్టి వధువు కూడా ఆయన మాంసములో మాంసము మరియు ఆయన ఎముకలో ఎముకయైయుండవలసి యున్నది. అలాగైతే ఈ మర్త్యమైన శరీరము ఏ విధంగా ఆయన శరీరముగా మారబోతున్నది? ఒక్క నిమిషంలో మనము దానివద్దకు వస్తాము, చూడండి. అది ఎలా జరిగించబడినది? ఏ విధంగా? ఈ గొప్ప రూపాంతరము ఏమిటి? గమనించండి.

> *ఇప్పుడు మృతులలో నుండి యేసుని లేపినవాని ఆత్మ (అనగా దేవుడు) మీలో నివసించినట్లైతే, మృతులలో నుండి క్రీస్తును లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా పురిగొల్పుతాడు.*

124 ఓ, మై! అవును, ముందుగా నిర్ణయించబడినవారిని పురిగొల్పుతాడు, భూమిలో పడియున్న విత్తనమువలె ఉన్నది, వాటిలో జీవమును కలిగియున్నవాటివలె ఉన్నది. వాటిలో చాలా చనిపోయియున్నవి; అవి కేవలం కుళ్ళిపోయిన విత్తనాలైయున్నవి; నీళ్ళు మరియు తదితరమైనవి వాటిని పాడుచేశాయి. కానీ, మీకు తెలుసా, జీవము పొందుకోడానికి సిద్ధంగా ఉన్న ఒక విత్తనము అక్కడ ఉన్నది. అది అక్కడ ఉన్నదని దేవునికి తెలుసు.

125 ఇప్పుడు, ముందుగా నిర్ణయించబడినవారే మొదటిగా పరిశుద్ధాత్మచేత పురిగొల్పబడతారు, ఏలయనగా పరిశుద్ధాత్మ తనవారిపై హక్కుతీసుకోడానికి వస్తాడు. ఇప్పుడు, ఇది లోతైనది, మరియు దీనిని బాగా గ్రహించేటట్లు చూసుకోండి.

126 ఇప్పుడు, సూర్యుడు భూమి మీదుగా పంపబడినప్పుడు, బండలను జీవమునకు తెచ్చుటకు పంపబడలేదు, మరి అవి కూడా మట్టియైయున్నవి, మట్టియంతటినీ జీవమునకు తెచ్చుటకు కాదు, కానీ ఆ మట్టిలో ఒక జీవము చుట్టూ చుట్టుకొనియున్న భాగమును మాత్రమే జీవమునకు తెచ్చుటకు పంపబడ్డాడు.

127 మనుష్యులందరూ క్రీస్తును స్వీకరించరు. ఓ, లేదు. కానీ ఎవరైతే దేవునిచేత ముందుగా నియమించబడిన జీవమైయుండి, భూమిలోని కొంత మట్టితో చుట్టబడియున్నారో, వారిని జీవింపజేయడానికే ఆయన వస్తాడు. వారే అసలైనవారు.

128 అదేమిటంటే, ఇప్పుడు, ఆ మట్టి అక్కడ సూర్యుని క్రింద ఉండి, మరియు, "ఓ, ఈ సూర్యుడు చాలా వేడిగా ఉన్నాడు!" అని అంటుంది. ఆ బండ, "ఈ సూర్యుడు ఎంతో వేడిగా ఉన్నాడు!" అని అంటుంది. కానీ ఆ చిన్న విత్తనం, "దాని కొరకే గదా నేను ఎదురు చూస్తుంది," అని అన్నది, మరియు అది జీవములోనికి ఉద్భవించడం మొదలుపెట్టింది. అది మట్టిలోని ఆ భాగమును పురిగొల్పినది. ఎందుకనగా,

సూర్యుడు పంపబడినది రాయిని పురిగొల్పడానికి కాదు, మట్టిని పురిగొల్పడానికి కాదు, కానీ విత్తనములో ఉన్న జీవమును పురిగొల్పడానికైయున్నది.

129 ఇప్పుడు, పరిశుద్ధాత్మ ఇప్పుడు వస్తాడు. అవును, అది పంపబడినది... ఎందుకని ప్రజలందరూ దానిని స్వీకరించరు? అది వారి కొరకు పంపబడలేదు.

130 ఒక వ్యక్తి నాతో ఇట్లు చెప్పాడు, “నేను నమ్మను. నీవు ఏమి చెప్తావన్నది నేను లెక్కచేయను. నీవు చనిపోయినవారిని లేపినా, లేక ఏది చేసినా, మరియు రోగులను స్వస్థపరచినా, మరియు ఏ విధంగా దానిని ఋజువు చేసినా, నేను ఇంకనూ దానిని నమ్మను.”

131 నేను ఇట్లన్నాను, “నిశ్చయంగా నమ్మవు. నీవు ఒక అవిశ్వాసివి. దానితో నీకు ఎటువంటి సంబంధమూ లేదు. అది అసలు నీ కొరకు పంపబడలేదు. అది నమ్మేవారి కొరకు పంపబడినది.”

132 ఈ వర్తమానము విశ్వాసి కొరకైయున్నది. నశించేవారికి, ఇది వెర్రితనమైయున్నది; కానీ క్రీస్తులో ఉన్నవారికి, మరియు ఆ విత్తనములో భాగమైయున్నవారికి, ఇది జీవమైయున్నది.

133 ఒక రైతు ఒక గుడ్డును క్రింద పెట్టడం, లేదా ఒక పక్షిరాజు గుడ్డును ఒక కోడిపెట్ట క్రింద పెట్టడం గురించిన నా చిన్న మోటు కథ. చూశారా? ఆ చిన్న పక్షిరాజు, ఖచ్చితంగా, అది—అది వింతగా-కనిపిస్తున్న, ఒక చిన్న జీవియైయున్నది. ఈ రైతు తాను చేసిన ఆ పనిని చేసినప్పుడు, ఈ పక్షిరాజు గుడ్డును ఈ వృద్ధ కోడిపెట్ట క్రింద పెట్టాడు. మరియు అది పొదిగినప్పుడు వింతగా-కనిపించే ఒక కోడిపిల్ల బయటకు వచ్చింది, మరియు అది ఒక వింతైన, చిన్న జీవియైయున్నది. అది చూడటానికి వాటివలె లేదు. దాని ఈకలు ఆ మిగతావాటి ఈకలవలె లేవు, మరియు అది—అది అసలు...అది ఒక వింతైన, చిన్న జీవియైయున్నది. మరియు ఆ మిగతా కోడిపిల్లలన్నీ దానిని ఒక వింతైనదానిగా గుర్తించాయి. మరియు ఆ కోడిపెట్ట తిరుగుతూ ఉన్నది...

134 కనీసం అది దానికి పెడుతున్న ఆహారము కూడా దానికి నచ్చలేదు. ఆ దొడ్డిలో ఆ విధంగా గీరుకోవడం దానికసలు నచ్చలేదు. దానికి, దానికి అసలు ఆ విషయముతో ఎటువంటి సంబంధమూ లేదు. కావున ఏదేమైనా, అది ఎందుకని అక్కడ ఒక వింతైనదానిగా ఉండవలసియున్నదని అది ఆలోచిస్తూ ఉండేది. చూశారా? మరియు అది ఏనాడు వాటిని రుచిచూడలేదు...అది కేవలం బ్రతుకుటకు చాలినంత మాత్రమే తినేది, ఎందుకంటే ఆ ఆహారముయొక్క రుచి దానికి అసలు నచ్చలేదు, చూశారా. ఎందుకంటే, అది అసలు ముందే, ఒక కోడిపిల్ల కాదు. చూశారా?

135 మరియు ఆ—ఆ కోడిపెట్ట అరిచేది, మరియు మీకు తెలుసా, ఇట్లనేది, “అద్భుతములు జరిగే దినములు గతించిపోయినవి. అటువంటిదేదియు లేదు. సంఘములో చేరండి.” అది ఆ చిన్న పక్షిరాజుకి, అస్సలు సరిగ్గా అనిపించలేదు. అయితే అది ఆ కోడిపెట్ట వెంట తిరుగుతూ ఉన్నది ఎప్పటివరకంటే ఒక రోజున దాని తల్లి...

136 ఆ పెద్ద పక్షిరాజు అది ఇన్ని గుడ్లను పెట్టిందని దానికి తెలుసు, మరియు ఒక గుడ్డు కనబడటంలేదు. ఆ పక్షిరాజుపిల్ల ఎక్కడో ఒక దగ్గర ఉన్నదని దానికి

తెలుసు, కాబట్టి అది దానిని వెదకడానికి బయలుదేరింది. మరియు అది ఎగురుతూ పర్వతశిఖరాల మీదుగా చుట్టూ తిరిగినది, మరియు లోయలలో వెతికినది, మరియు ఆ పిల్ల ఎక్కడ ఉండవచ్చునో అట్టి ప్రతి స్థలమునకు వెళ్ళినది. ఆ సమయానికి, అది, అది జన్మించవలసిన సమయమైయున్నది. అది గుడ్డునుండి బయటకు వచ్చే సమయమైయున్నది. అది ఇట్లనుకున్నది, "బహుశా ఒక కాకి వచ్చి నా గుడ్డును ఎత్తుకొనిపోయిందేమో; బహుశా ఒక రాబందు ఎత్తుకొనిపోయిందేమో. నాకు తెలియదు. ఏదో నా గుడ్డును ఎత్తుకొనిపోయింది. అయితే నాకు తెలుసు...ఆ గుడ్డు నా మనస్సులో ఉన్నది. నేను ఎక్కడో ఒక బిడ్డను కలిగియున్నాను. నేను దానిని వెంటాడి వెదకవలసియున్నాను."

137 దేవుడు కూడా అలాగే చేస్తాడు. ఆయనే ఆ గొప్ప పక్షిరాజైయున్నాడు. ఆయన ఒక సంఘమును కలిగియుంటాడని ఆయన తన ఆలోచనల్లో ఎరిగియున్నాడు. ఆయన ఒక జనమును కలిగియుంటాడని ఎరిగియున్నాడు. వారిని ఏది కప్పినా గాని, వారు దేని క్రింద పొదగబడి గుడ్డునుండి బయటకు వచ్చినా గాని, ఆయన వెంటాడుతూ వెదకుచున్నాడు. ఆయన తనవారి కోసం వెంటాడుతూ వెదకుచున్నాడు.

138 మరియు ఒక రోజు, మరి ఆ కథ ఇలా ముందుకు సాగుతుంది, ఒక రోజు ఈ పెద్ద పక్షిరాజు కోళ్ళదొడ్డి మీదుగా ఎరుగుతూ ఉంది. అది అంతటా చూస్తున్నది, మరియు అది దానిని కనుగొన్నది. ఓ, తుదకు, నిజంగా అది ఒక కోడిపిల్ల కాదని గుర్తించునట్టి, ఆ పునరుత్థానము. అది ఒక పక్షిరాజైయున్నది! మరియు క్రిందకు చూడమనే ఎల్లప్పుడూ దానికి బోధించబడినది, ఒక పురుగు కోసమో లేదా ఆ దొడ్డిలో మరిదేని కోసమో చూడమని బోధించబడినది. కానీ, "ఇటు వైపు పైకి చూడు!" అని చెప్పిన ఒక కేక, దానికి వినిపించినది. మరియు అది దానికి పైగా చూసినది, మరియు అక్కడ పద్నాలుగు-అడుగుల రెక్కలుగల ఒక జీవి ఉన్నది, ఆ దొడ్డిలో ఉన్న కోళ్ళన్నిటికంటే ఎంతో బలమైనదైయున్నది, మరియు అది దీనిని దాని బిడ్డ అని చెప్తున్నది.

అది ఇట్లన్నది, "అమ్మా, నేను నీ దగ్గరకు ఎలా రాగలను?"

139 ఇట్లు చెప్పింది, "కేవలం గంతు వేసి, నీ రెక్కలను ఆడించడం మొదలుపెట్టు, ఎందుకనగా నీవు ఒక పక్షిరాజువు."

140 చూశారా, అది ఎక్కడో ఒకదగ్గర ఒక బిడ్డను కలిగియున్నదని అది ఎరిగియున్నది. ఆ బిడ్డ ఎందులో పెంచబడినా లెక్కలేదు, అది ఎక్కడో ఒకదగ్గర ఒక బిడ్డను కలిగియున్నది.

141 మరియు దేవుడు కూడా ఎరిగియున్నాడు! హల్లెలూయా! ఆయన ముందుగా నిర్ణయించబడిన, ముందుగా నియమించబడిన ఒక సంఘమును కలిగియున్నాడు! ఎక్కడో ఒక దగ్గర ఎదురుచూస్తున్న కుమారులను మరియు కుమార్తెలను, మరియు ఒక వధువును తాను కలిగియున్నాడని ఆయన ఎరిగియున్నాడు; పరిశుద్ధాత్మ దాని మీదుగా ఎగరడం మొదలుపెట్టినప్పుడు, అనగా ఆ పన అల్లాడించబడినప్పుడైయున్నది. ఓ, మై! ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. ఏదో ఒక కల్పితమైన కథ కాదు, కానీ ఒక వాస్తవమైయున్నది!

142 నీవు “ఒక పక్షిరాజువు” అని ఎంతమంది దానికి చెప్పడానికి ప్రయత్నించినా గాని ఏమి లాభం లేకపోయింది, ఎందుకనగా ఒక పక్షిరాజు అంటే ఏమిటో దానికి తెలియదు. అయినప్పటికీ, అది ఒక పక్షిరాజేయైయున్నది. స్వయంగా దానిని ప్రతిబింబించే ఒకదానిని, లేదా, అది దేనినైతే ప్రతిబింబిస్తుందో దానిని అది చూసేంతవరకు అది ఆ విషయమును గ్రహించలేదు.

143 మరియు ఒక సంఘశాఖనో, ఒక Ph.D. గలవాడినో, ఒక LL.D. గలవాడినో, ఒక మంచి పొరుగువాడినో కాదు గానీ; ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతము ఒక్కటేరీతిగా ఉన్నాడని, ఈనాటి విన్నపమునకు జవాబునివ్వడానికి, దేవునియొక్క క్రియాశీలక శక్తిని కలిగియుండి, దేవునియొక్క రూపమునకు మలచబడిన ఒక దేవుని కుమారుడిని మనం చూసినప్పుడు మాత్రం, ఇక ఎటువంటి కోడి కూడా నిన్ను పట్టియుంచబోవడంలేదు. అతడు తన తల్లివెంటపడతాడు. ప్రారంభమునుండే, అతడొక పక్షిరాజైయున్నాడు. అతడు గుర్తిస్తాడు. ఈ నిజమైన పక్షిరాజు దేవుని వాక్యముయొక్క పిలుపును గుర్తిస్తాడు. ఎందుకు? అతడొక పక్షిరాజు గనుక. ఒక పక్షిరాజు ఒక పక్షిరాజుతో మాట్లాడుటయైయున్నది! జగత్తుపునాది వేయబడకముందే ఉన్న వాక్యము, వాక్యము వాక్యముతో మాట్లాడుటయైయున్నది! ముందుగా నిర్ణయించబడిన, వాక్యము, ఆ ఘడియ కొరకు వ్రాయబడిన వాక్యముతో మాట్లాడుటయైయున్నది. మీరు మీ స్థానమును గుర్తిస్తారు. అతడు దాని కోసం వెతుకుతాడు.

144 ఇది, అప్పుడు ఈ భూసంబంధమైన శరీరము, పురిగొల్పబడి మరియు దేవునియొక్క పురిగొల్పే ఆత్మ ద్వారా దేవుని వాక్యమునకు విధేయతలోనికి తీసుకురాబడుతుంది.

145 వెంటనే. అది దాని దగ్గరకు ఎలా వెళ్ళగలదో తెలుసుకోవాలనుకున్నప్పుడు, ఇదివరకు అది దానిని చేయలేదని దానికి బోధించబడినది. “నీవు గెంతగలిగే దానికంటే ఎత్తునకు నీవు ఎగరలేవు.” అదొక కోడిపిల్ల. చూశారా?

కానీ ఈ పక్షిరాజు, “అది ఆ విధంగా కాదు” అని చెప్పింది.

“మరి, ఆ కోడిపిల్లలను చూడు!”

146 “ఆ కోడిపిల్లలు ఏమైనా అనవసరం, నీవు ఒక పక్షిరాజువు. కేవలం ఆ రెక్కలను చాపడం మొదలుపెట్టు, మరియు వాటికి కొద్దిగా వ్యాయామం అందించు. పైకి రావడం మొదలుపెట్టు!”

147 వాక్యము వాక్యముతో మాట్లాడుట! “నేను చేయు క్రియలు మీరును చేయుదురు. నాయందు విశ్వాసముంచువాడు, నేను చేయు క్రియలను అతడును చేయును.” చూశారా? “నేను జీవించుచున్నాను గనుక, అతడును జీవించును.” “మరియు ఆయనను మృతులలో నుండి లేపిన ఆత్మ మీలో నివసించినట్లైతే, అది మర్త్యమైన మీ శరీరమును పురిగొల్పుతుంది.” చూశారా?

148 అది ఏమి చేస్తుంది? మీరు తెలుసుకొనునట్లు, ఇప్పుడు వినండి. మరి ఈ ఈస్టరు, ఏ ఈస్టరైనా మీకు ఎంత విలువైనదిగా ఉన్నదో ఇది మీకు అంతకంటే ఎక్కువ విలువైనదిగా మారాలని నేను కోరుతున్నాను. చూశారా? మీరు దానిని గ్రహించాలని నేను కోరుతున్నాను. అది ఆయనకు ఏమి చేసిందో మనకు తెలుసు; అయితే అది మీకు కూడా అదే కార్యమును చేస్తుంది అని కాదు గాని, అది

మీకు కూడా అదే కార్యమును చేసిందని మీరు చూడాలని నేను కోరుతున్నాను. చూశారా? అది ఏమి చేస్తుంది? అది మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది. మనము జీవించే ఈ మర్త్యమైన శరీరమును, దీనిని అది పురిగొల్పుతుంది, మరో మాటలో చెప్పాలంటే, దీనిని జీవములోనికి తెస్తుంది.

149 ఇప్పుడు, ఒకానొక సమయంలో నోట్లో ఒక పెద్ద చుట్టపీకను పెట్టుకుని తిరిగిన మీరు, మరియు సమస్తమును చేసి, లేదా సిగరెట్లను త్రాగిన మీరు; మరియు జుట్టు కత్తిరించుకొని, మేకప్ లు వేసుకొని, మరియు ఆ విధంగా కొనసాగుతూ, మరియు నిక్కర్లను వేసుకొని, మరియు మొదలగువాటిని చేసిన స్త్రీలైన మీరు; మరి అకస్మాత్తుగా, ఏదో కేకవేసినది, మరియు మీరు ఇటు క్రిందకు చూడగా అది వాక్యమైయున్నది. చూశారా, అది మిమ్మల్ని పురిగొల్పినది...మరి మీరు, "ఇకమీదట నిక్కర్లు నా కొరకు కాదు, ఇకమీదట మద్యపానము నా కొరకు కాదు, ఇక అబద్ధాలు లేవు, ఇక దొంగతనము లేదు, ఇక ఇది, అది లేదు" అని అన్నారు. చూశారా? ఆయనను మృతులలో నుండి లేపిన ఆత్మ, మీలో నివసిస్తూ, భూమియొక్క ధూళియైనట్టి, మర్త్యమైన మీ శరీరాలను, లోబడునట్లు చేస్తుంది. మీరు గ్రహించారా? అదేమిటి? దేనికి లోబడటం? క్రీస్తుకు. క్రీస్తు ఎవరు? వాక్యమే. మతశాస్త్రము కాదు, కానీ వాక్యము!

150 మరి, మీరు ఇట్లాంటారు, "ఈ సంగతులు, ఓ, స్త్రీలు ప్యాంటులు వేసుకోవడం సరియైనదే అని నేను అనుకుంటున్నాను."

151 వాక్యమేమో, "సరి కాదు," అని చెప్తుంది. చూడండి, అది మిమ్మల్ని దానికి పురిగొల్పుతుంది. చూశారా? మీరు దాని యొద్దకు ఆకర్షించబడ్డారు. చూడండి, అప్పుడది, మీరేయైయున్నారు. అది...మీరు వాక్యములో భాగమవుతారు. అది మీ శరీరమును విధేయతలోనికి తీసుకొనివచ్చినది, మరి...

152 సరి, మీరు ఇట్లనవచ్చు, "మంచిది, ఇప్పుడు, నన్ను మీకు ఒక విషయమును చెప్పనివ్వండి. మా సంఘకాపరి..." మీ సంఘకాపరి ఏమి చెప్పాడన్నది నాకనవసరం; వాక్యము ఏమి చెప్పిందో అదే ముఖ్యం! నీవు ఒక కోడిపిల్లగా ఉండాలనుకుంటే, అతనితోనే కొనసాగు. కానీ సంఘకాపరి గనుక ఈ వాక్యమునకు భిన్నమైనదానిని మాట్లాడుతున్నట్లైతే, అప్పుడతడు పక్షిరాజులకు ఆహారం పెట్టేవాడు కాదు; అహ్-హహ్, అతడు కోళ్ళను మేపేవాడైయున్నాడు, చూడండి, పక్షిరాజులను మేపేవాడు కాదు. చూశారా? పక్షిరాజు పక్షిరాజుల ఆహారమును తింటుంది. చూశారా? అది పురిగొల్పుతుంది!

153 దానిని చేయడం తప్పని బైబిలు చెప్పినది, మరి పురుషులు మరియు ఇంకా మిగతావారు మరియు మీరేమి చేస్తున్నారో అదంతా, అది తప్పైయున్నది. "అద్భుతములు జరిగే దినములు గతించిపోయినవి," అని అంటారు. ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని ఈ బైబిలు గ్రంథము చెప్పినది. వారు గనుక, "అది భావ గ్రాహక శక్తియైయున్నది. ఈ వివేచన అనేది, అది ఒక విధమైన మనస్సులను-చదివే విధానమైయున్నది. ఇంకా ఈ దర్శనాలు మరియు ఇవన్నీ కూడా, బుద్ధిహీనతయైయున్నది," అని అన్నారంటే, చూడండి, వారు కోడిపిల్లలైయున్నారు. వారికి పక్షిరాజు ఆహారమంటే ఏమిటో తెలియదు.

154 కానీ, సహోదరుడా, నీవు ఆ కేకను విన్నప్పుడు, నీలో ఏదో ఉన్నది!

ప్రారంభము నుండే, నీవు ఒక పక్షిరాజువైయెయున్నావు. ఎందుకని? నీవు ఒక సంఘశాఖ కోడివి కాదు గానీ నీవు ఒక పక్షిరాజువైయెయున్నావని నీవు గుర్తించేటట్లు చేయడానికి, కు-మా-రు-ని యొక్క పునరుత్థానము దేనిమీదనైతే ఉదయించినదో, మరియు భూమి మీద ఆ పన దేని మీద అల్లాడించబడినదో, అట్టి విత్తనము నీవేయైయెయున్నావు. మీరు దానిని గ్రహిస్తున్నారా? హోహ్!

155 "మృతులలో నుండి ఆయనను లేపిన ఆత్మ," అనగా వాక్యము, వాక్యముయొక్క ఆ క్రియాశీలకమైనది, "నీలో నివసించినట్లైతే, అది మర్త్యమైన నీ శరీరమును కూడా పురిగొల్పుతుంది." ఇప్పుడు మనము ఏ విధంగా ఆయన మాంసములో మాంసము మరియు ఆయన ఎముకలో ఎముకయైయెయున్నాము? ఎలాగంటే, మనము మర్త్యమైన పాపులమైయెయుండగనే, చావునకు లోనై, ఈ శరీరములో, మరణానికి సిద్ధంగా ఉండగానే, అది ఈ శరీరమును పురిగొల్పుతుంది. *పురిగొల్పడం* అంటే ఏమిటి? "జీవములోనికి తెచ్చుటయైయెయున్నది." ఒకప్పుడు త్రాగడానికి, తిరగడానికి, వ్యభిచారము చేయడానికి, మరియు అటువంటివన్నీ చేయడానికి ఇష్టపడిన ఆత్మ, అది పురిగొల్పబడినది; ఇంకేంటీ, అది చనిపోయినది, మరియు నీవు పునరుత్థానుడవయ్యావు. అది నీ మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది.

156 కాబట్టి, మీ శరీరములు ఆ క్రియాశీలకమైనదానికి ఆలయమైయెయున్నవి, కారణమేమిటంటే (ఎందుకు?) ఆదినుండే మీరు ఆ యాంత్రికపరమైనదానిలో భాగమైయెయున్నారు. ఓ! అక్కడే మీ పునరుత్థానము ఉన్నది. అక్కడే సంఘము ఆయనతో కూడా, పునరుత్థానములో ఉన్నది. ఈ శరీరములు సరిగ్గా ఇప్పుడే పురిగొల్పబడ్డాయి. చూడండి, మీరు విన్నారు; మీరు నమ్మినారు. అది మిమ్మల్ని ఒక సంఘశాఖ నుండి వాక్యములోనికి మార్చినది. చూశారా?

157 క్రియాశీలకమైనది, అది నీళ్ళను తాకినట్లైతే, అది కటకటమని కొట్టుకుంటుంది, "అద్భుతములు జరుగు దినములు గతించించిపోయినవి." పాంప్-పాంప్-పాంప్, "ఓ, నేను బైబిలును నమ్ముతాను," పాంప్-పాంప్-పాంప్, "కానీ——కానీ అటువంటిదేదీ లేదు..." పాంప్-పాంప్-పాంప్! చూశారా?

158 కానీ ఆయన ఆ వెయ్యి ఆక్టేన్ శక్తిగల ఇంధనమును తాకినప్పుడు మాత్రం, "ఉర్ర్," అంటూ అది వెళ్ళిపోతుంది, మీరు చూడండి. ఓ, మై, ఆ క్రియాశీలకమైనది దానిని తాకుతుంది! అయితే అది ఒక కోడిపిల్లను తాకితే, దానివలన ఎటువంటి ప్రయోజనము ఉండదు. కానీ అది పక్షిరాజును తాకినప్పుడు మాత్రం, అతడు కదలి వెళ్ళిపోతాడు. ఆమేన్! యాంత్రికమైనదానితో పాటు క్రియాశీలకమైనది! నా భావం ఏమిటో గ్రహిస్తున్నారా? మరి అది, ఇప్పుడు అతడొక నిజమైన పక్షిరాజుయైతే, అతడు "గ్రహిస్తాడు."

159 ఇక్కడ మీ కొరకు ఒక చిన్న లేఖనమును విశదపరచనీయండి. మన ఫోన్ ప్రసారం ఆగిపోయిందని నేను అనుకుంటున్నాను, అయితే మనమింకా ఇక్కడ ఉన్నాము. పరిశుద్ధ యోహాను 5:24 లో, యేసు ఇట్లు చెప్పాడు, "నా మాట విని, నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు." ఇప్పుడు చూడండి, నేను కేవలం అలాగే కొనసాగి మరియు, ఆత్మసంబంధమైన గ్రహింపు లేకుండా, అది ఏమైయెయున్నదో, అలాగే దానిని

అక్షరార్థంగా తీసుకుంటాను...అది మరిదేనినో చెప్తున్నట్లుగా చేయడంలేదు గానీ, కేవలం అది ఏమి చెప్తుందో దానినే చెప్తున్నాను, చూడండి, అక్కడ సరియైన పదం ఏమిటంటే, గ్రీకులో, ఆ అసలైనదానిలో, అది ఏమని చెప్తుందంటే, "నా మాటను గ్రహించువాడు."

160 ఇప్పుడు, అది సరియేనని నిరూపించడానికి చెప్తున్నాను. నేను ఈ దిగువకు వెళ్ళాననుకోండి, మరియు ఒక త్రాగుబోతు ఆ వీధిలో వస్తూ, మరియు వేరొక పురుషుని భార్యను హత్తుకొనియుండి, బూతులు మాట్లాడుతూ, దేవుని నామమును వ్యర్థంగా ఉచ్చరిస్తూ, మరియు అటువంటి ప్రతిదానిని చేస్తున్నాడనుకోండి. ఇట్లన్నాననుకోండి, "హే, ఆ బోధకుడు ఏమి చెప్పాడో నీవు విన్నావా? నీవు విన్నావా?" అతడిట్లంటాడు, "అవును, నేను దానిని విన్నాను!" దాని అర్థం అతడు నిత్యజీవమును కలిగియున్నాడని కాదు. చూశారా? చూశారా?

"నా మాటను గ్రహించువాడు," పక్షిరాజు అయ్యున్నవాడు!

161 "ఇప్పుడు, సహోదరుడా బ్రెన్హామ్, నాకు అంతకంటే ఎక్కువ లేఖనము కావాలి."

162 మంచిది, "నా గొర్రెలు నా స్వరమును వినును. వేరొకని అవి వెంబడించవు."

163 ఈ మధ్యనే ఒక రోజు, *వివాహము మరియు పరిత్యాగము* విషయములో ఉన్నట్లుగానే ఉన్నది. పరిశుద్ధాత్మ నాకు దానిని చెప్పినప్పుడు, నేను వచ్చి సరిగ్గా ఆయన నాతో చెప్పిన విధంగానే దానిని చెప్పాను.

164 ఒక స్త్రీ బోధకురాలు నాతో కొంచెం గట్టిగా, కఠినముగా మాట్లాడినది. ఆమె ఇట్లన్నది, "నీవు దేవుని స్థానాన్ని తీసుకుంటున్నావనుకుంటా?"

నేను ఇట్లు చెప్పాను, "లేదు, అమ్మా."

165 ఇట్లన్నది, "అవును, నీవు వారితో వారి పాపములు క్షమించబడ్డాయని చెప్పావు." ఇట్లన్నాను, "ఎక్కడ?" ఇట్లన్నది, "దేవునికి మాత్రమే అధికారము గలదు." చూడండి, మరొక పరిసయ్యుడు. చూశారా?...?...

166 నేను ఇట్లన్నాను, "నీవు చూడు, నీవు తెలుసుకోడానికి చెప్తున్నాను, అదేమిటంటే, ఆయన ఎవరైయున్నాడు అనే ప్రత్యక్షతను అతడు పొందుకున్న తర్వాత, అపొస్తలుడైన పేతురుతో మరియు ఆ అపొస్తలులతో యేసు ఇట్లు చెప్పాడు."

"నీవు దేవుని కుమారుడవైన, క్రీస్తువు," అని అతడు ఆయనతో అన్నాడు.

167 అప్పుడాయన ఇట్లన్నాడు, "నీవు ధన్యుడవు," చూశారా, "యోనా కుమారుడా; రక్తమాంసములు దీనిని నీకు బయలుపరచలేదు, కానీ పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతిని నీకు బయలుపరిచాడు. ఈ బండమీద నేను నా సంఘమును కట్టుదును; పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు. మరియు నేను నీకు తాళపుచెవులను ఇస్తున్నాను; నీవు భూమి మీద దేనిని బంధిస్తావో, పరలోకమందు నేను దానిని బంధిస్తాను; నీవు భూమి మీద దేనిని విప్పుదువో..."

168 అది వాక్యము శరీరధారియగుటను గూర్చిన దైవిక ప్రత్యక్షతయైయున్నది. ఆ దినమున అది కుమారుని ద్వారా, పెండ్లికుమారుని ద్వారా శరీరధారియైతే, ఈనాడు అది వధువు ద్వారా శరీరధారియైయున్నది. చూస్తున్నారా? "మీరు

ఎవరి పాపములు క్షమింతురో, వారి పాపములు క్షమించబడును; మీరు ఎవరి పాపములు నిలచియుండనిత్తురో, అవి వారికి నిలిచియుండును."

169 ఇప్పుడు, క్యాథలిక్ సంఘము దానిని పట్టుకొని మరియు దానిని వారి యాజకులకు అన్వయిస్తుంది, కానీ అది శరీరసంబంధమైనది.

170 గమనించండి, దానిని చేసినది, ఆత్మసంబంధమైన బయలుపరచబడిన వాక్యమైయున్నది!

171 ఆ కారణముచేతనే వెళ్ళి తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు "నామములో" బాప్తిస్మము ఇవ్వమని ఆయన వారితో చెప్పాడు. ఆయన ఎవరన్నది వారికి తెలుసని ఆయనకు తెలుసు.

172 ఈ మధ్యనే ఒక చిన్న బోధకునితో మాట్లాడుతున్నాను, అతడు నాతో చెప్పాడు, అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు, సహోదరుడా బ్రెన్హామ్, నేను బయటకు వచ్చి మరియు చేరాను, ఒక ఫలానా-ఫలానా సంఘమునకు వెళ్ళాను, పెంతెకొస్తు సంఘమైయున్నది."

173 మరి, ఇప్పుడు పెంతెకొస్తువారు గుండ్రటి అప్పమును తీసుకోవడం ప్రారంభించారు, మీకు తెలుసా. మీరు దాని గురించి వినే ఉంటారని, నేను అనుకుంటున్నాను; మీకు తెలుసు కదా, ఆ కోషేరు, చంద్ర-దేవతకు సంబంధించినది. మరి వారంతా దానిని అంగీకరించి మరియు దానిని తీసుకుంటున్నారు. ఈ వ్యక్తి ఇట్లన్నాడు...అతని—అతని సంఘసమూహము అతని దగ్గరకు వెళ్ళిందట; అప్పుడతడు, "నేను దేనిని దీవిస్తానో అది దీవించబడినది" అని చెప్పాడట. ఇప్పుడు, "దానిని తిరిగి క్రీస్తుయొక్క శరీరములోకి పంపించడానికి తనకు అధికారము ఉన్నదంటూ," యాజకుడు చెప్పేది అది కాదా? చూశారా, కేవలం ఒకదానిలో ఆరు మరియు మరొకదానిలో అరడజను అన్నట్లుగా ఉంది, సరిగ్గా ఒక్కటే.

174 మరియు అతడు, "నేను నిన్ను ఒకటి అడుగగోరుతున్నాను" అని అన్నాడు. అతడు యేసు నామములో బాప్తిస్మము గూర్చిన విషయంలో జరిగిన ఆ వివాదమును యుక్తిగా తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు, ఎందుకనగా దానిని చేసేది క్రీస్తు విరోధి అని చెప్పిన వ్యక్తి ఇతడే. అతడు ఇట్లన్నాడు, "ఒక వ్యక్తి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందడం అంత అవసరమని నీవు అనుకుంటున్నావా?"

నేను ఇట్లు చెప్పాను, "అవును, అయ్యా."

175 అతడు ఇట్లన్నాడు, "అతడు 'తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ' నామములో బాప్తిస్మము పొందిన తర్వాత కూడా అవసరమేనా?"

176 నేను ఇట్లన్నాను, "అవును, అయ్యా. అతడు అసలు బాప్తిస్మము పొందనట్లే. చూశారా? అతడు, అసలు బాప్తిస్మమే పొందలేదు; ఏ నామము లేదు. అది ఒక బిరుదైయున్నది." నేను ఇట్లన్నాను, "అది గుర్తించబడినది కాదు." నేను ఇట్లన్నాను, "ఎందుకని—ఎందుకని పేతురు..."

177 అతడు ఇట్లన్నాడు, "సరే, ఇప్పుడు, నీకు ఒక సంగతిని చెప్పనిమ్ము." అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు, అపొస్తలుల కార్యములు 10:49లో, అతడిట్లన్నాడు,

'పేతురు ఇంకనూ ఈ మాటలు పలుకుచుండగా, పరిశుద్ధాత్మ వారి మీదకు దిగివచ్చెను.'"

178 "కానీ," నేను ఇట్లన్నాను, "అతడు వెంటనే, 'వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగలడా?' అని అన్నాడు."

179 అతడు ఇట్లన్నాడు, "సరి, పౌలు ఎఫెసు పైప్రదేశములలో సంచరించి, ఆ శిష్యులను కనుగొన్న విషయమున్నట్టి, అపొస్తలుల కార్యములు 19 గురించి, కొద్దిసేపటి క్రితం, నీవు అక్కడ మాట్లాడుతూ ఉన్నావు." మరియు ఇట్లన్నాడు, "ఏమిటీ," ఇట్లన్నాడు, "వారు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మము పొందలేదా."

180 నేను ఇట్లు చెప్పాను, "కాదు, వారు 'మారుమనస్సు విషయమైన' బాప్తిస్మము పొందారు, పాపక్షమాపణ కొరకైనది కాదు. 'మారుమనస్సు విషయమైనది,' ఎందుకనగా అప్పటికింకా యేసు తెలియజేయబడలేదు. బల్యర్పణ వధించబడలేదు."

అతడు ఇట్లన్నాడు, "సరే, వారెందుకని మరలా బాప్తిస్మము పొందాల్సివచ్చింది?"

181 అందుకు నేను ఇట్లు చెప్పాను, "ఏ వ్యక్తియైతే తాళపుచెవులను కలిగియున్నాడో, అతడే, 'ఆకాశము క్రింద మనుష్యులలో ఇవ్వబడిన మరి ఏ నామమున మీరు రక్షణ పొందలేరని, మీరు ఎరుగుదురు గాక,' అని చెప్పాడు."

182 రక్షణ యేసుక్రీస్తు నామమున మాత్రమే కలుగుతుంది. "మాటచేత గాని క్రియలచేత గాని మీరేమి చేసినను, సమస్తమును యేసుక్రీస్తు నామములో చేయుడి." ఏ ఇతర నామము లేదు, ఏ సంఘము లేదు, ఏ పీఠము లేదు, ఎటువంటి బిరుదులు, లేదా మరేదియు లేదు! మరైనను, ఆయనే షారోను పుష్పము, లోయలోని పద్మము, ఉదయ నక్షత్రము, అల్ఫాయు, ఓమెగయు, ఆదియు అంతము, యెహోవా-యీరే, -రాఫా, -మనష్షే, ఇవన్నీ అయ్యున్నాడు. ఆయన ఇవన్నీ అయ్యున్నాడు, కానీ అయినను ఆయన...ఆ బిరుదులలో దేనిలో కూడా రక్షణ లేనే లేదు; *యెహోవా*, రక్షణ లేదు; షారోను పుష్పము, ఆయనే అయినప్పటికినీ, రక్షణ లేదు; *తండ్రి, కుమారుడు,* లేదా *పరిశుద్ధాత్మ,* రక్షణ లేదు. "యేసుక్రీస్తు" నామమున మాత్రమేయైయున్నది! మరియు పిదప బైబిలు గ్రంథము, "యెరూషలేము మొదలుకొని, భూదిగంతముల వరకు, పశ్చాత్తాపము మరియు పాపక్షమాపణ ఆయన నామములో ప్రకటించబడవలసియున్నది," అని చెప్పినది.

అతడు ఇట్లడిగాడు, "దానివలన ఎటువంటి వ్యత్యాసమైనా ఉంటుందని నీవు అనుకుంటున్నావా?"

183 నేను ఇట్లన్నాను, "అయ్యా, నేను నిన్ను ఒకటి అడగాలనుకుంటున్నాను." అతడు మరియు నేను, నా భార్య, ఆ బల్లవద్ద కూర్చొనియున్నాము. అతడు కొంచెం ముందుకు జరిగాడు. నన్ను చూశాడు, ఇట్లన్నాడు...నేను ఇట్లన్నాను, "మనమిద్దరం ఆరిజోనా వాసులము; మనమిక్కడే నివసిస్తున్నాము. మరియు నేను, మరి మన పరిపాలక మండలి, మన వార్డు, మరియు అందరూ, మరియు మన మేయరు, గవర్నరు, ఇంకా సమస్తమూ మనకు తెలుసు."

అతడు, “అవును” అని అన్నాడు.

184 నేను ఇట్లాడిగాను, “ఇప్పుడు, సహోదరుడా, ‘ఇక్కడికి వెళ్ళి మరియు మన భోజనము కొరకు ఖాతాలో, ఆరిజోనా రాష్ట్ర గవర్నరు నామమున సంతకము చేసి రమ్మని,’ నేను నీకు చెప్పినట్లైతే, నీవు వెళ్ళి సరిగ్గా అట్లే దానికి సంతకం చేస్తావా? కౌంటర్ వద్ద వారు దానిని అంగీకరిస్తారని నీవు అనుకుంటున్నావా?”

185 “ఏంటి,” అంటూ అతడిట్లన్నాడు, “నేను అలా అనుకోవడంలేదు.” అతడు ఇట్లడిగాడు, “మరి యేసు ఎందుకని దానిని చెప్పాడు?”

186 నేను ఇట్లు చెప్పాను, “ఇందుకే, చూడు. ఎందుకు? ‘వెళ్ళి ఆరిజోనా రాష్ట్ర గవర్నరు నామములో ఈ భోజనము కొరకు సంతకం చేయమని,’ నేను నీకు చెప్పినట్లైతే, మరి మనము ఆరిజోనా పౌరులమైయుండి, మరియు గవర్నరు ఎవరన్నది ఎరిగియుండగా, ఇంకేంటీ, దానిపై ‘శ్యాము గాడర్డ్,’ నామములో సంతకం చేయాలని నీవు ఎరిగియుంటావు. చూశావా.” నేను ఇట్లు చెప్పాను, “ఎందుకంటే, రాష్ట్ర గవర్నరు అతడే. నేను నిన్ను ప్రశ్నించాల్సిన అవసరంలేదు. గవర్నరు ఎవరన్నది నీకు తెలుసు. మరియు, ‘తండ్రి, కుమార, మరియు పరిశుద్ధాత్మ’ అని ఆయన చెప్పినప్పుడు, వారు ఎలా బాప్తిస్మము ఇవ్వబోతున్నారో ఆయనకు తెలుసు. ఆయన ఎవరన్నది వారు ఎరిగియున్నారు. ‘నా గొఱ్ఱెలు నా స్వరము వినును.’ చూశావా? చూశావా?”

అప్పుడతడు “ఓ, నేను గ్రహిస్తున్నాను,” అని అన్నాడు.

187 కానీ ఇప్పుడు, తర్వాత విషయం ఏమిటంటే, నీవు నమ్ముతావా? చూశారా? “నా మాట విని, మరియు నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు, నిత్యజీవము గలవాడు.” మరియు ఈ నూతనమైన నిత్యజీవము నీలో నివసిస్తున్నప్పుడు, అది సామర్థ్యతయైయున్నది.

188 వారు పెంతెకొస్తు వద్ద పొందుకున్న ఈ పరిశుద్ధాత్మను; ఇప్పుడు మీరు పొందుకున్నప్పుడు; మరి వారు యాంత్రికమైనవారైయున్నారు, ఇప్పుడు క్రియాశీలకమైనది రావలసియున్నది. వారు నమ్మారు. మీకు తెలుసు కదా, “మనము నమ్మినప్పుడే, మనము దానిని పొందుకున్నాము,” అని మన మంచి బ్యాప్టిస్టు స్నేహితులు మనకు చెప్తుంటారు. కానీ, వారు నమ్మినా కూడా, వారు దానిని పొందుకోలేదు.

189 అపొస్తలుల కార్యములు 19, వారు నమ్మారు, కానీ వారు దానిని కలిగిలేరు. “మీరు విశ్వసించినప్పుడు మీరు పరిశుద్ధాత్మను పొందితిరా?” చూశారా? వారు యాంత్రికపరమైన దానిని, బాగుగానే, కలిగియున్నారు, ఎందుకనగా అపొస్తలులు‐‐‐లేదా, నా భావం ఏమిటంటే, అపొల్లో వారికి బోధిస్తూ మరియు యాంత్రికపరమైన బైబిలు ద్వారా, యేసే క్రీస్తని ఋజువు చేస్తున్నాడు, అయితే వారు అప్పటికింకా క్రియాశీలకమైనదానిని పొందుకోలేదు. చూశారా? విషయం అదే. మంచిది.

190 [టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]‐‐‐యాంత్రికపరమైనది, నీవు ఆ భయానాను సంభావ్యముగా కలిగియున్నావు, వేచియుంటున్నావు.

191 ఇప్పుడు, నీవు ఆ క్రియాశీలకమైన దానిని పొందుకున్నప్పుడు, నీవు మర్త్యత నుండి అమర్త్యతలోనికి పురిగొల్పబడ్డావు. అది సంపూర్ణ శరీరమును

వాక్యమునకు లోబడేటట్లు చేస్తుంది. అది నిన్ను భిన్నంగా ప్రవర్తించేలాగా, భిన్నంగా అగుపించేలాగా, భిన్నంగా జీవించేలాగా చేస్తుంది. అది నిన్ను అసలు భిన్నంగా మార్చివేస్తుంది.

192 ఇప్పుడు చూడండి...[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]... పురిగొల్పబడినది. "ఒకప్పుడు మీరు అపరాధములచేతను అతిక్రమములచేతను, మరియు అంధకారములోను చచ్చినవారైయుండగా, ఆయన మిమ్మల్ని పురిగొల్పినాడు." దేని ద్వారా? "యేసును," ఈస్టరు ఉదయమున, "మృతులలోనుండి లేపిన ఆయనయొక్క ఆత్మ ద్వారాయైయున్నది. మరియు అది గనుక మీ మర్త్యమైన శరీరములలో నివసించినట్లైతే," ఇప్పుడు గమనించండి, "అది దానిని కూడా పురిగొల్పుతుంది, జీవములోనికి తెస్తుంది, దానిని వాక్యమునకు లోబడేటట్లు చేస్తుంది."

193 ఇప్పుడు, మీరు ఆ ఆత్మను కలిగియున్నామని చెప్పుకుంటూ, మరియు మిమ్మల్ని మీరు ఆ వాక్యము నుండి ఎలా దూరము చేసుకోగలరు? మీరు వేరే దేనిద్వారనో పురిగొల్పబడ్డారు. ఏలయనగా, అది మీ మర్త్యమైన శరీరములను వాక్యమునకు పురిగొల్పుతుంది. ఖచ్చితంగా, అది అలా చేస్తుంది.

194 అది లేకుండా మీరు పనిచేయలేరు. మీరు గనుక దానంతటినీ నమ్మనట్లైతే, మీరు కేవలం కటకటలాడుతారు. మీరు కొంత ఇంధనమును కొంత నీళ్ళను కలిగియున్నట్లైతే, మీరు ఎక్కడికీ వెళ్ళబోవడంలేదు. చూశారా? మీరు నూటికి నూరుపాళ్ళు ఇంధనాన్నే తీసుకోవలసియున్నది. మీరు అలా తీసుకోకపోతే, మీరు తడబడతారు, మరియు మీరు మీలో ఎటువంటి శక్తిని కలిగియుండరు. చూశారా? "అయితే నేను—నేను దీనిని నమ్ముతాను, కానీ నేను దానిని నమ్మను," పాంప్-పాంప్-పాంప్-పాంప్. మీరు ఎక్కడికీ వెళ్ళడంలేదు.

195 కానీ, ఓ, మీరు సంపూర్ణతను తీసుకున్నప్పుడు మాత్రం! దానిని దీనిపై ప్రకాశించనీయండి, ప్రతీ వాక్యము సత్యమే!

196 పిదప ఇప్పుడు గమనించండి, మనం ముగించుకొంటుండగా, దీనిని గమనించండి. గమనించండి, అది కేవలం భూమిలో పడియున్న ఒక చిన్న—ఒక చిన్న విత్తనమువలె ఉన్నది.

197 ఇప్పుడు, సంభావ్యంగా, మీరు పునరుత్థానమయ్యారు. మీరు మీలో పరిశుద్ధాత్మను పొందుకున్నప్పుడే మీరు పునరుత్థానమయ్యారు. సరిగ్గా అప్పుడే మీరు పునరుత్థానమయ్యారు. మీ శరీరము సంభావ్యంగా పునరుత్థానమైనది.

198 ఒక చిన్న విత్తనాన్ని చూడండి. దానిని భూమిలో నాటండి. అది ఆయనయొక్క ఊటనుండి, కుమ్మరించబడే ఆ నీటిలోనుండి త్రాగవలసియున్నది. మరియు అది త్రాగుతున్నా కొద్దీ, అది పైకి ఆయన వైపుకు నెట్టుకొని ఎదుగుతుంది, భూమిలోకి వెళ్ళిన విత్తనముయొక్క రూపములోనికి మారుతూ ఉంటుంది. చూశారా?

199 సంఘము ఆ విధంగానే వచ్చింది, నీతికరణ, శుద్ధీకరణ, పరిశుద్ధాత్మ బాప్తిస్మముగుండా వచ్చి, ఇప్పుడు వికసించే దశలో ఉన్నది. చూశారా? దేవునియొక్క ఆత్మ దానిగుండా వచ్చినది.

200 మరియు ఆ విధంగానే, లోకపు ఆత్మ కూడా క్రీస్తు విరోధిగుండా వచ్చినది, మరియు ఇప్పుడు గొప్ప సంఘముల సమ్మైఖ్యలో వికసిస్తున్నది, చూస్తున్నారా, అంతా అదేయైయున్నది.

201 మరియు ఒక వ్యక్తి కూడా ఆ విధంగానే వస్తాడు. ప్రతీది కూడా దాని ప్రకారంగానే, దేవునియొక్క ఆ కొలమానం ప్రకారంగానే జరుగుతుంది, ఎందుకనగా ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. గమనించండి, మీ మార్గమున, ఆత్మ ద్వారా నడిపించబడుతూ, పునరుత్థానముయొక్క సంపూర్ణతలోనికి ఎదగడం!

202 సూర్యుడు, s-u-n, దేవునియొక్క ఊటనుండి నీటిని త్రాగుతున్న ఆ చిన్న మొక్కను పైకి లాగునట్లే, కేవలం...చూశారా, అది ఒక్క దానిలోనుండి మాత్రమే త్రాగగలదు. ఒక్కసారి మీరు ఆ చిన్న విత్తనముపై నూనెను పోయండి; అది దానిని చంపేస్తుంది. అది నిజం. మీరు నిలువ ఉన్న మురికి నీటిని పోయండి, అసలు మంచివి కానట్టి ఎప్పటివో నీటిని, కలుషితమైనవాటిని పోయండి, అది ఎదుగుదలను అణిచివేస్తుంది. అది ఫలమును ఫలించదు. అది నిజమేనా? అయితే మీరు అసలైన తాజా వర్షపు నీళ్ళను పోయండి, ఆమేన్, దానిలో ఎటువంటి మానవ-కల్పిత రసాయనాలు ఉండవు, కేవలం ఆకాశమునుండి దానిని కురువనీయండి, మరియు ఆ చిన్న మొక్కను గమనించండి. ఆ వర్షపు నీటిలాగా దానిని ఎదుగజేసే నీళ్ళు మరేవియు లేవు. క్లోరిన్ రసాయనం కలుపబడిన నీటిని మనకు ఇవ్వడానికి ప్రయత్నించినట్లు మీరు దానిలో క్లోరిన్ ను మరియు మొదలగువాటిని కలిపి చూడండి, మరి, మొదటిగా ఏమి జరుగుతుందో మీకు తెలుసా, అది ఆ మొక్కను చంపేస్తుంది.

203 ఈనాడు విషయం అదేయైయున్నది. వారు సంఘశాఖ ఊటలో నుండి వారికి నీటిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు, మరియు అది ఎదుగుదలను అణిచివేస్తుంది. చూశారా? అయితే అతడికి దీనిని ఇవ్వండి:

> కనికరపు మంచుబిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము;
> ఆ వెలుగు రాత్రింబగళ్ళు నా చుట్టూ ప్రకాశిస్తుంది,
> యేసే, లోకమునకు వెలుగైయున్నాడు.

అప్పుడు, మీరు దానిని పొందుకుంటారు.

> మనము వెలుగులో నడిచెదము, ఆ అందమైన వెలుగులో నడిచెదము,
> కనికరపు మంచుబిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము;
> నా చుట్టూ ప్రకాశిస్తుంది!

204 ఈ మానవ-కల్పితమైన ఊటలను నా దగ్గరనుండి తీసివేయండి! "యేసుయొక్క రక్తం తప్ప, మరొక ఊట నాకు తెలియదు!" నేను ఆ ఊటను మాత్రమే తెలుసుకొనగోరుతున్నాను. ప్రభువా, వాక్యమును నాలో నివసించనిమ్ము; దానికి నీ ఆత్మతో నీరు పెట్టుము.

205 గమనించండి, ఇప్పుడు, యేసును మృతులలో నుండి లేపిన ఆ ఆత్మ, మీలో నివసించినట్లైతే, మీరు సంభావ్యంగా జీవమును కలిగియున్నారు; మీలో వాక్యమును పురిగొల్పడానికి, దానిని నమ్మునట్లు చేయడానికి, ఆత్మ ద్వారా నడిపించబడుతున్నారు. ఆ చిన్నది ఎదుగుతూ ఉండగా అది పైకి చొచ్చుకొనివస్తుంది.

206 గమనించుడి, పెంతెకొస్తు వద్ద, వారి శరీరములు ఒక నూతన జీవమునకు పురిగొల్పబడినవి. పిరికివారైన ఆ చిన్న గుంపును చూడండి.

207 నేను మిమ్మల్ని ఎక్కువసేపు ఉంచుతున్నానా? [సంఘము "లేదు," అని చెప్తున్నది.—సంపా.] చూడండి, నేను కేవలం ఇప్పుడే పుంజుకున్నాను, అంతే, బాగుగా అనిపిస్తున్నది. ఓ, మై!

208 గమనించండి, వారు పిరికివారైయున్నారు. గమనించండి. కానీ, వారు యాంత్రికమైనదానిని కలిగియున్నారు. చూశారా? అయితే వారందరు అక్కడ కూర్చొని, "ఓ, నాకు వారంటే భయం. ఓ, బయటకు వెళ్ళి ప్రకటించడానికి నాకు భయమేస్తుంది, ఎందుకంటే, ఆ గొప్ప బిషప్పులు మరియు మొదలగువారందరూ బయట అక్కడ ఉన్నారు. ఓ, చెప్పడానికి నాకు భయమేస్తుంది. ఆ యాజకులు మరియు ఆ ఇతరులు ఉండగా, నేను బహిరంగముగా దానిని చెప్పడానికి భయపడుతున్నాను, నేను ఆయనను నమ్మానని చెప్పడానికి నాకు భయమేస్తుంది. ఓ, మీరు చూడండి, నేను దానినసలు చేయలేను," అని అంటున్నారు.

209 అయితే, అకస్మాత్తుగా, క్రియాశీలకమైనది వచ్చినది. అవును. మరియు అది ఏమి చేసినది? అది లోపల వారి ఆత్మను నింపడం మాత్రమే కాదు గాని, అది వారి యాంత్రికమైనదానిని పురిగొల్పినది. వారి శరీరములు పురిగొల్పబడినవి. వారు ఇక ఎంతమాత్రమూ పిరికివారు కాదు. వారు నేరుగా ముఖాముఖిగా ప్రజల యెదుటకు వెళ్ళారు. అవును, అయ్యా. "యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా!" మరి అక్కడ, క్రియాశీలకమైనది రాకముందు, వారు కేవలం యాంత్రికమైనదై యున్నారు. చూశారా? "యెరూషలేములో నివసించువారలారా, ఇది మీకు తెలియును గాక, చెవియొగ్గి నా మాటలు వినుడి! మీరు ఊహించినట్లు, వీరు మత్తులు కారు."

210 నేను వారిలో ఒకడను. ఇది అదే! అది ఏమిటో నేను మీకు చూపిస్తాను. అది లేఖనమైయున్నది. ఇది అదే! మరియు, "ఇది అది కానియెడల, అది వచ్చేవరకు నన్ను దీనిని పట్టుకొని ఉండనివ్వండి" అని నేనెల్లప్పుడూ చెప్పాను.

211 "మత్తులు కారు, 'మరియు అంత్యదినములలో, నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును,' అని దేవుడు సెలవిచ్చుచున్నాడు,' అని యోవేలు ప్రవక్త ద్వారా పలుకబడిన సంగతి ఇదియే." చూడండి, క్రియాశీలకమైనది యాంత్రికమైనదానిలోకి వచ్చినది. వారు ఇక ఎంతమాత్రమూ భయపడలేదు.

212 పొడవైన తలవెంట్రుకలను పెంచుకున్నందుకు, లేదా మేకప్పులు వేసుకోవడం ఆపివేసినందుకు, స్త్రీలు మిమ్మల్ని చూసి నవ్వుతారని భయపడే మీరు; మీ సంఘస్థులకు లేఖనానుసారమైన బాప్తిస్మమును ఇస్తే మీ సంఘసంస్థ మిమ్మల్ని వెలివేస్తుందని భయపడే పురుషులైన మీరు; ఆ క్రియాశీలకమైన శక్తి వచ్చేవరకు

మీరు మేడగదిలో ఉండి తలుపులు మూసివేసుకొని ఉండవలసియున్నారు. అది నిజము.

213 అది వారిని మార్చివేసినది. అది వారిని పురిగొల్పినది. అది వారిని భిన్నంగా చేసినది. అప్పటినుండి, వారొక మార్పుచెందిన ప్రజలైయున్నారు. అది వారిని, ఒక పిరికివాడిగా ఉండే జీవితము నుండి, యూదాగోత్రపు సింహములా ఉండునట్లు పురిగొల్పినది. వారు ఏకంగా హతసాక్షులయ్యారు, మేకులతో సిలువలకు కొట్టబడ్డారు, తలక్రిందులుగా సిలువ వేయబడ్డారు, అగ్నితో కాల్చబడ్డారు, సింహాల గుహలోకి పడద్రోయబడ్డారు. వారిలో, ఇక పిరికివారు లేరు. మరణము వారిపై, ఇక ఎటువంటి విజయమును కలిగిలేదు. క్రియాశీలకమైనది యాంత్రికమైనదానిలోకి వచ్చినది. అవును, అయ్యా. అది వారి మర్త్యమైన శరీరమును పురిగొల్పినది.

214 ఇప్పుడు వినండి. ఋజువు కొరకు, ఇక్కడ మరొక విషయం ఉన్నది. అది వారిని ఎటువంటి ఒక విధానములో ఎంతగా పురిగొల్పిందంటే (ఏం జరిగిందో మీకు తెలుసా?) వారు పరలోక స్థలములలోనికి లేపబడ్డారు, మరియు వారి మర్త్యమైన శరీరములు ఎంతగా పురిగొల్పబడ్డాయంటే వారి భాష మారిపోయింది. అది---అది వారి భాషను పురిగొల్పినది. బైబిలు చెప్పిన విషయం అదే. మరియు, వారి మర్త్యమైన శరీరములు పురిగొల్పబడగా, వారి భాష కూడా పురిగొల్పబడినది. వారి తలంపులు పురిగొల్పబడినవి. వారి ఆత్మలు పురిగొల్పబడినవి. వారి జీవితము పురిగొల్పబడినది. వారు, మొత్తానికే పురిగొల్పబడ్డారు! వారు మాట్లాడటానికి ప్రయత్నించారు, మరియు ఇక మానవ భాషతో మాట్లాడలేకపోయారు. వారు ఒక క్రొత్తభాషలో, ఒక పరలోకపు భాషలో మాట్లాడేంతగా వారు దేవునియొక్క సన్నిధిలో పురిగొల్పబడ్డారు. ఫ్యూ! ఎటువంటి ఒక పురిగొల్పే శక్తి!

215 "యేసును మృతులలో నుండి లేపిన ఆత్మ మీలో నివసించినట్లైతే," ఓ, హల్లెలూయా, "అది మీ మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది." అది మీరు ఇదివరకు చేయని కార్యములను చేసేటట్లు చేస్తుంది. అప్పుడు వారు పూర్తిగా పురిగొల్పు శక్తితో నిండియున్నారు. చూశారా?

216 మీ శరీరము ఇక ఎంతమాత్రమూ పాపమునకు లోనైయుండదు; మీరు, మీ కోరికలు.

వాడు ఇట్లంటాడు, "బయట ఇక్కడికి రా!"

"నీ నోరు మూసుకో," అని నీవంటావు.

"ఓ, మేము అతిపెద్దవాటిని కలిగియున్నాము---"

"నీ నోరు మూసుకో." మై, నీవు ఒక పక్షిరాజైయున్నావు!

217 ఒక పెద్ద పక్షిరాజు ఎంత స్వంతంత్రంగా నడుస్తుందో మీరు ఎన్నడైనా చూశారా? అది ఒక రాబందు వలె గెంతదు, చూడండి, ప్రతీ చచ్చినదాని దగ్గరకు, మరియు నేలమీద పడియున్న అటువంటి వాటన్నిటి దగ్గరకు గెంతదు. లేదు, అయ్యా. అది దర్జాగా నడుస్తుంది.

"నీ నోరు మూసుకో,"

"ఓ, ఇక్కడ మంచి విందు ఉన్నది."

218 "నా కొరకు కాదు. చూడండి, నా కోరికలు మారినవి. నా ఆకలి అభిరుచి భిన్నమైనది. 'ఏలయనగా మనుష్యుడు లోకముయొక్క పోకడలతో కాదు గాని, దేవుని నోటినుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును." నిజంగా పురిగొల్పబడిన ఒక పక్షిరాజు దానివలనే జీవిస్తుంది. ఆమేన్!

219 ఓ, మరియు ఆయన క్రీస్తును సమాధిలో నుండి లేపాడు, నీలో నివసిస్తూ, నీ మర్త్యమైన శరీరమును ఆయన సన్నిధిలోనికి పురిగొల్పాడు. నీవు దానిని గుర్తించావు. నీవు ఇక ఎంతమాత్రమూ ఒక పీతిరిగ్రద్దవు కావు. నీవు ఒక పక్షిరాజైయున్నావు. నీకు లోకకార్యములు అవసరము లేదు. నీవు దేవుని కుమారుడవు మరియు కుమార్తెవైయున్నావు. లోకమునకు ఏమియు తెలియనటువంటి ఒక ఊట వద్ద నీవు విందునారగిస్తున్నావు. నీవు దానిని త్రాగుతున్నావు. ఎవరో ఒకరికి తెలుసు---దాని గురించి లోకమునకు ఏమీ తెలియదు. లోకమునకు దాని గురించి ఎన్నడూ ఏమియు తెలియనటువంటి దాచబడిన మన్నాను నీవు తింటున్నావు, ఏలయనగా నీవు ఒక పక్షిరాజువైయున్నావు. నీవు దానిని చేరుకోగలిగే చోటునకు నీవు పురిగొల్పబడ్డావు. నీవు దానిని దిగువున ఇక్కడ పొందుకోలేవు, నీవు పైన ఇక్కడికి రావలసియున్నది. నీవు పురిగొల్పబడవలసియున్నావు, పైన అక్కడికి లేపబడవవలసియున్నావు, కావున అది పురిగొల్పుతుంది.

220 వారు ఏమి చేశారు? వారు మరొక భాషలో మాట్లాడినారు. వారు మాట్లాడారని బైబిలు గ్రంథము చెప్పినది. "వారు ఆకాశము క్రిందనున్న ప్రతీ భాషలో మాట్లాడినారు."

221 మీరు దానిని ఊహించగలరా, అక్కడున్న ఆ మర్త్యమైన శరీరములు, "సరే, ఇప్పుడు, నేను దీనిని నమ్మగలనో లేదో నాకు తెలియదు," అని చెప్పడాన్ని ఊహించగలరా?

222 మరి ఉన్నట్టుండీ, వారు ఎంతగా పురిగొల్పబడ్డారంటే ఆ అల్లాడించబడుతున్న పన ద్వారా, యూదాగోత్రపు సింహముయొక్క ధైర్యము వారిలోకి కుమ్మరించబడినది. ఓ, తన స్వంతవారిని పిలచుటకు ఆ పక్షిరాజు వచ్చినది! "మరియు వారు మరణమువరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు." ఆమేన్.

మరియు ఈ పరిశుద్ధాత్మ సువార్త కొరకు మరియు
దానియొక్క కెంపువంటి ప్రవాహము కొరకు
ఇంకా అనేకులు తమ ప్రాణ రక్తమును ఇవ్వబోతున్నారు.

223 మరియు అంత్యదినములో వధువులో, కుమారుడు మరలా ప్రత్యక్షపరచబడవలసి యున్నాడు; ఆ పురిగొల్పే శక్తి రావలసియున్నది, ఈ చచ్చిన సంఘుశాఖలలో నుండి మరియు మతసిద్ధాంతములలో నుండి, సజీవ దేవునియొక్క సజీవ వాక్యమునకు వారిని పురిగొల్పవలసియున్నది. ఓ!

224 అసలు, అది వారిని నూతన జీవములోనికి పురిగొల్పినది. ఇప్పుడు అది మనకు కూడా అదే కార్యమును చేస్తుంది. గమనించండి, అప్పుడు, ఆ పురిగొల్పే శక్తిలో వారు ఎంతగా పురిగొల్పబడ్డారంటే! ఇప్పుడు నేను---

ఇప్పుడు జాగ్రత్తగా వినండి. నేను మీకు చూపించడానికి ప్రయత్నిస్తున్నాను.

225 ఆ పురిగొల్పే శక్తి వారి అంతరాత్మలో మాత్రమే కాదు గానీ, అది వారి మీదంతటా ఉన్నది. అది...పురిగొల్పడానికి ఆ క్రియాశీలకమైనది లోపలికి రావడం మాత్రమే కాదు గానీ, అది యాంత్రికమైనదానిని పురిగొల్పినది. నేనేమి చెప్తున్నానో మీరు గ్రహిస్తున్నారా? వారి నాలుకలు వేరే భాషలో మాట్లాడేంతగా వారు పురిగొల్పబడ్డారు. వారు తమ చేతులను ఉంచేంతగా, క్రీస్తుయొక్క పునరుత్థానపు శక్తిచేత పురిగొల్పబడ్డారు...వారు రోగుల మీద తమ చేతులుంచినప్పుడు, అట్టివారు బాగయ్యేంతగా, పురిగొల్పే శక్తిచేత వారు పురిగొల్పబడ్డారు. "అది మీ మర్త్యమైన శరీరమును పురిగొల్పినది." తమ చేతులుంచడం ద్వారా, వారు స్వస్థత పొందారు.

226 మరియు దేవునితో వారి సహవాసమును ఆత్మ పురిగొల్పినది, అలాగే వారు దేవునియొక్క సన్నిధిలోనికి ఎంతగా పురిగొల్పబడ్డారంటే, ఒక వ్యక్తి చనిపోయి మరియు అతని ఆత్మ వెళ్ళిపోయిన తర్వాత కూడా, అది అతణ్ణి తిరిగి జీవమునకు పిలిచినది. ఆమేన్! మహిమ! ఇప్పుడు నేను భక్తిపరవశుడను అవుతున్నాను.

227 అది నిజము, పురిగొల్పబడ్డారు! ఆయనయొక్క పునరుత్థానము ఆయన కొరకు మాత్రమే కాదు, కానీ ఇచ్ఛయించువారందరి కొరకు, అక్కడ పడియున్న ఈ ముందుగా నిర్ణయించబడిన విత్తనము కొరకైయున్నది. పురిగొల్పడం, మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది!

228 వారు రోగుల మీద చేతులుంచగా; వారు స్వస్థత పొందారు. వారు ప్రార్థించారు; వారు ఆత్మలో దర్శనములు చూశారు, చనిపోయినవారిని తిరిగి జీవములోనికి పిలిచారు. అది నిజము. "మర్త్యమైన వారి శరీరమును పురిగొల్పినది."

229 అది నీ లోపలికి వచ్చినట్లైతే; అది వచ్చినట్లైతే...ఇప్పుడు, అది వచ్చిందని నీవు చెప్పవచ్చు; కానీ అది నిజంగా వచ్చినట్లైతే, ఈ సూచక క్రియలు దానిని వెంబడిస్తాయి, మీరు చూడండి. "అది నీ మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది." అది నిన్ను పురిగొల్పుతుంది.

230 ఇప్పుడు, గమనించండి, దేవునియొక్క సన్నిధిలో పురిగొల్పుతుంది. ఎందుకని? యేసును సమాధిలో నుండి లేపినది దేవునియొక్క ఆత్మయేయైయున్నది. మరియు, దేవునియొక్క ఆత్మ, "నేను వారికి నిత్యజీవమును అనుగ్రహిస్తాను," మీరు దానిని వెదికితే, అది గ్రీకు పదము నుండి వచ్చినది, జోయీ, అది నీలో కదలాడి మరియు పిదప (వారి) వారి మనస్సులను కూడా అది పురిగొల్పుతుంది.

231 ఇప్పుడు చూడండి. ఆ ఆత్మ మీలో నివసిస్తుందని మీరు ఎలా చెప్పగలరు? సరియైనదని మీరు అనుకున్న ప్రతి కార్యమును మీరు చేసినా గాని, మీరు దానిని కలిగియున్నారా లేదా అనేదానికి ఋజువు ఏమిటో వినండి. క్రీస్తులో ఉన్న ఆత్మ మీలో ఉన్నట్లైతే, అది మిమ్మల్ని కూడా వాక్యమునకు పురిగొల్పుతుంది, ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు. మరియు దానికి వ్యతిరేకంగా, అది మిమ్మల్ని, వాక్యమునుండి దూరంగా పురిగొల్పుతున్నట్లైతే, అప్పుడది క్రీస్తుయొక్క ఆత్మ కాదు!...నీవేమి చేసినా లెక్కలేదు, అది నిన్ను వాక్యములో నడిపించేవరకు

అంతే. “నా గొఱ్ఱెలు నా స్వరమును వినును, మరియు అవి ప్రతి మాటవలన బ్రతుకును,” ప్రతీ మాట! ఈ మధ్యనే ఒక రోజు నేను దాని మీద మాట్లాడుతున్నాను.

232 నా స్వంత తల్లి, ఇప్పుడు ఆమె వెళ్ళిపోయినది, మరియు ఆమె చాలా వింతైన స్త్రీయైయున్నది. మరియు ఆమె, మీకు తెలుసు కదా, ఆమె సగం ఇండియన్ అయ్యున్నది, మరియు ఆమె వింతైన మనిషి. అయితే ఆమె కలలు కనని వ్యక్తియైయున్నది. అయితే...ఆమె తన జీవితకాలమంతటిలో కేవలం నాలుగు లేదా ఐదు కంటే ఎక్కువ కలలను కన్నదని, నేను అనుకోవడంలేదు. అయితే ఆమె కలగన్న ప్రతీసారి కూడా అది నిజమైయుండేది. ఆమెకు ఒక కల వచ్చిందంటే, అది నిజమే అవుతుంది.

233 అనేక సంవత్సరాల క్రితం, నేను మొట్టమొదట ప్రసంగించడం ప్రారంభించినప్పుడు ఒకసారి ఏం జరిగిందో నాకు జ్ఞాపకమున్నది. అప్పుడు మేము సరిగ్గా ఇక్కడే ఈ రోడ్డులో, సరిగ్గా పైన ఇక్కడ నివసిస్తున్నాము. ఈ సంఘములో సరిగ్గా ఇక్కడే నేను బోధిస్తూ ఉన్నాను. మరియు ఆమె ఒక కలగన్నది, అదేమిటంటే నేను ఇక్కడ మూడు మెట్ల ప్రక్కన నిలబడియున్నానట. మరియు నేను నిలబడి, ప్రతియొక్కరికీ, వారు రాజమార్గములోకి రావడానికిముందు వారు తప్పకుండా ఈ మూడు మెట్లను ఎక్కవలసియున్నదని బోధిస్తున్నానట. మరియు రాజమార్గము పైన ముత్యము-వంటి తెల్లని గీత ఒకటి ఉన్నదట, అది నేరుగా ఆ——ఆ——ఆ పరలోక ద్వారములలోకి, ఆ ముత్యపు గవినిలోనికి వెళ్తున్నదట. మరియు ఆ ముత్యము ఈ మెట్లు దాటినంక పైన పరచబడియుందట. మరి ఈ దినమున నా వర్తమానం ఖచ్చితంగా అది కాదా: నీతికరణ, శుద్ధీకరణ, పరిశుద్ధాత్మ బాప్తిస్మము! మరియు ఆ రాజమార్గములో నడవగలగడానికి ఒక వ్యక్తి ఈ మూడు మెట్ల మీదనుండి రావలసియున్నదని నేను చెప్తూ ఉన్నానట. మరియు ఇట్లు చెప్పింది...

234 ఒక స్త్రీ అక్కడికి వచ్చిందట. ఇప్పుడు, ముప్పై-ఐదు సంవత్సరాల క్రితం ప్రజలు ఎటువంటి బూట్లు వేసుకునేవారో మీకు తెలుసు. ఒక స్త్రీ అక్కడికి వచ్చిందట, ఈ రోజు ఎలాంటివాటిని వేసుకుంటారో అటువంటి పెద్ద, ఎత్తు-చెప్పులను వేసుకుందట. మరియు ఆమె అక్కడికి వచ్చిందట. మరియు నేను, “సహోదరీ, ఒక్క నిమిషం ఆగు. నీవు వాటితో ఆ రాజమార్గములో నడవలేవు,” అని చెప్పానట. మరియు నేను, “నీవు——నీవు, నీవు దానిని చేయలేవు,” అని అన్నానట.

235 మరియు ఆమె ఇట్లన్నదట, “ఆహ్!” ఆమె ఇట్లన్నదట, ఆ మిగతా స్త్రీల వైపు చూసి, “అతడు చెప్పేది నమ్మకండి. అతడు పిచ్చివాడు. చూశారా? అతణ్ణి నమ్మకండి. నేను నీతిమంతురాలిగా తీర్చబడి, శుద్ధీకరించబడి, పరిశుద్ధాత్మతో నింపబడి, మరైనను వాటిని వేసుకొని నడవగలనని, నేను మీకు చూపిస్తాను,” అని అన్నదట. మరియు ఆమె...నేను ఆమెను వెళ్ళనిచ్చానట. ఆ విషయంలో ఇక అంతకంటే ఏమి చేయలేకపోయాను, ఆమెను ఆపలేకపోయాను. మరియు ఆమె ఆ రాజమార్గమున పైకి దూకిందట. మరియు ఆమె వెనుకకు తిరిగి సహోదరి పైపు చూసి, “చూశారా, నేను మీకు చెప్పాను కదా!” అని అన్నదట. ఆమె పరుగెత్తడం మొదలు పెట్టిందట, మరియు ఆమె...

236 మీకు తెలుసా, “వారు మెడచాచి నడుతురు,” అని యెషయా 5వ అధ్యాయంలో బైబిలు చెప్పినట్లుగానే ఉన్నది. వారు ఆ విధంగా

చేయవలసియున్నది; వారు ముందుకు ఒరిగిపోతారు, చూశారా. "కులుకుతూ..." వారు అలాగు చేయవలసియున్నది, మెలికెలు తిరుగవలసియున్నది, "వారు నడుస్తుండగా కులుకుతూ, వారి ఎత్తు చెప్పులతో గజ్జలు మ్రోగిస్తున్నారు; చూశారా, కడవరి దినములలో సీయోను కుమార్తెలు అట్లుందురు."

237 మరియు ఆమె ఎంత త్వరగా పరుగెత్తగలదో అంత వేగంగా, ఆమె ఆ రాజమార్గము మీద వెళ్ళడం మొదలుపెట్టిందట. మరియు, కొద్దిసేపైన తర్వాత, ఆ మార్గము ఇరుకుగా మరియు ఇంకా ఇరుకుగా అయిపోయినది. ఆమె తూలడం మొదలుపెట్టిందట, ఆ విధంగా కులుకుతూ, మరియు ఆమె వెళ్ళిపోయిందట.

238 మరియు, "ఆ మంటల జ్వాలలోకి మరియు ఆ పొగలోకి పడి, అలాగే ఇంకా లోపలికి వెళ్ళిపోతూ, ఆమె అరిచిన భయంకరమైన అరుపులు, నా జీవితంలో నేను విన్నట్టి అత్యంత భయంకరమైన అరుపులైయున్నవి" అని అమ్మ చెప్పింది. నేను "వెనుకకు తిరిగి మరియు, 'చూశారా?' అని అన్నాను," అని చెప్పింది.

239 ఆమె ఒక్క వాక్యమునకు తప్ప అన్నిటికీ విధేయత చూపింది, చూడండి, ఒక్క వాక్యమునకు తప్ప అన్నిటికీ. నిశ్చయంగా, పెంతెకొస్తు స్త్రీలు రక్షించబడి, శుద్ధీకరించబడి, మరియు పరిశుద్ధాత్మతో నింపబడి, మరియు పిదప విఫలమవ్వగలరు. ఖచ్చితంగా. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, వచ్చు ప్రతి మాటవలన జీవించును." చూశారా? చూశారా? మరియు ఆమె దానిలో విఫలమైనది. మరియు నేను చెప్పినట్లుగా, చూడండి, ఆమె లోపలికి, ఏమీ కాకుండానే వెళ్ళినది, కానీ, చూడండి, ముందు ఏమున్నదని చెప్పబడుతున్నదో, దానిని వినడంలో ఆమె విఫలమైంది. మరియు ఆయన శిష్యుల ద్వారా, అపొస్తులుల ద్వారా, మరియు అపొస్తులులయొక్క మరియు ప్రవక్తలయొక్క బోధ ద్వారా, మరియు మొదలైనవారి ద్వారా సువార్తను వ్రాశాడు, మరైనను వారు వినరు.

240 ఇప్పుడు ఈ పురిగొల్పే శక్తిని, జోయీా ని గమనించండి, వాక్యమును తీసుకొనివస్తున్నది, అప్పుడు క్రీస్తులో ఉన్న మనస్సు మీలో ఉంటుంది. నేను మీకు ఏమి చూపించడానికి ప్రయత్నిస్తున్నానంటే, మీరు, మీరు లేచినప్పుడు, దేవుడు యేసును మృతులలోనుండి లేపినప్పుడు, ఆయన మిమ్మల్ని కూడా లేపాడు. మరియు ఆయనతో కూడా, జీవమునకు పురిగొల్పాడు, మీరు ఇప్పుడు జీవమునకు పురిగొల్పబడియున్నారు, మీరు అప్పుడు ఆయన ఆలోచనలలోని ఒక గుణలక్షణం మాత్రమే అయినప్పటికినీ, దేవుడు ఆయనలో అందరినీ, పూర్తయిన స్థాయిలో చూశాడు, అర్థమైందా. దేవుడు ఆ శరీరమును చూసినప్పుడు...

241 గెత్సేమనె తోటలో ఆత్మ ఆయనను విడిచివెళ్ళినది. ఆయన ఒక మనుష్యునిగా, మరణించవలసియున్నది. స్నేహితులారా, గుర్తుంచుకోండి, ఆయన దానిని చేయవలసిన అవసరంలేదు. అది దేవుడైయున్నాడు. దేవుడు ఆ శరీరమును అభిషేకించాడు, మరి అది మానవ శరీరమైయున్నది. మరియు ఆయన... ఆయన, ఒక దేవునిగా అక్కడికి వెళ్ళియుంటే, ఆయన ఆ రకమైన చావుతో ఎన్నడూ మరణించియుండేవాడు కాదు; దేవుడిని చంపలేరు. అయితే ఆయన దానిని చేయాల్సిన అవసరంలేదు.

242 కానీ, గుర్తుంచుకోండి, ఆయన నిన్ను తనలో కలిగియుండి అక్కడికి వెళ్ళాడు. చూడండి, దేవుడు అప్పటికింకా వధువును పెండ్లికుమారునిలో నుండి వేరు చేయలేదు. కాబట్టి దేవుడు దిగువున క్రీస్తుయొక్క శరీరము వైపు చూసినప్పుడు, ఆయన స్త్రీని మరియు పురుషుడిని ఇద్దరినీ చూశాడు. ఆ ఒక్క శరీరములోనే అంతా విమోచించబడినది. చూశారా? వారు ఒక్కటే, ఒకటేయైయున్నారు, అదే వాక్యమైయున్నారు. పెండ్లికుమారుని గురించి పలికిన అదే వాక్యము, పెండ్లికుమార్తె గురించి పలుకుచున్నది.

243 సరి, వధువు వచ్చి, మరియు ఆయన గురించి వాగ్దానము చేయబడిన ప్రతిదానిని ప్రత్యక్షపరచడంలో విఫలమవ్వడమనేది ఎలా జరుగుతుంది; మరియు పెండ్లికుమారుడు వచ్చి, మరి ఆయనే ఆ వధువుగా ఉండకపోవడమనేది ఎలా జరుగుతుంది? అయితే ఆయన ప్రతిదానిని చేసి, చివరకు తననుతాను మృతులలో నుండి లేపుకొనుట ద్వారా కూడా దానిని ఋజువుచేసినప్పుడు, తర్వాత, అప్పుడు వధువు కూడా అదే విధంగా చేయాల్సిన అవసరంలేదా, ఈ అంత్య దినములలో ఆమె ఏమైయుంటుందని వాక్యము చెప్పినదో సరిగ్గా అదేయైయుండవలసిన అవసరంలేదా? మలాకీ 4 గుండా ఆమె తిరిగి రావొద్దా? సొదొమ దినములలో ఉన్నట్లుగా ఆమె ప్రత్యక్షపరచబడకూడదా? లోకము సరిగ్గా అది ఉన్న విధంగా ఉండకూడదా? ఈ సంగతులు మనకు తెలియజేయబడిన దేవుని వాక్యముయొక్క పరిపూర్ణమైన గుర్తింపు కావా?

244 సరి, స్నేహితులారా, నేను మిమ్మల్ని ఎక్కువసేపు ఉంచుతున్నానని నాకు తెలుసు, భోజనమునకు ఇంకా పదిహేను నిమిషాలున్నవి, అయితే బహుశా అప్పటికల్లా నేను ముగిస్తానేమో. కానీ గమనించండి, ఇటు చూడండి, అది ఎటువంటి ఒక పరిపూర్ణమైన విషయముగా ఉన్నది కదా. నేను మిమ్మల్ని మరలా ఎప్పుడు చూస్తానో నాకు తెలియదు. చూశారా?

245 చూడండి, దీనిని గమనించండి. అయితే దేవుడు పెండ్లికుమారునిలో పెండ్లికుమార్తెను ముందుగానే చూశాడు. హల్లెలూయా! గమనించండి, ఆదామువలె, తన భార్యను రక్షించడానికి, ఆయన ఆమెతోపాటు వెళ్ళాల్సివచ్చింది. ఆదాము తానేమి చేస్తున్నాడో ఎరిగియున్నాడు; హవ్వకు తానేమి చేస్తున్నదో తెలియదు, కానీ ఆదాము తన భార్యతో కలిసి బయటకు నడిచివెళ్ళాడు. చూశారా? మరియు యేసు తన భార్యయొక్క స్థానమును తీసుకొని మరియు ఆమె కొరకు పాపముగా మారాడు. గుర్తుంచుకో, నీవు ఆయన స్థానములో నిలబడగలుగునట్లు, ఆయన నీ వలె మారాడు, ఆయన నీ శిక్షను తీసుకున్నాడు. నీవు ఆయన స్థానములో నిలబడగలుగునట్లు, ఆయన నీ స్థానములో నిలబడ్డాడు. ఎటువంటి ఒక ప్రేమ! ఎటువంటి సహవాసము! మనము దానిని ఎలా నిరాకరించగలము? స్నేహితుడా, ఆయనను ప్రేమించడం కాకుండా మనం ఇంకేమి చేయగలము? గంటలు తరబడి నేను దాని గురించి మాట్లాడగలను, కానీ మనము కొద్దిగా ముందుకు వెళ్దాము.

246 ఎలాగంటే ఈనాటి పెంతెకొస్తు అనుభవము, మరియు వాగ్దానము చేయబడినట్లుగా, ఈ అంత్యదినములలో పరిశుద్ధాత్మ రావడం, ఒక హక్కు పత్రమునకు సంగ్రహ హక్కు పత్రమువలె ఉన్నది. చూశారా?

247 ఇప్పుడు, మీరు ఒక హక్కు పత్రాన్ని పొందుకోవచ్చు. నిశ్చయంగా. చూశారా? మీరు ఒక స్థలముయొక్క హక్కు పత్రమును పొందుకోవచ్చు, కానీ ఇంకను అది మీదని చెప్పలేము. లేదు, అయ్యా. ఎప్పుడో గతంలో ఉన్న ఎవరో ఒకరు వచ్చి దాని మీద దావా వేయవచ్చు. కానీ మీరు ఒక సంగ్రహ హక్కు పత్రమును పొందుకున్నప్పుడు మాత్రం, ఆ వెనుక పునాది నుండి, దానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతీది కొట్టివేయబడిందని అది చూపిస్తుంది. అది సరియేనా?

248 మరియు ఒక వ్యక్తి తాను వాక్యమును నమ్ముతున్నానని చెప్పినప్పుడు, మరియు పిదప పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, అది ఆ హక్కు పత్రానికి ఒక సంగ్రహ హక్కు పత్రమైయున్నది. మరియు మీరు ఆ సంగ్రహ హక్కు పత్రమును కలిగియున్నప్పుడు, దానిలోని ప్రతీ అణువు మీకు చెందియున్నదని, మరియు దానిలో ఉన్న ప్రతీది మీకు చెందియున్నదని, అది మీకు అనుమతినిస్తుంది. ఆమేన్! మరియు ఆ వెనుక జగత్తుపునాది వేయబడకముందే దేవుడు దేనినైతే చూశాడో, మరియు దేని పేరునైతే జీవగ్రంథములో పెట్టాడో; మరి ఏదైతే ఒక పురుషుడు మరియు స్త్రీ ద్వారా జన్మించి, మరియు పాపమునకు లోనై, మరియు పాప విషయములో దోషిగా ఉన్నదో, అట్టి ఈ హక్కు పత్రము మీదకు పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, అది మనకు సంగ్రహ హక్కు పత్రాన్ని ఇస్తుంది. అయితే నేను దానిని నమ్మినప్పుడు, నేను హక్కు పత్రమును పొందుకున్నాను; కానీ పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, అది నాకు వ్యతిరేకమైన ప్రతీది కొట్టివేయబడిందనుటకు సంగ్రహ హక్కు పత్రమైయున్నది, దానిని నా తల్లి చేసినా, నా తండ్రి చేసినా, నా నానమ్మ చేసినా లెక్కలేదు---

249 కొద్ది క్షణముల క్రితం నేను ప్రార్థించినట్టి, ఆ మూర్ఛవ్యాధి గల చిన్న బిడ్డవలె ఉన్నది, తన అమ్మమ్మ తాతయ్యల నుండి అది తనకు సంప్రాప్తించినది. ఆ మూర్ఛవ్యాధి, వారసత్వంగా ఆ బిడ్డకు ప్రాకిందని, నేను చెప్పాను.

250 కానీ ఆ సంగ్రహ హక్కు పత్రము వచ్చినప్పుడు మాత్రం, అది సమస్తమును కొట్టివేసినది, తొలగించివేసినది. అప్పుడు నేను ఒక సంగ్రహ హక్కు పత్రాన్ని కలిగియున్నవాడినయ్యాను. ఆమేన్! మరియు క్రీస్తును మృతులలో నుండి లేపిన ఆత్మ ఎంత వాస్తవమో అంతే వాస్తవంగా, నేను ఆ శరీరములో భాగమైయున్నానని ఒక సంగ్రహ హక్కు పత్రాన్ని నేను కలిగియున్నాను, అంత్య దినమున జరుగునని ఆయన వాగ్దానము చేసినట్లు, పరిశుద్ధాత్మయొక్క సంపూర్ణ ధృవీకరణ ఆ వాక్య శరీరమును, సరిగ్గా ఆయనలో జీవింపజేసినట్లే జీవింపజేయడం ద్వారా దానిని కలిగియున్నాను. సంగ్రహ హక్కు పత్రము! యేసుక్రీస్తుయొక్క రక్తము ద్వారా, నా పాపములన్నీ కొట్టివేయబడినవి, మీ పాపములన్నీ కొట్టివేయబడినవి, మరియు కృప ద్వారా, ముందుజ్ఞానము ద్వారా దేవుడు నాకు ఇచ్చిన హక్కు పత్రమునకు సంగ్రహ హక్కు పత్రముగా పరిశుద్ధాత్మ వచ్చాడు. ఓ, మై!

251 మీరు దేని గురించి భయపడుతున్నారు? ఆయన ఇట్లు చెప్పడంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు, “భయపడకుము; నేను మృతుడనైతిని గానీ తిరిగి లేచియున్నాను; మరియు నిరంతరము సజీవుడనైయున్నాను; మరియు మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపుచెవులను కలిగియున్నాను.” దేని గురించి చింతించకండి. మరణము సైతం మిమ్మల్ని బాధించబోవడంలేదు. గమనించండి. ఎంతటి మనోహరమైన విషయం!

ఇప్పుడు మనం త్వరగా కొనసాగించుదాము.

252 సంగ్రహ హక్కు పత్రం! అప్పు తీర్చివేయబడినది. దానికి వ్యతిరిక్తమైన ప్రతీది కొట్టివేయబడినది. హా-హా-హా! మహిమ! నేను విచిత్రంగా ప్రవర్తించవచ్చును, కానీ నాకు సంతోషంగా అనిపిస్తున్నది. గమనించండి. చూశారా? ఓ, సంగ్రహ హక్కు పత్రం, దాని అర్థమేమిటో మీరు గ్రహిస్తున్నారా? సహోదరుడా, దాని అర్థమేమిటో నీవు గ్రహిస్తున్నావా? నీ నుండి దానిని తీసివేయగలిగేది ఏదియు లేదు. ఆమేన్. నేను ఒక హక్కుదారుడనైయున్నాను. ఆమేన్. ఎటువంటి ఒక---

253 అది ఏ హక్కు పత్రము? ఆయనయొక్క మరణము, సమాధి, మరియు పునరుత్థానము ద్వారా నా లాభములను పొందుకున్నాను. నేను ఆయనగా మారడానికి, ఆయన నావలె మారాడు. ఇప్పుడు, నేను ఒక కుమారుడనై, మరియు ఆ సంగ్రహ హక్కు పత్రమును కలిగియుండుటకు, ఆయన ఒక పాపిగా మారినాడు, ఆమేన్. "ఏలయనగా నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడించును," చూడండి, సంగ్రహ హక్కు పత్రము!

ఇప్పుడు త్వరగా, ముందు---మనకింకా పది నిమిషాలు ఉన్నాయి.

254 ఇప్పుడు మనము, త్వరగా, ఆత్మయొక్క పురిగొల్పును గమనించుదాము. మీకు అర్థమయ్యేటట్లు నేను మీకు కొన్ని గురుతులను చూపించబోతున్నాను. చూడండి, ఏమిటో గమనించండి, ఈ "పురిగొల్పే శక్తి" అనేది నా అంశమైయున్నది. కుమారుడు తిరిగిలేచిన తర్వాత, పెంతెకొస్తు వద్ద అది వారిపై ఏమి చేసినదో చూడండి, అది వారికి ఏమి చేసినదో చూడండి, ఆ పురిగొల్పే శక్తి వారికి ఏమి చేసినదో చూడండి. అది వారిని పురిగొల్పినది.

255 ఇప్పుడు స్తెఫనుపై అది ఏమి చేసినదో మనము చూద్దాము. స్తెఫను పూర్తిగా ఆ పురిగొల్పే శక్తితో నిండియున్నాడు. అది నిజము కాదా? చూడండి, అతడు పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండియున్నాడు. అది అతడిని భయపడేటట్లు చేయలేదు. అతడు ఇట్లన్నాడు, "వంచని-మెడలు గలవారలారా మరియు హృదయమునందు మరియు చెవులయందు సున్నతి పొందనివారలారా, మీరు ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మను ఎదురిస్తున్నారు; మీ పితరులు చేసినట్లే, మీరును చేస్తున్నారు. మీ పితరులు, ఆ నీతిమంతుని రాకడను గూర్చి తెలియజేసిన ప్రవక్తలలో ఎవరిని రాళ్ళతో కొట్టి చంపకుండా వదిలిపెట్టారు?" ఓ, మై! అది అతనికి దేనినో చేసినది. నిశ్చయంగా, అతడు పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండియున్నాడు.

మరియు వారు ఇట్లన్నారు, "మనం వాడిని వదిలించుకుందాము!"

256 మరియు అతడు చనిపోతునప్పుడు, వారు అతణ్ణి రాళ్ళతో కొట్టారు; మరియు అతని బలహీనమైన చిన్న తలకు, దానికి ఆ రాళ్ళు తగులుతూ ఉన్నాయి. అతడు పైకి చూసి మరియు, "పరలోకము తెరువబడుట నేను చూస్తున్నాను," అని అన్నాడు. పురిగొల్పే శక్తి పనిచేస్తున్నది. "పరలోకము తెరువబడి మరియు యేసు, దేవుని కుడి పార్శ్వమున నిలబడియుండుటను నేను చూస్తున్నాను." పురిగొల్పే శక్తి స్తెఫనుకు చేసినది అదేయైయున్నది.

257 గమనించండి, మరొక వ్యక్తి ఈ పురిగొల్పే శక్తిని కలిగియున్నాడు, అతని పేరు ఫిలిప్పు. అతడు ఎంతగానో పురిగొల్పే శక్తితో నిండియున్నాడు. ఎంతగా అంటే అతడు సమరయలో ఒక పెద్ద గొప్ప కూటమును కలిగియుంటున్నాడు.

దయ్యములు వెళ్ళగొట్టబడుచున్నవి. ప్రజలు యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుతున్నారు. వారు ఒక మంచి కూడికను కలిగియుంటున్నారు. మరియు ఆత్మ అతనితో మాట్లాడినది, ఓ, ఆ—ఆ క్రియాశీలకమైనది, క్రిందకు దిగివచ్చినది, మరియు “ఈ ఉజ్జీవమును విడిచిపెట్టుము,” అని అది చెప్పినది. కానీ దైవసేవకులు ఏమంటారు? వారు ఏమి చెప్తారన్నదానితో ఎటువంటి సంబంధమూ లేదు. చూశారా? అతడు పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండియున్నాడు. అతడు ఇంధనమును కలిగియున్నాడు, మరియు ఆ—ఆ క్రియాశీలకమైనది అతని మీద కుమ్మరించబడుచున్నది. “బయట ఆ ఎడారిలోకి వెళ్ళు,” అని అది చెప్పినది.

258 మరియు అక్కడ అతడు ఒక నపుంసకుడిని కనుగొన్నాడు, మరియు అతనికి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మమిచ్చాడు; ఐతియోపీయకు వర్తమానమును తీసుకెళ్ళిన, ఒక్క వ్యక్తియైయున్నాడు. అది నిజమేనా? మరియు అతడు దేవునికి విధేయుడయ్యాడు.

259 మీరు గనుక ఎన్నడైనా యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందనట్లైతే, దేవునికి విధేయతతో, దానిని చేయండి, మరియు అప్పుడు ఆ పురిగొల్పే శక్తి మిమ్మల్ని పట్టుకోవడాన్ని గమనించండి. చూశారా?

260 స్తెఫను ఈ గొప్ప కార్యమును చేసినప్పుడు...లేదా, స్తెఫను కాదు. అయితే ఫిలిప్పు ఆ గొప్ప ఉజ్జీవమును విడిచిపెట్టి మరియు దేవుని ఆజ్ఞలకు లోబడే, ఈ గొప్ప కార్యమును చేశాడు, అతడు నెరవేర్చినప్పుడు, ఎలాగంటే...దేవునికి విధేయతతో ఈ నపుంసకునికి బాప్తిస్మము ఇవ్వడంవలన, అతడు పురిగొల్పే శక్తితో ఎంతగా నింపబడ్డాడంటే, అది అతణ్ణి కొనిపోయినది. “మృతులలో నుండి యేసును లేపిన ఈ ఆత్మ మీలో ఉన్నట్లైతే, అది మీ మర్త్యమైన శరీరములను పురిగొల్పుతుంది.” అతడు బహుశా నూటయాభై మైళ్ళ దూరం వరకు, వేరే ఏదో స్థలములో, మరొక ఊరిలోకి ప్రవేశించేవరకు, ఫిలిప్పు అసలు కనబడలేదు. అది అతని మర్త్యమైన శరీరమును పురిగొల్పినది. అతడు దానిని ఎలా చేశాడు? అతడు పూర్తిగా పురిగొల్పే శక్తితో నింపబడ్డాడు.

261 ఓ, జీవముగల దేవుని సంఘమా, ఈ దినమున మనమిక్కడ పోషించబడుతున్న ఈ చక్కెరపీకల-రొమ్ముల మీద మనము ఆధారపడలేము. పరిశుద్ధాత్మచేత పురిగొల్పబడేంత వరకు, మనము పురిగొల్పే శక్తితో నింపబడి, మరియు ప్రార్థించుకొనియుండవలసి యున్నాము! మనము ఏదో ఒక రోజు, ఆ ఎత్తబడుటలో, కొనిపోబడవలసియున్నాము. అవును, అయ్యా. ఆమేన్! ఓ, మై!

262 ఆ మాటకు మన్నించండి. ఒక తల్లి, చిన్న బిడ్డ కొరకు మనం వినియోగించే, ఆ చిన్న సంచులను తయారు చేసేదాని గురించి నేను ఆలోచిస్తున్నాను. మీలో పాతకాలపు తల్లులకు అది గుర్తుంటుంది. ఆ చిన్న బిడ్డ పెద్దగా కేకలు వేస్తూ ఏడ్వడం మొదలుపెట్టినప్పుడు; మీరు కొంచెం కాఫి పొడిని మరియు కొద్దిగా చక్కెరను తీసుకొని, దానిని ఒక గుడ్డ ముక్కలో చుట్టి మరియు ఆ బిడ్డ దానిని చీకడానికి ఇస్తారు, కేవలం అతణ్ణి ఊరుకోబెట్టడానికి అలా చేస్తారు. దానిలో ఎటువంటి బలము ఉండదు. అది అతణ్ణి చంపేస్తుంది. చూశారా? దానిలో ఉన్న ఆ కెఫీన్, మరియు ఆ పదార్థములు, అతడు దానిని మింగడానికి కొంచెం తీపిగా చేయబడతాయి, అది అతనిలోకి కెఫీన్ ను పంపిస్తుంది.

263 అటువంటివాటితో మనం విసిగిపోయాము. తిరిగి రండి! మీరు పక్షిరాజులైయున్నారు; దేవుని వాక్యమునొద్దకు తిరిగి రండి! దృఢంగా ఉండండి; అప్పుడు ఏది కూడా మీ భావాలను గాయపరచలేదు, తద్వారా మీరు మనుష్యునియొక్క మోసకరమైన ప్రతిదానినుండి విముక్తులైయుంటారు. మీకు వ్యతిరేకముగా ఎవరు ఏమి చెప్పినా, అది కేవలం మరింత ప్రేమను తీసుకొనివస్తుంది. ఆమేన్. మరియు, పురిగొల్పే శక్తి, ఆ పరలోక పరిధులలోనికి కొనిపోయినది, కోళ్ళను దాటి పైకి ఎగిరిన ఒక పక్షిరాజువలె ఉన్నది, ఆ ఆవలిన క్రీస్తుయేసు నందు పరలోక స్థలములలోనికి కొనిపోయినది! ఓ!

అది ఫిలిప్పు మీద ఉన్నది. అది అతణ్ణి పురిగొల్పి, అతణ్ణి కొనిపోయినది.

264 మనము మరొక వ్యక్తిని తీసుకుందాము. హనోకు అనే పేరుతో ఒక మనుష్యుడు ఉన్నాడు. ఇప్పుడు, అతడు దాదాపు ఐదు వందల సంవత్సరాలు, దేవునియొక్క ప్రతీ మాటతో నడిచాడు. "నేను ఆయన వాక్యమును ఒక్కసారి కూడా తప్పిపోలేదు," అనే ఒక సాక్ష్యమును, అతడు కలిగియున్నాడు. అతడు ఆ పురిగొల్పే శక్తితో ఎంతగా నింపబడ్డాడంటే ఆ క్రియాశీలకమైనది అతడిని, ఆ యాంత్రికమైనదానిని తాకినప్పుడు, చివరికి అతడు చనిపోవాల్సిన అవసరం కూడా రాలేదు; అతడు కేవలం ఆలాగే ఇంటికి వెళ్ళిపోయాడు. కేవలం నడవడం మొదలుపెట్టాడు. అతడు ఎంతగానో...ఫిలిప్పు వలెనే ఉన్నది, అతడు పురిగొల్పే శక్తితో ఎంతగా నింపబడ్డాడంటే, అతడు గాజాకు వెళ్ళడానికి బదులు ఇంకొక స్థలమునకు వెళ్తున్నాడు, అక్కడ, వారు పై తీరాన అతడిని కనుగొన్నారు. ఆ విధంగా కాకుండా, ఇతడు కేవలం ఇట్లనుకున్నాడు, ఓ, ఇట్లన్నాడు, "ఎలాగైనా, నేను వృద్ధుడనైపోయాను. నేనెంతగానో పురిగొల్పేశక్తితో నింపబడ్డాను, నేను నడుచుకుంటూ నేరుగా భూమి మీద నుండి వెళ్ళిపోతాను."

265 సరిగ్గా ఇప్పుడు మనము కలిగియున్న పురిగొల్పే శక్తి అదేయైయున్నది. చూశారా, అది మీ మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది. అది నిజము కాదా? అది పురిగొల్పే శక్తులైయున్నవి.

266 హనోకు, "దేవుడు నాకు చేయమని చెప్పిన ప్రతిదానిని, నేను చేశాను. ఆయన నాకు చేయమని చెప్పడాన్ని నేను చూసిన ప్రతిదానిని, నేను చేశాను," అనే, ఆ పరిపూర్ణమైన సాక్ష్యమును కలిగియున్నాడు. మరియు అతడు ఆ—ఆ క్రియాశీలకమైనదానితో, లేదా—లేదా ఆ యాంత్రికమైనదానితో ఎంతగా నిండియున్నాడంటే, ఆ పురిగొల్పే శక్తి అతడిని, ఆ యాంత్రికమైనదానిని తాకినప్పుడు, అది అతణ్ణి నేరుగా పైకి తీసుకెళ్ళినది. అతడు భూమి మీద నుండి, పరలోకమునకు నడిచివెళ్ళిపోయాడు.

267 ఇప్పుడు, ఇప్పుడు, ఏలీయాపై గమనించండి. తర్వాత...చూడండి, ఏలీయా, ఆ గొప్ప ప్రవక్త, అతని దినమునకు నియమించబడిన మానవుడైయున్నాడు. నన్ను మన్నించండి. సహోదరుడా, సహోదరీ, ఆ దినమున అతడు రంగులు-పులుముకున్న స్త్రీలను, ఆ యెజెబెలులను మరియు ఆహాబులను తీవ్రంగా ఖండించాడు. మరియు ఎంతగా నిలబడ్డాడంటే...మరియు ఎవరు కూడా, అతనితో నిలబడినట్లు, అగుపించడంలేదు. మరియు అతడు గద్దించాడు, మరియు చీల్చిచెండాడినాడు, మరియు అక్కడ ధైర్యంగా నిలబడినాడు, మరియు దేవుడు అతని గురించి శ్రద్ధ వహించి మరియు ప్రతిచోట అతనికి సహాయం

చేశాడు. మరి మీకు తెలుసా, ఒక రోజు ఆ వృద్ధుడు ఇక అలసిపోయాడు. అతడు ఇట్లన్నాడు, “నేను వృద్ధుడనవుతున్నాను, కాబట్టి నేను ఇక ముందుకు వెళ్ళలేను.” అతడు ఆ విధంగా కొనసాగుతున్నాడు, తొంభై సంవత్సరాల వయస్సు ఉండవచ్చని, నేను అనుకుంటున్నాను, చాలా వృద్ధుడైయ్యుండి, అక్కడ తిరుగుతూ, మరియు అతడు పురిగొల్పే శక్తితో ఎంతగానో నింపబడ్డాడు. ఏమి జరిగిందో మీకు తెలుసా? అతడు యోర్దాను ఆవలకు చూశాడు.

ఓ దేవా! నేను దాదాపు ఆ ఆవలి భాగమును చూడగలుగుతున్నాను. మీరు చూడటంలేదా?

268 అతడు పురిగొల్పే శక్తితో ఎంతగా నింపబడ్డాడంటే, అక్కడ ఒక రథము తగిలించబడియుండటాన్ని అతడు చూశాడు, కొన్ని అగ్నిగుర్రములు మరియు అగ్నిరథములు, అక్కడున్న కొన్ని చెట్లకు తగిలించబడియుండటాన్ని చూశాడు. అతడు అసలు చనిపోకుండానే, ఆలాగే ఆ నదిని దాటి గృహానికి వెళ్ళిపోయాడు. ఆ పురిగొల్పే శక్తి పంపించినది, పరలోకము నుండి రథము వచ్చి అతణ్ణి పైకి తీసుకొనిపోయేలాగా చేసినది. చివరకు అతని వస్త్రమును కూడా తీసి మరియు దానిని ఏలీయా కొరకు క్రిందకు విసిరినది. అది నిజం.

269 ఇప్పుడు, ఆ వ్యక్తి ఆ వస్త్రమును తీసుకున్నాడు, మరలా సంఘమునకు ఒక పోలికగా ఉన్నది, చూశారా, ఆ వస్త్రమును తీసుకున్నాడు. ఇప్పుడు, అతడు రెండంతల అద్భుతాలను చేశాడు, అది క్రీస్తుకు మరియు సంఘమునకు ఒక సాదృశ్యముగా ఉన్నది. చూశారా? ఏలీయా నాలుగు చేశాడు; ఇతడు ఎనిమిది చేశాడు. చూడండి, ఇప్పుడు, ఇతడు——ఇతడు రెండంతల శక్తిని కలిగియున్నాడు, ఎందుకంటే అతడు దానికొరకు అడిగాడు. “నేను చేయు వీటికంటే మరి గొప్ప కార్యములు మీరు చేయుదురు.” చూశారా? అయితే అతడు పురిగొల్పే శక్తితో, మరియు సమస్తముతో ఎంతగా నిండియున్నాడంటే, ఏలీయా చేసిన వీటన్నిటినీ, అతడు రెండింతలుగా చేశాడు, అతడు చేసినదాని కంటే ఎక్కువగా చేశాడు. మరియు గమనించండి, అతడు ఎనభై లేదా తొంభై సంవత్సరాల వరకు బ్రతికాడు, అతడు వృద్ధుడైపోయి మరియు అతడు——అతడు మరణించాడు. అతడు మరణించాడు, మరియు వారు——వారు అతణ్ణి తీసుకెళ్ళి పాతిపెట్టారు.

270 మీకు తెలుసా, మంచిది, ఆ పురిగొల్పే శక్తి అతణ్ణి విడిచిపెట్టలేదు. అది జరిగి అనేక సంవత్సరాల తర్వాత, అతని ఎముకల మీదనుండి చర్మమంతా కుళ్ళిపోయియుండగా, అతడొక సమాధిలో ఉన్నాడు. మరి ఒక రోజు వారు ఒక చనిపోయిన వ్యక్తిని మోసుకెళ్తున్నారు, మరియు వారు శత్రువును చూశారు, మరియు వారు ఈ వ్యక్తిని ఎలీషా ఎముకల మీదకు విసరివేశారు. ఆ ఎముకల మీద పురిగొల్పే శక్తి ఎంతగా ఉందంటే ఈ వ్యక్తి తిరిగి జీవములోనికి గెంతినాడు. ఓ!

271 “అది మర్త్యమైన మీ శరీరమును పురిగొల్పుతుంది.” చనిపోయి మరియు సమాధిలో కుళ్ళిపోయి ఉన్నాగానీ, మరైనను ఆ పురిగొల్పేశక్తి ఆ ధూళిపైన నిలిచియున్నది. హల్లెలూయా! అహ్! “క్రీస్తును మృతులలో నుండి లేపిన ఆయన మర్త్యమైన మీ శరీరమును కూడా పురిగొల్పుతాడు.” ఆ వెనుక ఏలీయా, ఎలీషా మరియు ఏలీయా. . .

272 గుర్తుంచుకోండి, ఆ చనిపోయిన వ్యక్తి, ఆ ప్రవక్త, ఆ పురిగొల్పే శక్తితో ఎంతగానో నిండియున్నాడు, సమాధిలో పడియుండి మరియు కుళ్ళిపోయాడు; పురిగొల్పే శక్తి ఎంతగా ఉందంటే, వారు అతని మీద ఒక చనిపోయిన వ్యక్తిని విసిరివేస్తే, అతడు తిరిగి జీవం పొందుకున్నాడు. అతడింకను రోగులమీద చేతులుంచగలడు, అతడు చేయలేడా? ఆమేన్. విషయం అదేయైయున్నది.

273 మరియు గుర్తుంచుకోండి, మనము ఆయన మాంసములో మాంసమైయున్నాము, యేసుక్రీస్తులో అయ్యున్నది. "మనము ఆయన మాంసములో మాంసమైయున్నాము, మరియు ఆయన ఎముకలలో ఎముకలమైయున్నాము." ఓ, దానికి వెలుపల ఏ మార్గము లేదు. మనము తిరిగి లేవబోతున్నాము, మరియు ఇక అంతే. నీవు లేవబోవుతున్నావు, అంతే.

274 ఈస్టరు అంటే కేవలం ఒక ఆచారము కంటే ఎంతో ఎక్కువైనది. ఇప్పుడు కూడా అది అట్లే ఉన్నది, ఏలయనగా మన శరీరములు ఆయనతోపాటు పురిగొల్పబడినవి మరియు మనము పరలోకపు స్థలములలో కూర్చొనియున్నాము.

275 మరియు ఈ శరీరము సముద్రంలో కుళ్ళిపోవచ్చును; అది భూమిలో కుళ్ళిపోవచ్చును; అక్కడ గరిటెడు బూడిదైనా లేకపోవచ్చును; కానీ అది రాబోవుచున్నది. ఏలయనగా, మృతులలో నుండి నా ప్రభువును లేపిన ఆత్మ ఈ మర్త్యమైన శరీరమును పురిగొల్పినది. అది మీ మర్త్యమైన శరీరమును పురిగొల్పినది. మరియు మనము ఆయన పునరుత్థానము యొక్క లబ్ధిదారులమైయున్నాము, మీకు తెలుసు కదా, అది నేనెంతగానో మాట్లాడునట్టి ఆయనయొక్క నిత్యజీవపు భీమా పథకమైయున్నది. ఆయన, "భయపడకుడి" అని చెప్పడంలో ఎటువంటి ఆశ్చర్యమూ లేదు. ఆయనకు తెలుసు.

276 ఏలయనగా పౌలు చెప్పినట్లుగా, "మరణమా, నీ ముల్లెక్కడా? సమాధీ, నీ విజయమెక్కడా? నేను పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండియున్నాను. మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా, మనకు విజయమును అనుగ్రహించు దేవునికి కృతజ్ఞతలు." అవును, అయ్యా! పురిగొల్పే శక్తి. ఓ, మై!

277 ఆయన ఇక ఎన్నటెన్నటికీ సజీవుడైయున్నాడు, "నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు." హెబ్రీ 13:8. గమనించండి, మెస్సీయా, అభిషక్తుడు; అలాగే ఆయనయొక్క వధువు కూడా, మెస్సీయాయిలై యున్నారు, చూడండి, అభిషేకించబడినవారు.

278 గమనించండి, దేవునియొక్క పురిగొల్పే శక్తిని మరణము ఆపలేదు. మరణము దానిని ఆపలేదు. మీరు దానిని కలిగియున్నప్పుడు, అది నిత్యమైనదైయున్నది. దానిని ఆపేది ఏదియు లేదు. మీరు దానికి కళ్ళెము వేయలేరు; మీరు దానికి ఏమీ చేయలేరు——చేయలేరు. మీరు మీ జీవిత కాలమును ముగించుకున్నా గానీ, మరైనను అది దానిని ఆపలేదు; అది ఎప్పుడూ ఎలాగుందో ఇప్పుడు కూడా అలాగే ఉంటుంది.

279 గమనించండి, మోషే పూర్తిగా ఆ పురిగొల్పే శక్తితో నిండియున్నాడు. అతడు నిండియున్నాడా? అతడు వాక్యము అతని యొద్దకు వచ్చినటువంటి ప్రవక్తయైయున్నాడు. అతడు వాక్యములో భాగమైయున్నాడు. అతడు ఆ

దినముయొక్క వాక్యమైయున్నాడు. అది నిజమేనా? మరియు అతడు చనిపోయి, ఎనిమిది వందల సంవత్సరాల తర్వాత, రూపాంతరపు కొండపైన, ఏలీయాతో కలిసి, అదిగో అతడక్కడ నిలబడ్డాడు. అది నిజమేనా? పురిగొల్పే శక్తి, మరణము దానిని ఎన్నడూ తీసివేయదు. లేదు, లేదు. "నేను మరలా దానిని లేపెదను." దేవదూతలు వచ్చి; ఆ దిగువున ఒక లోయలో అతణ్ణి పాతిపెట్టారు. అతడు కుళ్ళిపోయాడు మరియు గతించిపోయాడు, అతని ఎముకలు, మరియు మొదలైనవన్నీ పాడైపోయినవి, కానీ ఆ పురిగొల్పే శక్తి ఇంకా అక్కడున్నది. అది అతణ్ణి పురిగొల్పి మరియు అతణ్ణి పైకి తెచ్చినది. మరియు అదిగో, అతడు అక్కడ నిలబడియున్నాడు. గమనించండి.

280 మీరు ఇట్లంటారు, "సహోదరుడా బ్రెన్హామ్, అది నిజమేనా, ఎనిమిది వందల సంవత్సరముల తర్వాత కూడానా?" ఓ, మై!

281 మీరు మత్తయిలో చదివితే, నేను ఒక లేఖనమును కలిగియున్నాను, మత్తయి 27:51. మీరు దానిని వ్రాసుకోవచ్చు, దానిని వ్రాసుకోవచ్చు. అక్కడ ఆ వెనుకటి కాలములో, ఆయన వస్తాడని నమ్మినవారందరూ...ఆయన వచ్చినప్పుడు, వారు మట్టిలో నిద్రిస్తున్నారని, బైబిలు గ్రంథము ఇక్కడ చెప్పినది. పురిగొల్పే శక్తి వారిపై ఉండినది, మరియు వారు, ఆ పరిశుద్ధులు ఆయనలో భాగమైయున్నారు. వారు ఆయనలో భాగమైయున్నారు, ఎందుకనగా వారు ఆయనను నమ్మారు.

282 సంభావ్యంగా వారు ఆ జీవమును కలిగియున్నారు, అది గొర్రెయొక్క బల్యర్పణ ద్వారా, ఒక ప్రాయశ్చిత్తము ద్వారాయైయున్నది, మరి ఒక గొర్రెయొక్క ఆత్మ మనుష్యుని మీదకు ఎన్నడూ రాదు. మరి ఇప్పుడు మనుష్యునియొక్క ఆత్మ, అనగా స్వయంగా దేవుడే, మీ మీద ఉండటం గురించి ఏమిటి, చూడండి, మనము ఇంకెంత ఎక్కువ పురిగొల్పే శక్తిని కలిగియున్నాము కదా! అయితే సాదృశ్యములో, పాప ప్రాయశ్చిత్తముగా ఒక గొర్రెపిల్ల అర్పించబడినది. అయితే మనము కలిగియున్నది సాదృశ్యము కాదు, అది నెరవేర్పుయైయున్నది. మనము దేని గురించి భయపడాలి? ఆయనయొక్క పునరుత్థానము వైపు చూపుతున్న ఒక సాదృశ్యమును మాత్రమే కలిగియున్న ఆ వ్యక్తులు, మరి వారు, దానితోనే సమాధిలోనికి వెళ్ళారు.

283 ఆ వెనుక అక్కడ యోబు తనయొక్క గొప్ప ఒత్తిడి క్రింద ఉన్నాడు, మై, అతని దగ్గరనుండి ప్రతీది తీసివేయబడినది! "అతణ్ణి నాకు అప్పజెప్పు. అతడు నీ ముఖము ఎదుటనే నిన్ను దూషించేలాగ నేను చేస్తాను," అని అపవాది అన్నాడు. మరియు పిదప వాడు విరుచుకుపడ్డాడు.

284 "అతని ప్రాణమును తీసికోవద్దు" అని, ఆయన చెప్పాడు. మరియు వాడు (వాడు) అతని ప్రాణమును తీసుకోవడం తప్ప అన్నీ చేశాడు.

285 మరియు చివరికి అతని భార్య కూడా అతనికి వ్యతిరేకమైపోయినది. ఆమె ఊపిరి అతనికి వింతగా ఉన్నదని చెప్పాడు. ఇంకోమాటలో చెప్పాలంటే, ఆమె—ఆమె అతనితో ఇక ఎటువంటి సంబంధమును కోరలేదు. ఆమె ఇకమీదట అతణ్ణి ప్రేమిస్తున్నట్లుగా అగుపించలేదు, ఆమె అతణ్ణి దూరంగా ఉంచేసినది. "యోబు, నీవు దౌర్భాగ్యుడవు! నీవు ఎందుకని దేవుని దూషించి, చనిపోకూడదు?"

అందుకతడు ఇట్లన్నాడు, "నీవు ఒక మూర్ఖురాలివలె మాట్లాడుచున్నావు." ఓ, మై!

286 చూశారా, అతడు సరిగ్గా తాను కలిగియున్నదానిని గట్టిగా పట్టుకున్నాడు. ఇప్పుడు, అతడు ఒక ప్రవక్తయైయున్నాడు. అతడు ఇట్లన్నాడు, "నేను ఒక పాపిని కాదు. ఏర్పాటు చేయబడిన అర్పణను నేను అర్పించాను." ఆమేన్. అతడు ఎక్కడ నిలబడియున్నాడో అతడు ఎరిగియున్నాడు. అతడు వాక్యము మీద నిలబడియున్నాడు. ఇతరులు ఏమన్నా గానీ, అతడు సరిగ్గా అక్కడే వాక్యము మీద నిలబడియున్నాడు. అప్పుడు ఆ గొప్ప ఉత్కంఠభరితమైన ఘడియలో-- -ఇట్లన్నాడు, "నీవు ఒక మూర్ఖురాలివలె మాట్లాడుచున్నావు." అతడు ఇట్లన్నాడు, "యెహోవా ఇచ్చెను, యెహోవా తీసుకొనిపోయెను; యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక!" ఇట్లన్నాడు, "నేను ఏమి లేకుండా ఈ లోకములోనికి వచ్చాను. నేను దిగంబరినై ఇక్కడికి వచ్చాను, ఆ విధంగానే, నేను వెళ్ళిపోతాను. యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక!" అక్కడ కూర్చొనియున్నాడు, కురుపులతో నిండియున్నాడు, అతని బిడ్డలు చనిపోయారు, అతడు పేదరికముతో-మొత్తబడ్డాడు, మరియు అతని స్నేహితులందరూ అతనికి వ్యతిరేకమైపోయారు, అతని సంఘసభ్యులు, మరియు అందరూ వ్యతిరేకమైపోయారు, గోక్కుంటూ ఉన్నాడు- - -మరి అది ఎంతటి హీనమైన దౌర్భాగ్యస్థితి కదా! మీలో ఎవ్వరు కూడా అటువంటి స్థితిని ఇంకా ఎదుర్కోలేదు. అయినప్పటికీ, అతడు ఆ వాక్యమును పట్టుకొనియున్నాడు.

287 అతడొక పక్షిరాజైయున్నాడు, ఓ, మై! మీరు అతని కళ్ళమీద ఆ పొరను అన్నివేళలా ఉంచలేరు. లేదు, లేదు. ఆ వాక్యము మీద నిలబడియుండగా, ఉన్నట్టుండి, ఏమి జరిగినది? మబ్బులు వెనుకకు మరలిపోయినవి, ఉరుములు గర్జించడం మొదలైనది, మెరుపులు మెరవడం ప్రారంభమైనది, మరియు యోబు పైకి చూసి మరియు దర్శనమును చూశాడు, అతడు ఇట్లన్నాడు, "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును. అంత్య దినములలో ఆయన ఈ భూమి మీద నిలబడతాడు. మరియు ఈ శరీరమును, ఎముకలను మరియు సమస్తమును చర్మపు పురుగులు నాశనము చేసినా గాని, ఆ పురిగొల్పే శక్తి మాత్రం అక్కడ ఉంటుంది. స్వయంగా నేను దేవుడిని చూస్తాను, నా మట్టుకు నేనే చూస్తాను. మరి ఎవరును కాదు గాని నా కన్నులే ఆయనను చూస్తాయి." అది సరియేనా? "నాలో నా అంతరింద్రియములు కృషించిపోయిన తర్వాత కూడా, ఇప్పుడు నా శరీరములో ఉన్న చర్మపు పురుగులు దానిని నాశనము చేసిన తర్వాత కూడా."

288 మీకు తెలుసా, చర్మపు పురుగులు మీ దగ్గరకు రావు. ఆ పురుగు ముందే మీలో ఉన్నది, మీ స్వంత చర్మపు పురుగులు. మీరు ఎన్నడైనా దానిని గమనించారా? మిమ్మల్ని ఒక శవపేటికలో ఉంచి, మరియు గాలి జొరబడలేనంత గట్టిగా దానిని మూసివేసినా; సరిగ్గా ఎప్పటిలాగే, ఆ పురుగులు మిమ్మల్ని తినివేస్తాయి, ఎందుకంటే అవి మీ లోపలే ఉన్నాయి. మీరు మొదటినుండే, లోపల, కేవలం పురుగులతో నిండియున్నారు.

289 "చర్మపు పురుగులు, నా చర్మపు పురుగులు నన్ను, నా శరీరమును నాశనము చేసినా గానీ, అయినను నా శరీరముతో నేను దేవుడిని చూస్తాను."

290 మరియు ఆ పునరుత్థానపు ఉదయమున! మహిమ! హల్లెలూయా! మత్తయి, ఈ గొప్ప గ్రంథకర్త, 27:51, ఇట్లన్నాడు, "ఆయన మృతులలో నుండి లేపబడిన తర్వాత, ఆ పాత నిబంధనలోని పరిశుద్ధులు, భూమియొక్క ధూళిలో నిద్రించిన వారందరూ, సమాధిలోనుండి బయటకు వచ్చి, మరియు పట్టణములో ప్రవేశించి అనేకులకు అగుపించారు." ఆ పురిగొల్పే శక్తి, అక్కడ ఎముకలే లేనప్పటికినీ, ఇంకను ఏలీయాయొక్క ఆ ఎముకల మీద ఉన్నది, అతని శరీరముయొక్క ధూళి ఒక చెంచాడైనా లేనప్పటికినీ అది యోబు మీద ఉన్నది. అయితే ఆ పురిగొల్పే శక్తి అప్పటివరకు కూడా అక్కడ ఉండినది.

291 "యేసును మృతులలో నుండి లేపిన ఈ ఆత్మ మీలో నివసించుచున్నట్లైతే, ఆయన మీ మర్త్యమైన శరీరమును కూడా పురిగొల్పుతాడు." గమనించండి, ఇప్పుడు త్వరగా.

292 "ఓ, నేను ఆ వెనుకటి కాలములో జీవించియుంటే బాగుండేది..." అని మీరంటారు. మీరు ఒక శ్రేష్ఠమైన కాలములోనే జీవిస్తున్నారు. ఇప్పుడు మీరందరు గనుక...

293 మీరు కొన్ని లేఖనములను వ్రాసుకోడాన్ని నేను చూస్తున్నాను. మంచిది, మొదటి థెస్సలోనికయ 4:16 ను వ్రాసుకోండి. ఎంత అందముగా ఉన్నదో గమనించండి, చూడండి. దానిలో..."పరిశుద్ధులను, క్రీస్తునందు నిద్రించినవారిని, దేవుడు ఆయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును," చూశారా, సమాధులలో ఉండి, విశ్రాంతి తీసుకుంటున్న పరిశుద్ధులు. ఏలీయాకు జరిగినట్లు ఉంటుంది; కొందరికి ఎలీషాకు జరిగినట్లు ఉంటుంది; చూడండి, వారిలో కొందరు పురిగొల్పబడతారు, కొందరు తీసుకొనిపోబడతారు, కొందరు సమాధులలో ఉంటారు. వారు ఆయనతో కూడ వెళ్తారు. "దేవుని బూర మ్రోగును, మరియు క్రీస్తునందు మృతులైనవారు మొదట లేతురు. మరియు సజీవులమై నిలిచియుండు మనము ఆకాశములో ప్రభువును కలుసుకొనుటకు, వారితో కూడా కొనిపోబడుదుము." పురిగొల్పే శక్తి సజీవుల మీద; పురిగొల్పే శక్తి మృతుల మీద. చూశారా?

294 దేవునియొక్క అదే పురిగొల్పే శక్తి ఈ ఇద్దరి ప్రవక్తలలో ప్రదర్శించబడినది. వారి పేర్లను గమనించండి, దాదాపు ఒకే విధంగా ఉన్నాయి, ఎలీషా, ఏలీయా. పెండ్లికుమార్తెను మరియు పెండ్లికుమారుడిని చూస్తున్నారా? వారిలో ఒకరు శ్రీ. యేసు; మరొకరు శ్రీమతి. యేసు అయ్యున్నారు. మీరు చూడండి, దాదాపు ఒకే విధంగా ఉన్నాయి, కేవలం—కేవలం ఆ—ఆ అతడు మరియు ఆమె అన్నదానిలో తప్ప అంతా ఒక్కటే. గమనించారా?

295 ఏలీయా, మరియు ఇక్కడ అది ఏ విధంగా పోలికగా చూపించబడినదో చూడండి. ఇప్పుడు, ఎలీషా...ఎత్తబడుటలో కొనిపోబడ్డాడు, సంఘమునకు పోలికగా ఉన్నాడు, సరి, అది ఏలీయా; మరియు ఎలీషా పునరుత్థానము వరకు విశ్రాంతిలో ఉన్నాడు. చూశారా? ఒక పక్షికి దానినది సమతుల్యం చేసుకోడానికి రెండు రెక్కలు ఎలా అవసరమో ఇది కూడా అంతే. చూశారా? సరిగ్గా అక్కడ ఆ ఇద్దరు ప్రవక్తలలోనే సంఘము చూపించబడినది. "ఏలయనగా ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము, నిద్రించినవారిని ఆటంకపరచము; ఏలయనగా దేవుని బూర మ్రోగును," రెండు రెక్కలు

దగ్గరకు రావలసియున్నది, మరియు మనం ఎరిగిపోతాము, హల్లెలూయా, ఎరిగిపోతాము. కారణం, (ఏమిటి?) సజీవులలోనైనా, లేదా మృతులలోనైనా, ఆ పురిగొల్పే శక్తి ఇంకను జీవిస్తుంది.

296 గమనించండి. గుర్తుంచుకోండి, ఇప్పుడు గుర్తుంచుకోండి, ఈ సంగతులు ఏమిటో చూడటానికి పురిగొల్పబడ్డాము. ఈ దినముయొక్క పురిగొల్పే శక్తిని గమనించండి. గుర్తుంచుకోండి, మనము పురిగొల్పబడ్డాము. ఈ మధ్యనే, సహాయము కొరకు...

297 మరియు మన ప్రభువు ఇట్లు చెప్పాడని నేను—నేను అనుకుంటున్నాను, మరియు పౌలు కూడా చెప్పాడు, "తండ్రి నాకు చూపించినదానిలో, నేను దేనినీ దాచిపెట్టలేదు. నేను మీకు తెలియజేశాను." మరియు ఈ అంత్యదినములలో మనము ఆయనయొక్క పురిగొల్పే శక్తి మన మీద ఉండుటను మనం చూస్తున్నాము, చివరికి రోగులు స్వస్థపరచబడటాన్ని చూడటానికి కూడా, ఆయన మనకు పురిగొల్పే శక్తిని ఇచ్చాడు. పురిగొల్పే శక్తి, ఆ ఆరంభ దినములలో అప్పుడు వారి మీద ఉన్నట్లుగానే, మన మధ్య పనిచేయడాన్ని మనము చూశాము, గమనించండి, అది దర్శనము ద్వారా తిరిగి తీసుకొనివచ్చి మృతులను లేపడాన్ని చూశాము, అది రోగులను స్వస్థపరచడాన్ని చూశాము.

298 ఈ మధ్యనే ఒక రోజు నేను ఎవరికో చెప్తున్నాను, ఇక్కడున్న చిన్న డానవన్ వర్ట్స్, అతడు మీ అందరికి తెలుసని నేను అనుకుంటున్నాను. నేను అక్కడ అతనితో కలసి వేటాడుతూ ఉన్నాను. పాపం ఆ వ్యక్తి...అతడు ఒక చక్కని వ్యక్తియైయున్నాడు. అతడు ఇక్కడ చర్చికి వస్తాడు. అతడు...నా మంచి స్నేహితుడైయున్నాడు. మరియు అతడు కేవలం..."నేను నిన్ను ఇబ్బంది పెట్టగోరలేదు," అని అతడు చెప్పాడు.

299 నేను చూశాను, మరియు అతని చెవి, పూర్తిగా లోపలిది బయటకు వచ్చేసినట్లుగా ఉన్నది. మరియు నేను ఇట్లన్నాను, "డానవన్, నీవు ఎలా ఉన్నావు?" కేవలం, ఆ విధంగా, తన చెయ్యి పట్టుకున్నాను, మరియు అది క్యాన్సరైయున్నది. నేను ఇట్లన్నాను, "డానవన్, నీ చెవికి ఏమైంది?"

300 అతడు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, నాకు తెలియదు. దాదాపు ఆరు, ఏడు నెలలు నుండి ఉన్నది, మరియు ఇంకా ఎక్కువ అవుతున్నది..."

నేను ఇట్లడిగాను, "నీవెందుకని దాని గురించి ఏమీ చెప్పలేదు?"

301 అందుకతడు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, నేను—నేను నిన్ను ఇబ్బంది పెట్టగోరలేదు."

"అది ఏమిటో నీకు తెలుసా?" అని నేను అడిగాను.

"నాకు అవగాహన ఉంది," అని అతడు చెప్పాడు.

302 నేను కేవలం నా చెయ్యిని అతని మీద పెట్టాను, ఒక్క మాట కూడా పలుకలేదు. అది జరిగిన రెండు రోజుల తర్వాత, అసలు అక్కడ ఒక మచ్చయైనా లేదు. అది ఏమిటి? పురిగొల్పే శక్తియైయున్నది, చూశారా, అది మీ మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది. అతని చెవి తినివేయబడియుండేది, అతని మెదడు కూడా పోయియుండేది, చూశారా, అతడు చనిపోయియుండేవాడు. కానీ, ఆ పురిగొల్పే శక్తి! చూశారా?

303 మరియు ఒక రోజు, స్వయంగా నేనే అలిసిపోయియుండగా, దాదాపు--- మరి నేను ఇట్లనుకున్నాను, "నీవు గనుక---అబ్బాయ్, నీవు పనిచేస్తూనే ఉండటం మంచిది, నీకు ఇప్పుడు యాభై సంవత్సరాలు. నీవు, నీవు గనుక ప్రభువు కొరకు ఏదైనా చేయబోతున్నట్లైతే, నీవు త్వరపడి దానిని చేయడం మంచిది. నీవు వృద్ధుడవైపోతున్నావు." చూశారా? మరియు అక్కడ ఆ ఉదయమున, ఆ పురిగొల్పే శక్తి వచ్చినది, మరియు ఆయన నన్ను ఆ తెరను దాటి చూడనిచ్చాడు, మరియు నేను అక్కడ మీ అందరినీ చూశాను. అహ్-హహ్. చూశారా? ఆయన ఇట్లు చెప్పాడు, "నీవు ప్రేమించిన వారందరినీ, మరియు నిన్ను ప్రేమించిన వారందరినీ, వారిని నీకు ఇచ్చాను." చూశారా? నేను ఆ విధంగా వారందరినీ అక్కడ చూశాను. అది ఏమిటి? పురిగొల్పే శక్తి.

304 ప్రకటనకర్తయైన యోహాను పురిగొల్పే శక్తితో ఎంతగా నింపబడ్డాడంటే, అతడు నిలబడి మరియు ఆది నుండి అంతము వరకు చూశాడు.

305 యెషయా పూర్తిగా పురిగొల్పే శక్తితో నిండియుండి, మరియు నిలబడి వెయ్యేండ్ల పాలనను మరియు మొదలైనవన్నీ చూశాడు.

306 పురిగొల్పే శక్తి! "మరియు క్రీస్తును మృతులలో నుండి లేపిన ఆత్మ, మీలో నివసించినట్లైతే, అది మర్త్యమైన మీ శరీరమును---మర్త్యమైన శరీరమును పురిగొల్పుతుంది." గుర్తుంచుకోండి, పురిగొల్పే శక్తి!

307 ఈ దినమున మనము ఏమి చూశామో గమనించండి. ఏడు ముద్రలను విప్పడానికి, పురిగొల్పే శక్తి మన వద్దకు వచ్చినది. అది ఏమిటి, ఒక మనిషియొక్క జ్ఞానమా? కాదు, దేవునియొక్క పురిగొల్పే శక్తియైయున్నది. చూడండి, ఇది జరుగునని దేవునియొక్క పురిగొల్పే శక్తి ముందుగానే చెప్పినది. చూశారా, దేవునియొక్క పురిగొల్పే శక్తి అది సత్యమని, దాని గురించి లోకము సాక్ష్యమిచ్చేలాగా చేసినది. ప్రభువుయొక్క దూత, ఒక అగ్నిస్తంభములో, ఇక్కడ ఉన్నాడని, నేను మీతో చెప్పాను; అది సత్యమని లోకము సాక్షమిచ్చేలాగా పురిగొల్పే శక్తి చేసినది. మరియు, దానిలో, అదేమైయున్నదో వారికి తెలియలేదు; మరియు మనకు తెలుసు, కేవలం ఈ విధంగా చూడండి, మరి ఆ పైన ఉన్నది మన ప్రభువే, మీరు చూడండి.

308 ఆ ముద్రలను తెరచినది ఆయనే. ఆయనే ఆ ముద్రలైయున్నాడు, ఏలయనగా దేవునియొక్క సంపూర్ణ వాక్యము క్రీస్తే, మరియు ఆ తెరవబడిన ముద్రలు క్రీస్తేయైయున్నాడు. అటువంటప్పుడు ముద్రలు తెరవబడటం అంటే ఏమిటి? క్రీస్తును బయలుపరచడమే.

309 మరియు సాక్ష్యాత్తు ఆ ఏడుగురు దూతలు, పూర్తియైన ఆ ఏడు సంఘములకు ప్రాతినిధ్యం వహించారు, మరి మనము కనీసం దానిని చూడలేకపోతున్నాము. వారు చేశారు, వారే ఆ ఫొటోను తీశారు, మనము కాదు. మరియు అదిగో ఆయన అక్కడున్నాడు, అక్కడ నిలబడియున్నాడు, సర్వాధికారియైన న్యాయాధిపతిగా ఉన్నాడు; ఆయనే అల్ఫాయు మరియు ఓమెగయు, ఆదియు మరియు అంతమునైయున్నాడని చూపిస్తున్నాడు. ఎటువంటి ఒక గుర్తింపు! పురిగొల్పే శక్తి మనకు దానిని చేసినది.

310 పురిగొల్పే శక్తి మనల్ని ఆయనయొక్క రాకడను చూసేటట్లు చేస్తుంది. పురిగొల్పే శక్తి మనల్ని మరణము నుండి జీవములోనికి లాగివేసింది. నీతో ఉన్న సమస్య ఏమిటో తెలుసుకోడానికి, మరియు ఏమి చేయాలో తెలుసుకోడానికి; పురిగొల్పే శక్తి వివేచనను ఇస్తుంది; నీవు ఏమి చేసావన్నది, మరియు నీవు ఏమి చేయకుండా ఉండాల్సిందన్నది; మరియు నీవు ఏమి చేయాల్సిందన్నది, మరియు నీవు ఏమౌతావన్నది తెలుసుకోడానికి వివేచనను ఇస్తుంది. పురిగొల్పే శక్తి, వీటన్నిటినీ చేస్తుంది!

311 మన ప్రభువైన యేసు పురిగొల్పే శక్తితో ఎంతగా నిండియున్నాడంటే, ఆయనే పూర్తిగా, ఆ శక్తియైయున్నాడు. ఆయన పురిగొల్పే శక్తితో ఎంతగా నిండియున్నాడంటే, ఆయన ఇట్లన్నాడు, "మీరు ఈ శరీరమును పడగొట్టుడి, మూడు దినములలో నేను దానిని తిరిగి లేపుదును." పురిగొల్పే శక్తి మీద ఉన్న నమ్మకం గురించి మాట్లాడండి! "ఈ శరీరమును పడగొట్టుడి, మరియు నేను-- - ఈ ఆలయమును పడగొట్టుడి, మరియు నేను మూడు దినములలో దానిని లేపుదును."

312 ఎందుకు, ఆయన ఎందుకని దానిని చెప్పాడు? అది ఆయన గురించే వ్రాయబడినదని ఆయన ఎరిగియున్నాడు, చూడండి, విఫలమవ్వని దేవుని వాక్యము ద్వారా, అది ఆయన గురించే వ్రాయబడినదని ఎరిగియున్నాడు. "నేను నా పరిశుద్ధుని కుళ్ళుపట్టనీయను, ఆయన ఆత్మను పాతాళములో విడిచిపెట్టను," అని వాక్యము చెప్పినది. మరియు ఒక్క కణమైనా కుళ్ళిపోకుండునట్లు, ఆ పురిగొల్పే శక్తి ఆయనను లేపుతుందని ఆయన ఎరిగియున్నాడు.

313 ఆయన ఇట్లన్నాడు, "మీరు ఈ ఆలయమును పడగొట్టుడి, మరియు మూడు దినములలో నేను దానిని తిరిగి లేపుదును."

314 ఎందుకని? అది ప్రవచనమైయున్నది, దేవునియొక్క వాక్యమైయున్నది. మరియు ఒక ప్రవచనము, అది గనుక నిజంగా దేవునియొక్క వాక్యమైనట్లైతే, అది విఫలమవ్వజాలదు. మరియు ఆయన ఆయనను లేపుతాడని చెప్పిన అదే ప్రవచనము మరియు దేవునియొక్క వాక్యము, మనము ఇదివరకే ఆయనతో కూడా లేపబడియున్నామని చెప్తున్నది. "భయపడకుడి," అని ఆయన చెప్పడంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు. మరియు అది ఈ విధంగా వ్రాయబడినది, అదేమిటనగా, "ఇప్పుడు, ఆయనలో ఉండిన ఆత్మ, ఇప్పుడు మనలో ఉన్నది, అది మర్త్యమైన మన శరీరమును కూడా పురిగొల్పుతుంది." స్నేహితుడా, భయపడవద్దు, కు-మా-రు-డు ఉదయించాడు. కుమారుడు లేచాడు. మరి- - -

315 ఇప్పుడు రూపాంతరమును చూడండి. మనకు, ప్రతియొక్కరికీ అక్కడ ప్రాతినిధ్యం వహించబడినది. ఎత్తబడినట్టి సజీవమైన పరిశుద్ధులు అక్కడున్నారు, ఏలీయా అక్కడ నిలబడియున్నాడు; మరియు అక్కడ మోషే నిలబడియున్నాడు, మృతులైన పరిశుద్ధులకు ప్రాతినిధ్యం-- - -ఇంకా, వారిద్దరు కూడా పురిగొల్పే శక్తిని కలిగియున్నారు. ఒకరు మరణించినను, మరియు మరొకరు మరణించకపోయినను, వారందరు అక్కడున్నారు.

316 గమనించండి, ఓ, ఈ చివరి దినములలో మనము ఏమి చూస్తున్నామో గమనించండి. అదే విషయాన్ని ఆయన వాగ్దానము చేశాడు, యోహాను 14:12.

ఇప్పుడు చూడండి...[టేపులో ఖాళీ ఉన్నది——సంపా.] నిశ్చయంగా.

"నీకు శక్తి ఉన్నదని నీవు చెప్పుకుంటున్నావా?" అని ప్రజలు అంటారు. లేదు, లేదు. లేదు.

317 మనం సరిగ్గా రూపాంతరపుకొండ మీదనున్న వారివలెనే ఉన్నాము, చూడండి. నిశ్చయంగా, మనము శక్తిగలవారమని చెప్పుకోవడంలేదు. అయితే, మనము...రూపాంతరపుకొండ మీదనున్న వారివలె——వలె ఉన్నాము, వారు ఇట్లు చెప్పడంలేదు, "ఎవరో చూడండి, నేను ఎవరినో చూడండి," అని మోషే చెప్పలేదు, "నేను ఎవరినో చూడండి, నేను ఎవరినో చూడండి," అని శిష్యులు కూడా చెప్పలేదు. ఏమి జరిగిందో మీకు తెలుసా? గమనించండి, యేసు మహిమపరచబడటాన్ని వారు చూశారు. అది ప్రదర్శించబడటాన్ని చూడాలనే వారు కోరినారు, యేసు మహిమపరచబడుటను చూడగోరారు.

318 మరియు ఈనాడు కూడా అది ఆ విధంగానే ఉన్నది, మనం ఏదో ఒక గొప్ప వ్యక్తిగా ఉండటానికి ప్రయత్నించడంలేదు. ప్రజలు మన గురించి ఏమంటారన్నది మనం లెక్కచేయము. మన పేరు అసలు ఏమీ కాదు; అది ఆయన పేరుయైయున్నది. మన జీవితము, అది అసలు విషయమే కాదు; అది ఆయనయొక్క జీవమైయున్నది. అది ఆయనయొక్క శక్తియైయున్నది, మన శక్తి కాదు. మరియు మనము చేయడానికి ఇష్టపడేది ఒకేఒక్కటి ఉన్నది, అది ఆయన మహిమపరచబడటాన్ని చూడటమేయైయున్నది. మరి అది ఎలా జరుగగలదు? మనయందున్న ఆయనయొక్క పునరుత్థానము వలన, ఆయన మనయందు మహిమపరచబడినప్పుడై యున్నది. ఆయన అప్పుడున్నట్లే ఈనాడు ఆయన మరలా ప్రదర్శించబడటాన్ని మనము చూస్తున్నాము.

319 మీకు అది అర్థమైందా? చూశారా, మనము మహిమపరచబడాలన్న కోరిక మనకు లేదు. ఏదో ఒక గొప్ప పేరు సంపాదించాలన్న కోరిక మనకు లేదు. సంఘాన్ని పెంచుకోవాలన్నది మన కోరిక కాదు, లేదా సండే స్కూల్ లో ఎక్కువమందిని చేర్చాలని కాదు, లేదా లోపలికి తీసుకొనివచ్చుటకు ప్రయత్నించడం, సంకెళ్ళు-వేసినట్లుగా తీసుకురావడం, బలవంతంగా తీసుకురావడం, ఒక విహారయాత్ర విందును ఏర్పాటు చేయడం, లేదా నక్షత్రాలను, బహుమతులను, లేదా అటువంటిదేదో ఇవ్వాలన్నది మన కోరిక కాదు. అది మన కోరిక కాదు. మన కోరిక ఆయన మహిమపరచబడటాన్ని చూడటమేయైయున్నది. మహిమపరచబడుట, (ఎలా?) స్వంత-అహంతో కాదు; కానీ ఆయన సజీవుడైయ్యుండి మరియు మనలో జీవిస్తున్నాడని ఋజువు చేయడానికి, మనలో, మన జీవితాలలో మహిమపరచబడుటయై యున్నది.

320 నన్ను నేను మార్గమునకు అడ్డు తొలగించుకుంటే చాలు, తద్వారా విలియమ్ బ్రెన్హామ్ గురించి కనీసం ఆలోచనైనా చేయబడనప్పుడు, మరియు మీ గురించి కూడా కనీసం ఆలోచనైనా చేయబడనప్పుడు, యేసు మన మధ్యలో మహిమపరచబడటాన్ని మనం చూడగలుగుతాము. ఆయనను చూడటం, అదే మన కోరికయైయున్నది. అదియే పురి-...అదియే మనకు పురిగొల్పే శక్తిని ఇస్తుంది. మరియు మనము ఆయనతో ఉన్నామని, ఆయనయొక్క వధువైయ్యుండి, ఆయన మాంసములో మాంసమును మరియు ఎముకలో ఎముకను అయ్యున్నామని తెలుసుకొనుటకు; మరియు ఆయనయొక్క

నిర్ధారించబడిన అవే విధానములు, ఆయన ఇప్పుడు మృతులలోనుండి లేచియున్నాడని మనలో ఋజువుచేయడాన్ని చూస్తున్నందుకు అది మనకు సంతోషాన్ని ఇస్తుంది. చూశారా?

321 ఆయన, "భయపడకుడి," అని చెప్పడంలో ఆశ్చర్యమేమిలేదు, ఏలయనగా ఇప్పుడు, గమనించండి, మనము ఆయన ద్వారా విమోచించబడ్డాము, మరియు ఇప్పుడు ఆయనతో కూడా లేచియున్నాము. ప్రజలకు ఈస్టర్ అంటే అదేయైయున్నది, "ఆయనతో కూడా లేపబడటం"! గమనించండి. ఇప్పుడు ఆయనయొక్క ఆత్మను మనలో కలిగియున్నాము, సంగ్రహ హక్కు పత్రములో ఉన్నదంతా సంపూర్ణముగా చెల్లించబడినది.

322 లేదు, "మంచిది, నేను దానిని చేస్తానని నేను ఆశపడుతున్నాను," అని నీవు చెప్పవద్దు. నీవు ఎప్పుడో దానిని చేశావు. "నేను దానిని చేస్తాను," కాదు. నేనెప్పుడో దానిని చేశాను. అయితే నేను ఎన్నడూ దానిని చేయలేదు; ఆయనే నా కొరకు దానిని చేశాడు. చూశారా? నేను కాదు; ఆయనే! "సరే, బ్రెన్హామ్ సహోదరుడా, వారు ఇట్లంటారు కదా..." వారు ఏమంటారో నేను లెక్కచేయను. అక్కడ ఆయన నా కొరకు, దానిని చేశాడు. నాకు కావలసినదంతా అదే, నేను పట్టించుకునేది అదేయైయున్నది.

323 నేను కేవలం—నేను కేవలం ఆయన ప్రత్యక్షపరచబడటాన్ని చూడగోరుతున్నాను. మీరు దానిని ఎలా చేయగలరు, ఆయనను క్రిందకు పిలవడం ద్వారానా? కాదు. ఆయన మీలోనే ఉన్నాడు. చూడండి, ఆయన మీలోనే ఉన్నాడు. "సరే, అలాగైతే, ప్రభువా, నేను మార్గములోనుండి ప్రక్కకు తప్పుకోగలిగితే చాలు, నిన్ను నీవు ప్రత్యక్షపరచుకోగలుగుతావు. నన్ను నేను... మీరు దానిని ఎలా చేయగలరు? ఎందుకనగా దానిని చేయడానికి మీరు నిర్ణయించబడ్డారు. 'తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వస్తారు.'" గమనించండి. మహిమ!

324 ఈ ఉదయము ఇప్పుడు సేకరించబడిన ఈ సాక్ష్యాధారాలన్నీ మనతో ఉండగా, ఓ, నేను ఆ పాట గురించి ఆలోచిస్తున్నాను:

> ఆ పునరుత్థాన ఉదయమున,
> మరణపు బంధకాలు బద్దలైపోయేవేళ,
> మనము తిరిగి లేస్తాము, (హల్లెలూయా!) మనము తిరిగి
> లేస్తాము.

325 మీరు దానిని నమ్ముతున్నారా? మనము తిరిగి లేస్తాము! ఆయనయందు మనము ఆయనలో భాగమవుతాము, ఈస్టరు, అప్పుడున్నట్లుగానే మరణము తర్వాత జీవమును గూర్చిన, దేవునియొక్క బయలుపరచబడిన రహస్యమైయున్నది. ఒకప్పుడు పాపముచేతను మరియు అపరాధముచేతను చచ్చియున్న మనము, ఇప్పుడు సజీవులమైయున్నాము. ఆ నిజమైన ఈస్టరు ముద్ర నా చుట్టూ ఉన్న మరణమును బద్దలుచేసినది, మరియు నేను సజీవుడనైయున్నాను. ప్రారంభములో, ఈస్టరు ముద్ర, ఆయన దేనితో ముద్రించబడ్డాడో, అట్టి రోమా ముద్రను బద్దలుచేసినది, ఈస్టరు ముద్రయైయున్నది. మరియు ఇదివరకు మనుష్యులు, వారు చనిపోయినప్పుడు,

వారి పనైపోయినది; కానీ ఆయన ఆ ముద్రను బ్రద్దలుచేసి మరియు రహస్యమును బయలుపరిచాడు. మరియు ఇప్పుడు దేవుడు, ఆయనయొక్క పరిశుద్ధాత్మ ద్వారా, మన జీవితముల చుట్టూ ఉన్న ముద్రను బ్రద్దలుచేశాడు, మరియు క్రీస్తు మనయందు జీవిస్తుండగా, తానే బయలుపరచబడుతున్నాడు, ఏలయనగా మనము ఇప్పుడు ఆయనతో కూడ పురిగొల్పబడ్డాము. ఓ, పేజీలు పేజీలు ఉన్నాయి!

మనం తిరిగి లేస్తాము, (హల్లెలూయా!)
మనము తిరిగి లేస్తాము! (ఆమేన్!)
ఆ పునరుత్థాన ఉదయమున,
మరణపు బంధకాలు బ్రద్దలైపోయేవేళ,
మనం తిరిగి లేస్తాము, (హల్లెలూయా!) మనం తిరిగి లేస్తాము.

326 ఓ, మీకు ఆనందంగా లేదా! నాకెంతో ఆనందంగా ఉంది! ఆ వెనుక గతంలో, ఒక ఉదయవేళ ఒక చిన్న బొగ్గు గుడిసెలో, ముద్రలు బ్రద్దలుచేయబడినవి, మరియు నేను ఒక నూతన సృష్టిగా, ఆయనతో కూడ తిరిగి లేచాను. ఆయనయొక్క పురిగొల్పే శక్తి; కుమారుడు ఉదయించాడు.

327 ఈ మధ్యనే, నాకు ఒక——ఒక జాలరి గురించి ఒక చిన్న కథ చెప్పబడినది. పశ్చిమ తీరమున చేపలుపట్టడానికి తనను తీసుకెళ్ళుటకు ఒక వ్యక్తి ఒక వృద్ధ జాలరిని కిరాయికి తెచ్చుకున్నాడు. ఆ ఉదయమున వారు వెళ్ళారు.

328 మీలో ఎవరైనా అక్కడ సాల్మన్ చేపలను పట్టినట్లైతే, ఇంకేంటీ, ఏం జరుగుతుందో మీకు తెలుసు, బయట అక్కడ భయంకరంగా పొగమంచు కమ్ముతుంది. ఇండియన్లకు మిషనరీగానున్న, నా చిన్న సహోదరుడగు, ఎడ్డీ బిస్కల్ అక్కడ ఉండటాన్ని, నేను చూస్తున్నాను. మరియు ఆ తీర ప్రాంతాలలో, స్వయంగా మేము కూడా, చేపలు పట్టాము.

329 కాబట్టి ఈ చేపలు పట్టేవాడు, మీకు తెలుసు కదా, కొద్దిగా అనుభవం లేనివాడు. వారు చేపలు పట్టడానికి వెళ్ళారు, మరియు వారు ఎటో కొట్టుకొనిపోయారు. తెల్లవారడానికి ఎదురుచూస్తున్నారు, మీకు తెలుసు కదా. మరియు వారికి——వారికి పొగమంచు హెచ్చరిక బూర శబ్దము వినబడటంలేదు, మరియు ఈ అనుభవంలేని జాలరి మొత్తం కలవరం చెందాడు, "హే, మనము సముద్రములోకి కొట్టుకొనిపోతున్నాము! హే!" అని అన్నాడు. మొత్తం ఆందోళన చెందాడు.

330 అందుకతడు "కూర్చో, బిడ్డా. కూర్చో," అని అన్నాడు. మీకు తెలుసు కదా, ఆ వృద్ధ జాలరి, నిశ్చింతగా ఉన్నాడు. అతడు ఏమి మాట్లాడుతున్నాడో అతనికి తెలుసు. ఇట్లన్నాడు, "కేవలం సూర్యుడు ఉదయించేవరకు వేచియుండు, అప్పుడు మనము ఎక్కడున్నామో మనము చూడగలము."

మీరు ఇట్లంటారు, "నేను మెతడిస్టుగా ఉండాలా? బ్యాప్టిస్టుగా ఉండాలా? పెంతెకొస్తుగా ఉండాలా?"

331 కొద్దిగా ఆగండి. కుమారుడు ఉదయిస్తాడు, మనమెక్కడ ఉన్నామో మనము చూస్తాము. ఆయన వాక్యమైయున్నాడు. వాక్యము ప్రత్యక్షపరచబడి, విత్తనము

మీద ప్రకాశించడాన్ని, ఆ పన అల్లాడించబడటాన్ని చూసేవరకు వేచియుండండి, మనం ఎక్కడున్నామో మనము చూస్తాము. మీరు ఆయనను ప్రేమిస్తున్నారా?

332 మిమ్మల్ని ఇంతసేపు ఉంచినందుకు నన్ను మన్నించండి. మీలో ఎంతమంది ఈ రాత్రికి ఇక్కడే ఉండబోతున్నారు? ఓ, అలాగైతే ఈ సాయంకాలం, మరలా తిరిగి రండి, చూడండి. సుమారు ఏడు గంటలకా? మీరు ఇంకెవరినైనా కలిగియున్నారా? [సహోదరుడు నెవిల్, “లేదు” అని చెప్తున్నాడు.—సంపా.]

మన తలలు వంచుకుందాము.

333 మీలో పురిగొల్పే శక్తిని కలిగిలేనివారు ఇక్కడ ఒక్కరు, లేదా చాలామంది ఉన్నారా? కుమారుడు ప్రకాశించాడు, మరియు మీరు ఈ ఆలయములో కూర్చొనియున్నారు, మీరు టేపులను విన్నారు, మరైనను మీరు దేవుని వాక్యమును వెంబడించ గలిగేంతగా ఆత్మ మిమ్మల్ని ఎన్నడూ పురిగొల్పనట్లైతే, స్త్రీ పురుషులైన మీరు ఆయన వ్రాసిన ప్రతీ మాటకు విధేయులయ్యేంతగా మిమ్మల్ని పురిగొల్పనట్లైతే! ఓ, అదొక అపాయకరమైన విషయమైయున్నది. మీలో జీవము లేకుండ, మీరు కేవలం ఒక చచ్చిన విత్తనమైనట్లైతే పరిస్థితేమిటి? అయితే “ఈ ఉదయం, నేను—నేను తిరిగి లేవాలని కోరుతున్నాను. నేనున్న స్థితిలోనుండి నేను లేవాలని కోరుతున్నాను. నేను కేవలం ఒక చచ్చిన విత్తనముగా ఉండగోరడంలేదు, మట్టిలోనే విడిచిపెట్టబడి మరియు కొట్టుకొనిపోయేదానిలాగా ఉండగోరడంలేదు. నేను లేవాలని కోరుతున్నాను,” అని మీతో చెప్తున్నది ఏదో, మీలో ఉన్నది.

334 మీరు మీ చెయ్యి పైకెత్తి, “సహోదరుడా, నా కొరకు ప్రార్థించుము” అని చెప్తారా? దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. మై, ఆ చేతులను చూడండి; బలిపీఠపు పిలుపునివ్వడానికి అసలు మార్గమే లేదు. బలిపీఠపు పిలుపు అని మనము పిలిచేది ఎలా ఉంటుందంటే, ప్రజలు బలిపీఠం చుట్టూ పోగవుతారు, ఎలాగైనా, నేను దానిమీద పెద్దగా ఆసక్తి చూపను. అది కేవలం మెథడిస్టు ఉజ్జీవ దినములలో సంఘమునకు కలుపబడినది. చూశారా?

335 “నమ్మినవారందరూ,” అని బైబిలు చెప్పినది, చూడండి, “వారు బాప్తిస్మము పొందిరి.” తనకుతాను మరణించడానికి సిద్ధంగానున్న వ్యక్తి కొరకు ఎదురుచూస్తూ, నీటితో నిండియున్న, ఒక నీటితొట్టి ఇక్కడున్నది.

336 ఇప్పుడు, బహుశా మీరు, అనేకసార్లు, ప్రభువైన యేసు నామములో పాతిపెట్టబడియుండవచ్చును; కానీ ఆ విత్తనము జీవముగలదై యుండనంతవరకు, చూడండి, అది దానిని పురిగొల్పదు. లేదు, లేదు. లేదు. నీటి బాప్తిస్మము ఆకాశము నుండి కురిసిన మంచువంటిది; అది విత్తనము మీద పడగలదు, కానీ, అక్కడ జీవము లేకపోతే, అది బ్రతుకలేదు.

337 అయితే అది నీకు నీవు మరణించడమనే ఆ నిజమైన బాప్తిస్మపు నీళ్ళైయ్యుండి, మరియు మతసిద్ధాంతములచేత మరియు సంఘశాఖలచేత వాక్యమునకు వ్యతిరేకముగా నేర్పించబడిన ప్రతిదాని విషయములో మరణించడానికి, నీవు సిద్ధంగా ఉన్నట్లైతే, మరియు నీవు ఒక దేవుని కుమారునిగా లేదా దేవుని కుమార్తెగా నడిచేటట్లైతే, మరియు నీ హృదయంలో నిజంగా ఆ భావనను కలిగియున్నట్లైతే, ఈ ఉదయం ఆ నీటి బాప్తిస్మము నీకు ఏమి చేస్తుందో

గమనించు. “మీలో ప్రతివాడును, పశ్చాత్తాపపడి, మరియు మీ తప్పుల నిమిత్తము, మీ పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందండి, మరియు అల్లాడించు-అర్పణయైన, ఆ పనను మీరు పొందుకుంటారు. మీరు క్రియాశీలకమైనదానిని, అనగా పరిశుద్ధాత్మను పొందుకుంటారు. ఏలయనగా ఈ వాగ్దానము మీకును, అందరికినీ చెందియున్నది. అది, అన్ని తరములకు చెందుతుంది.”

338 తండ్రివైన దేవా, నేను ఎక్కువసేపు మాట్లాడాను, మరియు ప్రజల సమయాన్ని ఎక్కువగా తీసుకున్నాను, అయితే, ప్రభువైన దేవా, దానికి అసలు ఒక ముగింపు అనేది లేదు. మేము కేవలం ఆపివేసి మరియు వెళ్ళిపోయి, మరియు విశ్రాంతి తీసుకొని, మరియు తిరిగి రావాలి అన్నట్లుగా అది ఉన్నది. మేము ఒక మరణిస్తున్న ప్రపంచములో, మరణిస్తున్న ప్రజల మధ్య; ఒక జీవపు వర్తమానముతో, మరియు ఒక పునరుత్థానపు సాక్ష్యాధారముతో జీవిస్తున్నాము. ప్రియమైన దేవా, మేము ఒక్కసారి మాత్రమే భౌతికమైన శరీరములో ఉంటాము, మరి మేము ఈ అవకాశమును దాటిపోనిస్తే అప్పుడు ఏమవుతుంది?

339 మా గుండెలు మండుచున్నవి; మా అంతరాత్మలు ఉప్పొంగుచున్నవి; ఇక్కడికి వచ్చిన వీరికి కూడా అలాగే ఉన్నది. మరియు ఈ ఉదయం ఇక్కడ చాలామంది ఈ వర్తమానమును వింటున్నారు. అవును, రెండు లేదా మూడు వందల మంది తమ చేతులను పైకెత్తారు. ప్రభువా, వారు నమ్మగోరుచున్నారు, ఓ, నిశ్చయంగా ఆ విత్తనము చనిపోలేదు, ప్రభువా. చనిపోయినట్లైతే వారు ఆ విధంగా తమ చేతులను ఎలా పైకెత్తగలుగుతారు? ఏదో ఉన్నది. ఓ దేవా, అక్కడ నిలబడి, “ఓ!” అని అంటున్నది, అది పాత స్వభావమైయున్నది, యోబు భార్యయైయున్నది. కానీ, ప్రభువా, ఆ యోబు, ఆ విశ్వాసి, ఈ ఉదయం, లోపలికి నడిచివచ్చి, పూర్తిగా చనిపోయి, మరియు ఇక్కడ ఈ నీటి బాప్తిస్మములో పాతిపెట్టబడును గాక.

340 పరలోకము నుండి వచ్చు మంచు బిందువులలో, అది ప్రతి పాపమును కడిగి మరియు దానిని క్షమిస్తుంది అని చెప్పే దేవునియొక్క వాక్యములో పాతిపెట్టబడుదురు గాక. మీరు యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందేది, దేనికొరకు? మీ పాపక్షమాపణ కొరకైయున్నది, యేసుక్రీస్తు నామములో పాపములు క్షమించబడ్డాయి.

341 అలాగైతే, తండ్రీ, మరి...వారు వ్యాధిగ్రస్తులుగా ఉన్నట్లైతే, వారు ఆరోగ్యవంతులై వెళ్ళుదురు గాక. వారు అంగవిహీనులైతే, వారు పరిశుద్ధాత్మయొక్క శక్తి క్రింద బయటకు నడిచివెళ్ళుదురు గాక. వారు పాపులైతే, వారు కడుగబడినవారై శుద్ధులుగా వెళ్ళుదురు గాక. మరియు ప్రభువా, యాంత్రికమైనది, లోపలకు వెళ్ళడం ద్వారా; పైనుండి క్రియాశీలకమైనది, అనగా పరిశుద్ధాత్మ వచ్చి, మరియు వారిని పట్టుకొనిపోవును గాక. మర్త్యమైన వారి శరీరమును పురిగొల్పుము, అప్పుడు మేము అసలైన క్రొత్త భాషలను వింటాము, దేవుని శక్తులను, చెప్పశక్యముకాని ప్రేమను, మరణించేంత కృపను మరియు సజీవమైన కృపను; మరియు పునరుత్థానుడైన క్రీస్తును, ఒక శరీరమును, భూమి మీద ఆయనను ప్రతిబింబిస్తున్న ఒక వధువును చూస్తాము.

342 తండ్రీ, వారు నీవారు. వారు తమ చేతులను పైకెత్తారు. నేను వాక్యమును బోధించాను. ఇప్పుడు, తండ్రీ, వారిని స్వీకరించమని, నేను ప్రార్థిస్తున్నాను.

యేసుక్రీస్తు నామములో, నేను దానిని అడుగుచున్నాను. ఆమేన్.

343 మీరు ఆయనను ప్రేమిస్తున్నారా? ఆయన అద్భుతమైనవాడు కాడా? మీరు ఆ ఈస్టరు పునరుత్థానములో భాగమైయున్నందుకు, ఆయనతో కూడ లేపబడినందుకు మీరు సంతృప్తి చెందారా? మీ చెయ్యి పైకెత్తండి. మీరును జతపరచబడియున్నారు.

344 పౌలు చెప్పియుండే విధంగా, "నా చిన్న పిల్లలారా," అని అంటున్నాను. అతణ్ణి అనుకరించడానికి ప్రయత్నించడంలేదు గానీ, అది ప్రేమయైయున్నది, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీతో మాట్లాడటానికి, ఇక్కడికి వచ్చుటకు, నేను రహదారులను మరియు మొదలగువాటన్నిటినీ దాటుకుంటూ వస్తాను. ఇక్కడికి రావడానికి, ఎడారులలోనుండి వస్తాను, మంచు కుప్పలను, మరియు మొదలగువాటిని దాటుకొని వస్తాను. మనం విమానాలలో ప్రయాణిస్తాము. మనము కూడుకోడానికి మీరు దేశములో ఎక్కడనుండో కార్లు నడుపుకుంటూ వస్తారు. మనము ఒకరినొకరము ప్రేమిస్తున్నాము.

345 మనము ఒకరిలో ఒకరము భాగమైయున్నాము. మరిదేనినైనా మీతో చెప్పడానికి సాతానుడికి అనుమతించకండి. మనము ఒకరిలో ఒకరము భాగమైయుండి, మనము ఆయనలో భాగమైయున్నాము. మరియు మనము రాజ్యముయొక్క సహపౌరులమైయ్యుండి, కలిసి ఈ పునరుత్థానపు ఆశీర్వాదములను ఆనందిస్తున్నాము.

346 మరియు ఇప్పుడు, చూడండి, ఇప్పుడు మీరు ఇదివరకే పునరుత్థానులయ్యారు. దేవుడు ఆయనను లేపినప్పుడు, ఆయన మిమ్మల్ని కూడా లేపాడు. కుమారుడు ఇప్పుడే మీ మీద ప్రకాశించాడు, మరియు అంత్యదినమున పూర్తిగా పునరుత్థానమగుటకు, ఇప్పుడు మీరు ఆయనవలె ఒక వికసించిన జీవితములోనికి ఎదుగుతున్నారు. మీ సంభావ్యత, ఇప్పుడు మీలో ఉన్నది. మీకెలా తెలుసు? మీ అంతరాత్మ మారినది, అది మారలేదా? మీ శరీరము దానికి విధేయత చూపిస్తుంది, అవును కదా? విధేయత (దేనికి, ఒక సంఘానికా?) వాక్యానికి, మరదే జీవమైయున్నది, అలాగైతే మీరు ఇప్పుడు మృతులలో నుండి పునరుత్థానులైయున్నారు. ఇది యేసు మరియు నేను కలిసి ఈస్టరుయైయున్నది. ఇది మీరు మరియు యేసు కలిసి ఈస్టరుయైయున్నది. మరియు ఇది మీరు, నేను, మరియు యేసు కలిసి ఈస్టరుయైయున్నది. మనమంతా-‐-లేదా, యేసు, మీరు, మరియు నేను, మనమంతా కలిసి పునరుత్థానము చెందాము.

347 మరియు మన ఆత్మలు మన శరీరమును విడిచి వెళ్ళినా గాని, మన శరీరములు తుప్పుపట్టినా గాని, అవి ధూళిలోకి వెళ్ళినా గానీ, అవి కాల్చివేయబడినా గానీ, అవి సముద్ర గర్భమునకు వెళ్ళిపోయినా గానీ, ఆ అంత్యదినమున మనము లేస్తాము. "ఒక దూత తనదానిని సముద్రముపై కుమ్మరించగా, చనిపోయిన ప్రతీది పైకి వచ్చినదని," బైబిలు చెప్పినది. మనమింతగా ప్రేమించే దేవునినుండి, మనల్ని తిరిగి లేపిన దేవునినుండి మనల్ని మరుగుచేసేది, లేదా వేరుచేసేది, ఏదీ లేదు.

348 దేవుడు మిమ్మల్ని దీవించును గాక. నేను మిమ్మల్ని ఇక్కడ చాలాసేపు ఉంచాను. ఆ ప్రజలు గనుక ఇంకనూ ఆ టెలిఫోను లైన్ లో ఉన్నట్లైతే, వారు

నిశ్చయంగా...ఒక నిమిషానికి యాభై సెంట్లు పడుతుంది, అలాగైతే ఈ ఉదయం, వారు చాలా డబ్బు చెల్లించినట్లే అవుతుంది. అయితే, ఆ సమయానికి నేను ఆపలేకపోయాను, నేను అలాగే కొనసాగించాల్సి వచ్చింది.

349 ఇప్పుడు, ప్రభువు చిత్తమైతే, మరలా మీతో మాట్లాడటానికి, ఈ రాత్రి నేను తిరిగి ఇక్కడ ఉంటాను. మరియు ఒకవేళ నేను రాలేకపోతే, అప్పుడు మీ అందరికి తెలుసు...ఓ లేదు...లేదు ఇక టెలిఫోన్ ప్రసారం ముగిసిందని నేను అనుకుంటున్నాను...అంతేనా? ఇక టెలిఫోన్ ప్రసారం ముగిసింది.

350 నేనెక్కడికి వెళ్తున్నానో మీయందరికి తెలుసు, అవును కదా? ఆఫ్రికా! చాలా కాలం క్రితం నుండి నా హృదయంలో నేను అక్కడికి పిలుపును కలిగియున్నాను; సంవత్సరాలుగా నేను అక్కడికి వెళ్ళడానికి ప్రయత్నించాను. ఇప్పుడు ఒక దర్శనము వచ్చినది, ప్రభువుయొక్క ఆత్మ మార్గమును సిద్ధపరిచాడు. వారు ఇట్లు చెప్పారు, పోయినసారి నేనక్కడ ఉన్న సమయంలో నేను అక్కడికి వెళ్ళట్లేదని ఆ పేద స్థానికులు విన్నప్పుడు, వారు రాత్రింబగళ్ళు నేల మీద పడి, "ప్రభువా, మేమేం తప్పు చేశాము?" అంటూ మూలుగుతూ మరియు ఏడుస్తూ ఉన్నారట, వారు వేలకొలదిమంది ఆ విధంగా చేశారట. ఆ ప్రజలు కనీసం వారొక ఆత్మను కలిగియున్నారని కూడా నమ్మరు. చూశారా? మరి వారు ఏడుస్తూ మరియు మూలుగుతూ, మరియు విలపిస్తూ ఉన్నారు.

351 మీరు ఒక్క మాట కూడా ఎవరికీ తెలియజేయవద్దు. దయచేసి అలా చేయకండి. చూడండి, ఆ వీసా గనుక అక్కడికి వెళ్ళి ఆ మత నాయకుల చేతుల్లో పడిందంటే, వారు సరిగ్గా అక్కడే నన్ను ఆపివేస్తారు. నేను ఒక వేటగాడిగా వెళ్ళవలసియున్నది. పదిహేడు రైలుబండ్లు నిండేంతమంది ప్రజలను తీసుకొని మరియు ఆ కూటముకు వచ్చిన రాణి వద్దకు నేను వెళ్ళబోతున్నాను. నేను అక్కడికి వెళ్ళి మరియు ఆమె ప్రాంతములో వేటాడవలసియున్నది. మరియు నేను అక్కడికి వెళ్తుండగా, నా పాస్ పోర్టు మీద మరియు ప్రతిదాని మీద ఒక వేటగాడు అని ఉంటుంది, ఒక మత కూడిక కొరకు అని ఉండదు.

352 పిదప ఒక సహోదరుడు నన్ను కలిసి, "నీవెందుకని మా కొరకు ఒక చిన్న కూటము ఏర్పాటు చేయకూడదు?' అని అంటాడు. ఆ స్టేడియంలు ఇదివరకే అద్దెకు తీసుకోబడినవి. వారికి అది తెలియనే తెలియదు. చూశారా? ఓ, మహిమ!

353 దేవుని చిత్తమునకు ఆటంకము కలుగకుండునట్లు ప్రార్థించండి. తద్వారా, నేను అక్కడనుండి వచ్చినప్పటినుండి నా అంతరాత్మ ఆఫ్రికా కొరకు మొరపెడుతూనే ఉండగా, నేను తిరిగి అక్కడికి వెళ్ళగలుగుదును గాక, పిదప ఒక గొప్ప కూటము గురించి సందేశమును మీ దగ్గరకు తీసుకువచ్చెదను గాక. ఈ రోజునుండి, నేను తిరిగివచ్చే వరకు, బహుశా నేను మిమ్మల్ని ఇక కలవను. మేము ఇప్పుడు, కేవలం కొద్ది రోజుల్లో వెళ్తున్నాము, మే పదియవ తారీఖున వెళ్తున్నాము. మీరు నా కొరకు ప్రార్థిస్తారా?

354 గుర్తుంచుకోండి, మీరు అక్కడికి వెళ్ళేదాకా, అసలైన సమస్యలు అంటే ఏమిటో మీకు తెలియదు; ప్రతి వైపునా మంత్రగత్తెలు ఉంటారు, మరియు అపవాది ఉంటాడు, మరియు ఏమి చేయాలో వారికి తెలియదని అనుకోకండి. చూశారా? మరియు మీరు వారి ఎదుట నిలబడినప్పుడు,

మీరు దేనిగురించి మాట్లాడుతున్నారో మీరు ఎరిగియుండటం మంచిది. "అయితే నేను నమ్మినవానిని నేనెరుగుదును, మరియు నేను ఆయనకు అప్పగించినదానిని రాబోవుచున్న ఆ దినమువరకు ఆయన కాపాడగల సమర్థుడని నేను ఒప్పించబడ్డాను."

ఇప్పుడు, ఇక్కడ కొన్ని చేతిరుమాళ్ళు ఉన్నాయి.

355 ప్రియమైన దేవా, ఈ ఉదయము, పునరుత్థానము గురించి ఈ వర్తమానము చెప్పబడుతుండగా, మరియు నేను ఇక్కడ నిలబడి, ప్రభువా, ఆ పురిగొల్పే శక్తి నమ్ముచున్న బిడ్డలోనే ఉన్నదని నీ వాక్యము ద్వారా ఋజువుచేస్తూ ఉన్నాను. కావున, నమ్మడం ద్వారా, విశ్వాసముంచడం ద్వారా, ఆ పురిగొల్పే శక్తి నా జీవితమును మార్చివేసినది. మరియు ప్రభువా, ఈ ప్రజలు నమ్ముతున్నారు, మరియు అది వారి జీవితాలను మార్చివేసినది. మరియు మేము ఒకరి కొరకు ఒకరము ప్రార్థిస్తున్నాము.

356 ఈ చేతిరుమాళ్ళపై నేను నా చేతులు ఉంచుతున్నాను, అవి...యేసుక్రీస్తును పురిగొల్పి మరియు ఆయనను మృతులలో నుండి లేపిన, దేవుడు, మరియు ఆయనను మృతులలో నుండి లేపిన ఆ ఆత్మ, మా శరీరములో నివసించును గాక.

357 ఎలీషా శరీరముపై ఉన్న ఆ ఆత్మ, అతడు, చనిపోయి మరియు ఎముకలు తప్ప ఇంకేమి మిగలకపోయినను, అది దానిలో పురిగొల్పే శక్తిని కలిగియున్నది. అపొస్తలుల చేతులు వాటిలో పురిగొల్పే శక్తిని కలిగియున్నవి. అపొస్తలుల మనస్సులు, అపొస్తలుల దృష్టి, విశ్వాసుల భాషలు, సమస్తమూ పురిగొల్పే శక్తిని కలిగియున్నవి.

358 ఇప్పుడు నేను ఈ వాక్యమును వాటిపై ఉంచుతుండగా, మరియు కృప ద్వారా, ఆ పురిగొల్పే శక్తిని కలిగియున్న ఒక వ్యక్తిని సూచిస్తూ, వాటిపై నా చేతులను ఉంచుతుండగా, ఆ పురిగొల్పే శక్తి, అది అనారోగ్యముతో ఉన్న ఈ శరీరములలో ప్రతిదానిని పురిగొల్పును గాక, మరియు దేవా, యేసుక్రీస్తు నామము ద్వారా, వారు మరలా బాగవుదురు గాక.

359 ఈ చేతిరుమాళ్ళ కొరకు మాత్రమే కాదు గాని, బయట అక్కడ జనసమూహములో ఉన్న ప్రజలకును, బాధననుభవిస్తున్న ప్రతియొక్కరికీ ఆ విధంగా జరుగును గాక. ఆ చిన్న పిల్లలు, పెద్దవారు, వారెవరైనప్పటికినీ, ఆ పురిగొల్పే శక్తి సరిగ్గా ఇప్పుడే వారిని పురిగొల్పును గాక, యేసు నామములో. ఆమేన్.

360 ఇప్పుడు, ఎంతమంది పురిగొల్పే శక్తిని కలిగియున్నారు? ఇప్పుడు ఆ పురిగొల్పే శక్తి మీలో ఉన్నట్లైతే, ఒకరి మీద ఒకరు మీ చేతులుంచుకోండి.

361 ఇప్పుడు, దానిని ఆపడానికి, ఆటంకపరచడానికి ఒకే ఒక్కటి ఉన్నది, అది మీ అవిశ్వాసమైయున్నది. ఒక స్త్రీ ఆయన వస్త్రమును ముట్టి, బాగుచేయబడినది; ఒక రోమన్ సైనికుడు ఆయన ముఖము మీద ఉమ్మివేసి, పాతాళమునకు వెళ్ళిపోయాడు. చూశారా? కాబట్టి అది...అది మీరు ఎక్కడ నిలబడుతున్నారు అనేదాని మీద ఆధారపడియుంటుంది. మీరు దానిని నమ్ముతున్నారా? మీరు దానిని నమ్ముతున్నారా?

362 ఇప్పుడు మీరు మీ తలను వంచి ఒకరి కొరకు ఒకరు ప్రార్థించాలని నేను కోరుతున్నాను. కేవలం——కేవలం బయటకే ప్రార్థించండి, కేవలం ఇట్లు చెప్పండి, "ప్రభువా, ఈ వ్యక్తి"---చూశారా, కేవలం ఒకరి కొరకు ఒకరు ప్రార్థించండి.

363 ప్రియమైన దేవా, మేము రక్షించబడటానికైనా లేదా స్వస్థపరచబడటానికైనా, మనుష్యుల మధ్య ఇవ్వబడిన ఒకే ఒక్క నామమైనట్టి యేసుక్రీస్తు నామములో మేము దీనిని చేస్తున్నాము. ఈ ప్రజలు, రాజ్యములో సహపౌరులైయున్నారు, పురిగొల్పే శక్తిని కలిగియున్నవారై యున్నారు, ప్రభువా, సరిగ్గా ఇప్పుడే, వారికి దానిని పురిగొల్పుము. మరియు మేము ఒకరి మీద ఒకరము చేతులుంచుకొనుచుండగా, భౌతికముగానైనా, ఆత్మసంబంధముగానైనా, లేదా వారు కలిగియున్న ఏ అవసరత కొరకైనా గాని, యేసుక్రీస్తుయొక్క సర్వపరిపూర్ణత ప్రతియొక్క శరీరములో ప్రత్యక్షపరచబడేంతగా, ఆత్మ పక్షిరాజు నుండి పక్షిరాజునకు, వాక్యము నుండి వాక్యమునకు కదలాడును గాక.

65-0418M అది సూర్యోదయము
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org